సమావేశము - II
వాల్యూము - IV
నెం. 2

వెల : రూ. 9-00
29 సెప్టెంబర్, 2015
మంగళవారం,
(శక సం. 1937,
భాద్రపద - 1-2)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

1. సభా సమక్షంలో పెట్టిన పత్రాలు .. 1
2. సభా కార్యక్రమము .. 1
3. ప్రకటన: .. 4
   ఋతుపవనాల వైఫల్యం, రైతుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించి స్వల్ప వ్యవధి చర్చపై వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖ మంత్రిగారి వివరణ
4. లఘుచర్చ: .. 5
   నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి

*****

# తెలంగాణ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (1వ శాసన సభ)

( మూడవ సమాగమపు రెండవ విడత సమావేశము : రెండవ రోజు)

## మంగళవారం సెప్టెంబర్ 29, 2015

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

10.00
ఉ.

### సభా సమక్షంలో పెట్టిన పత్రాలు

MR. SPEAKER: The Paper included in the agenda is deemed to have been placed on the Table of the House.

1. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 23rd September, 2015.

MR. SPEAKER: Now, I will take up the Short Discussion. I request the Minister for Agriculture to make a statement.

### సభా కార్యక్రమము

SRI AKBARUDDIN OWAISI (Chandrayana-gutta): Speaker sir, I had given an adjournment motion.

మిస్టర్ స్పీకర్ః బి.ఏ.సి.లో ఒక నిర్ణయం తీసుకున్నాము. అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ ఏ బిజినెస్‌కి వెళ్లకుండా చాలా క్లియర్‌గా నిర్ణయం తీసుకున్నాము. రైతుల ఆత్మహత్యల విషయంలో గౌరవ సభ్యులు మంచి ఉద్దేశంతో ఒక పూర్తి రోజును కేటాయించుకొని రైతుల గురించి డిస్కస్ చేద్దామనుకున్నాము. It was decided to take up the debate on farmers' related issues the entire day duly suspending other business.

SRI AKBARUDDIN OWAISI: As far as I can understand Telugu, it was decided to postpone the question hour on the first day and it was also decided to take up the adjournment motions only after completion of the question hour. However, it was not decided that adjournment motions will not be take up at all. If I am wrong, please go through the minutes of Business Advisory Committee meeting. You can even verify from the other political parties, who were present during the meeting.

Sir, the suicides of farmers is very important and at the same encounter of Muslim youth is also very important. The encounter is nothing but a cold-blooded murder by police in the day-light. As the issue is very important, I just want an assurance from the Chair that the issue will be taken up for discussion.

جناب کے۔چندرشیکھر راؤ (Sri K.Chandrashekar Rao): اکبرالدین اویسی صاحب! جس چیز کے بارے میں آپ نے Adjournment Motion دیا اس چیز کے اوپر discuss کرنے کے لئے حکومت بالکل تیار ہے۔ اس کا وقت fix کرکے اس کو business میں لے لیں گے اور اس پر بحث کریں گے۔ آپ co-operate کیجئے۔

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! مجھے ایک بھی نہیں دے رہے ہیں بولنے کے لئے۔ آپ بول رہے ہیں کہ discussion ہوگا۔ میں یہ چاہ رہا ہوں کہ مسلم نوجوانوں کا encounter ہوا اس پر بحث ہو۔ باذوق کی طرف سے اگر اسپیکر صاحب راضی ہوں تو ایسا ہو سکتا ہے۔ اگر میں غلط ہوں تو Minutes کو place کر دیجئے۔ BAC Meeting میں کیا decide ہوا کہ Question Hour نہیں ہوگا۔

మిస్టర్ స్పీకర్ః రైతుల ఆత్మహత్యలు ప్రధానమైన అంశం. కాబట్టే.....

SRI AKBARUDDIN OWAISI: I request the Hon'ble Leader of Opposition to come for my rescue. It was never decided in the B.A.C., Meeting that adjournment motions will not be taken up at all. If I am wrong, the other political parties can say that I am wrong. It was only decided that the question hour will be postponed on 29th September, 2015. I am not disagreeing that farmers' suicides is not an important issue. I am in this House for the past twenty years.

SRI K. CHANDRASEKHAR RAO (Chief Minister): I was very much present in the Business Advisory Committee meeting. It was very clearly decided that today i.e., 29th September, 2015



J. 257-1

nothing will be taken up except farmers' related issues. Not only me, even the Leader of Opposition and representatives of other political parties have also decided to take up farmers' related issues on the first day and if necessary to continue on the second day. When the question hour is suspended to facilitate the discussion on the agriculture related issues and farmers' related issues then it amounts to suspension of other business also. బి.ఏ.సి.లో రైతుల విషయం మాత్రమే మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాము.

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేయడం జరిగిందంటే, సమస్య తీవ్రతను గుర్తించి, మరే విషయాలు చర్చించకూడదనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం. క్వశ్చన్ అవర్ ముఖ్యమైనది. దానిని కూడా సస్పెండ్ చేశామంటే, మిగతా ఇష్యూస్ ముఖ్యమైనవి కావని కాదు. క్వశ్చన్ అవర్‌ని ఎందుకు సస్పెండ్ చేశామంటే ఈ చర్చ కాకుండా మరే విషయం చర్చకు రాకూడదని.

SRI AKBARUDDIN OWAISI: Kindly give time either tomorrow or day after tomorrow and take up the encounter of Vikaruddin issue for discussion.

جناب ٹی۔ ہریش راؤ(Sri T.Harish Rao): سی ایم صاحب نے واضح طور پر بتایا کہ آپ کا مسئلہ بھی بہت اہم ہے۔ آپ سے ایک ہی گزارش ہے کہ آپ دوسرے فارم میں آجایئے۔ اس کو ضرور لیں گے اور discuss کریں گے۔

You can come in other form. The Hon'ble Chief Minister has assured that the issue raised by you will be taken up for discussion. Please come in other form.

جناب اکبرالدین اویسی(Sri Akbaruddin Owaisi): صاحب! آپ مجھے ایک منٹ کے لئے بھی مائیک نہیں دے رہے ہیں۔ سب لوگ بولتے جا رہے ہیں، مجھے ایک منٹ بھی مائک نہیں دینا چاہ رہے ہیں۔ یہ کیسے ہوگا صاحب؟ یہ بہت اہم مسئلہ ہے صاحب، پانچ مسلم نوجوانوں کو ماردیا گیا، ایک ایک بچہ پر دس دس گولیاں چلائی گئیں۔ کیا یہ انصاف ہے صاحب؟ بتایئے کیا یہ پولیس کی غنڈہ گردی نہیں ہے؟ میں اس بات سے انکار نہیں کررہا ہوں، کسانوں کا مسئلہ بھی بہت اہم ہے۔

I just want that an assurance that the issue will be taken up for discussion because it is a very important issue.

MR. SPEAKER: Your proposal is well taken. You come in another form. Please cooperate with the House.

جناب ٹی۔ ہریش راؤ(Sri T.Harish Rao): سی ایم صاحب نے خود بتایا کہ یہ مسئلہ اہم ہے۔ ہم اس پر بحث کریں گے۔ آپ جانتے ہیں کہ Adjournment Motion کس مسئلہ پر لیا جاتا ہے۔ جو مسئلہ چند گھنٹے پہلے ہوا ہو، جو emergency ہو، وہ Adjournment Motion میں لے سکتے ہیں۔ آپ نے جو مسئلہ اٹھایا ہے اس پر ہم ضرور بحث کریں گے۔ آپ دوسرے فارم میں آیئے۔

جناب اکبرالدین اویسی(Janab Akbaruddin Owaisi): صاحب! آپ ہم کو ایک منٹ کے لئے بھی مائک نہیں دے رہے ہیں۔ ہماری گزارش ہے کہ آپ ہم کو مائک مت دو صرف یہ بول دو کہ encounter کے مسئلہ پر بھی ضرور بحث کریں گے۔

శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని చర్చిస్తామని చెప్పినా కూడా......I am requesting Akbaruddin Owaisi Saheb, please take your seat. The issue, which you have raised about the encounter of Vikaruddin, will surely be taken up for discussion. You come in another form.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి ః అధ్యక్షా, నైరుతి రుతుపవనాల ఆగమనం, 2015.....

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, నైరుతి రుతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యలపై లఘు చర్చ అనేటటువంటిది ఎజెండాలోని అంశం.

**10.10 ఉ.** శ్రీ కె.జానా రెడ్డి (నాగార్జున సాగర్)ః అధ్యక్షా, అక్కడ చర్చ జరిగింది ఏమిటని ఒకసారి ముఖ్యమంత్రి గారిని గమనించవలసినదిగా కోరుతున్నాను. ఈ ఎజెండాలో పొందుపరచిన అంశాలనే మేము చెప్పాము. ప్రధానంగా మేము తెలియజేసింది, చెప్పింది రైతు ఆత్మహత్యలు, రుణమాఫీలో జరుగుతున్నటువంటి అవకతవకలు, వర్షాభావ కరువు పరిస్థితులు, వ్యవసాయ పరిస్థితులు దానికొక ప్రత్యామ్నాయ ప్రణాళిక మొత్తం వ్యవసాయంపైన చర్చ. ఇవి అంశాలు అవునా, కాదా మీరందరూ కూడా దానికి సాక్ష్యం. కానీ, ఆత్మహత్యలు, రుణమాఫీ వంటి విషయాలను ఈ అంశాలలో చేర్చడం ఏమన్నా అభ్యంతరకరమా? ఇది యథార్థం కాదా? ఇవి రోజు జరుగుతూనే ఉన్న విషయాలు, అది ఎందుకు జరుగుతున్నాయి. జరగకుండా చేస్తామనడానికే కదా మనం చర్చిస్తున్నాము.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః అధ్యక్షా, బిఏసి జరిగింది. రైతులకు సంబంధించి ఏఏ అంశాలు చర్చకు పెట్టాలో తమరు నిర్ణయించి పెట్టారు. ఆత్మహత్యలు, రుణమాఫీ వీటి మీద చర్చ ఎందుకు? రెండు రోజులు రైతుల సమస్య మీద చర్చకు సమయం కేటాయించాము. ఎవరు ఏమీ మాట్లాడాలనుకుంటే అవన్నీ మాట్లాడండి. ఆత్మహత్యల గురించి చర్చించాలనే ఆతృత మీకు ఉందా? రాష్ట్రమంతా దుర్మార్గంగా ఆత్మహత్యలు చేసుకుంటుందని చెప్పాలని ఉందా మీకు. నెగెటివ్‌భావన ఎందుకండీ, ఎవ్వరు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో అది మాట్లాడండి.

మిస్టర్ స్పీకర్ ః సార్, చర్చలో భాగంగా రైతులకు సంబంధించినటువంటి అన్ని సమస్యల మీద గౌరవసభ్యులకు మాట్లాడేటువంటి అవకాశం ఉన్నది.

శ్రీ కె.జానా రెడ్డి ః మీరు పిలాసఫీ మాట్లాడుతారు. ఇక్కడ సమస్య ఏమంటే..........

మిస్టర్ స్పీకర్ : జానారెడ్డిగారు మీరు చెప్పాలనుకున్నది చెప్పండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు : మీరు సీనియర్ నాయకులు మీరు ఆ విషయం ప్రస్తావిస్తానంటే ప్రస్తావించండి. ఎవరు మీకు అభ్యంతరం చెప్తున్నారు. మీరు అదే మాట్లాడండి. ఎవరు వద్దంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈ అంశం ప్రధానమైనదని అందరికి తెలుసు. రెండు రోజులు చర్చ పెడదామని చెప్పిన తర్వాత కూడా అసలు అంశంలోకి పోకుండా ఇటువంటి చర్చ అనేది కాలయాపనకు సంబంధించినది కాదు.

శ్రీ టి. హరీష్ రావు (నీటిపారుదల, మార్కెటింగ్ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): జానారెడ్డి గారు, నేను చెప్పిన తర్వాత మీరు మాట్లాడండి. గతంలో మీరు అధికారంలో ఉన్నారు. మీరే మంత్రిగా ఉన్నారు. మేము కూడా ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సందర్భాలలో కొన్ని అంశాల గురించి మాట్లాడుతామన్నప్పుడు మీరు మాట్లాడనివ్వలేదు. ఇదే శాసనసభలో ఆగస్టు 11, 2009 నాడు మీరు అధికారంలో ఉన్నప్పుడు పెట్టిన ఎజెండా గురించి నేను చెబుతున్నాను. "Statement made by the Minister on Adverse Seasonal Conditions prevailing in the State." ఇది ఆగస్టు 11, 2009 నాటి ఎజెండా. Short Discussion on Drought situation in the State including the supply of Power" This was taken upon on 18th August, 2009. అప్పుడు కూడా మేము కొన్ని సమస్యలు గురించి మాట్లాడుతామని చెప్పాము. కానీ, ఇప్పుడు శాసనసభ అన్నప్పుడు మీరు ఒక్కరే కాదు, ఇక్కడ అందరూ సభ్యులు కూడా సమానము. మేము కూడా ఈ అంశం మీద చర్చ పెట్టాలని అనుకోలేదు. ప్రభుత్వమే ముఖ్యమంత్రి గారే ముందుకు వచ్చి ఈ సమస్యల మీద మాట్లాడతామన్నారు. అందరూ వివిధ అంశాల మీద మాట్లాడటానికి అంశాలు ఇచ్చినప్పుడు అన్ని క్రోడీకరించి సభలో స్పీకర్‌గారు పొందుపరుస్తారు. మీరు మీ ఇష్టం ఉన్న అంశం మాట్లాడవచ్చు. ఒక్క సందర్భంలోకాదు Even on 4th December, 2009 you have taken up Short Discussion on Problems of Farmers. అంటే అనేక సందర్భాలలో ఈ రకమైన ఫామ్‌లోనే మీరు అధికారంలో ఉన్నప్పుడు పెట్టారు. ఏ సభ్యుడైనా రైతుల మీద చర్చ అంటే అన్నీ మాట్లాడవచ్చు. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రైతు సమస్యల మీద మాట్లాడేటువంటి హక్కు ఉంది. మరీ ఆరోజు మీరు ఎందుకు పెట్టలేదు. ఏదైనా మీరు అడిగేముందు గత 10 సంవత్సరాలలో మీరు ఏమి చేశారు, ఏమి అవలంబించినారో ఒక్కసారి వెనక్కు చూసుకొని మాట్లాడితే మంచిది. మీరు ఏమీ చేశారండి? అసలు మీకు మాట్లాడే హక్కు ఉందా? ఇవాళ మేము మీలాగా పట్టింపులకు పోలేదు. ఇవాళ ప్రభుత్వమే ముఖ్యమంత్రిగారే స్వయంగా ముందుకు వచ్చి క్వశ్చన్ అవర్‌ని కూడా సస్పెండ్ చేసి మొదటిరోజే రైతుల సమస్యల మీద మాట్లాడుదామని ముందుకు వచ్చిన ప్రభుత్వం ఇది.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

దీనికి మీరు మెచ్చుకోవలసినటువంటి అవసరం ఉంది. మీకు నిజాయితీ ఉంటే రైతుల సమస్యల మీద మీకు చిత్తశుద్ధి ఉంటే ఏమి చేయాలో చెప్పండి. మీరు మంచి సూచనలు ఇస్తే ప్రభుత్వం తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. అనవసరంగా రాద్ధాంతం చేయకండి. మీకు తెలుసు మాట్లాడితే ఇదంతా మీ పాపం కనుక మీరు మాట్లాడటానికి సిద్ధంగా లేక ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నారని మాకు అర్థం అవుతున్నది. నిజంగా మీకు రైతుల మీద ప్రేమ ఉంటే చిత్తశుద్ధి ఉంటే సమస్యల మీద మాట్లాడండి. సూచనలు ఇవ్వండి. మీరు అడిగిన ప్రతి సమస్యకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR.SPEAKER: I appeal to the Members to cooperate and confine themselves to the discussion on the subject matter viz., problems relating to agriculture and farmers.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి: అధ్యక్షా, సాధారణ రుతుపవనాలు 2015 జూన్ 13 తేది నుండి ప్రారంభమైనది. మంచి తొలకరి వర్షాల కారణంగా అన్ని జిల్లాలలో వర్షాధార పంటల నాట్లను వేయడానికి దోహదపడింది. దరిమిలా 25 రోజులకు మించి నిరంతర వర్షాభావ పరిస్థితులు ఉన్నందున -66 శాతం భారీ లోటుతో ఎర్ర రేగడి భూములలో ప్రత్యేకించి వర్షాధార పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా,.........

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి): ఒక చిన్న విన్నపము సార్, మా వివరణ తర్వాత మీరే మాట్లాడుతారు. మమ్మల్ని మాట్లాడనివ్వండి.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, మీరు రైతు సమస్య గురించి మాట్లాడుతున్నారు. అందరికి అవకాశం వస్తుందని కూడా తెలుసు. కానీ ఈ అంశం ఏదైతే ఉన్నదో ఇరుప్రక్కలకు కూడా సంబంధించినదే. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆత్మహత్యలు జరిగినటువంటి పరిస్థితి కూడా ఎందుకు ఏమిటని విశదీకరించే

దాంట్లో మీ భాగం ఉన్నది. ఇప్పుడు జరుగుతున్నటువంటి పరిస్థితి కూడా ఉన్నది. ఈ రెండు కలుపుకొని డిబేట్ చేయవలసినటువంటి అవసరం ఉన్నది. అందుకని ఒకవేళ ఇది ఉండాలా, ఉంటే ఏముంది, ఉండకుంటే ఏముంది. ఉంటే ఏమీ లేదు. ఉండకున్నా ఏమీ లేదు. కానీ ఉండకూడదు అనే విషయానికి మీరు ఏమిటి అనే విషయాన్ని మీరు ఒకసారి గమనించండి. ఉండకపోతే ఇబ్బంది జరిగిందని ఏమీ బాధపడనవసరం లేదు. కానీ నేను మీకు గుర్తు చేస్తున్నాను. అదే విధంగా ఈ పాపం మీ అందరిదే దానికి ముందు preamble నేను ఈ సభకు చెప్పబోతున్నా, మీరు ముఖ్యంగా గమనించాలి. ఈ విషయాన్నీ మొదలు పెట్టబోతున్న ముందరనే మీరు మాట్లాడుతున్న తీరు, వెంటనే ప్రతి మంత్రి లేస్తున్నటువంటి తీరు ఇది సబబు అయినటువంటిది కాదు. ఈ పాపం మీదే అంటే ఈ పాపం మీదే అని సభలో చర్చించి ఈ సభలో నుంచి పోవాలనే ప్రయత్నమా ఇది. ఏదైనా సమస్యను డిబేట్ చేస్తున్నప్పుడు వాళ్ల ఫీలింగ్ ఏమిటి? అంతకంటే ముఖ్యంగా నేను ముఖ్యమంత్రిగారికి ఒక మనవి చేస్తున్నాను. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ సమస్య కాదు. లేక ఏదో మజ్లీజ్ సమస్య కాదు. లేకపోతే బిజేపి సమస్య కాదు. ఇది ప్రజల సమస్య అంటే ప్రజల యొక్క ఆవేదనను ప్రజల యొక్క బాధలను ఆ సమస్యలను ఎట్లా పరిష్కరించాలని ప్రభుత్వం యోచించటానికి ఆ ప్రజల బాధలను చెబుతున్నామే కానీ ఇక్కడ మా బాధ కాదు, కాంగ్రెస్ బాధ కాదు, ఎమ్ఐఎమ్ బాధకాదు, లేకపోతే బిజేపి బాధ కాదు. టిడిపి బాధ కూడా కాదు. కానీ ఇది ప్రజల యొక్క బాధని అంటే ప్రజాస్వామ్యంలో ప్రజల బాధల్ని ప్రజల విషయాలను వినిపించడానికి ప్రతిపక్షం ఉన్నది. ఈ ప్రజల సమస్యన్ని తీర్చడానికి ఎన్నికైనా విశ్వసించిన ప్రభుత్వం ఉన్నది. ఈ ప్రభుత్వం మధ్య ప్రతిపక్షం మధ్య ఆ సమస్యలను మీ ముందర పెడుతుంటే, ఆ సమస్యలను మీరు ఎట్లా తీరుస్తున్నారో అది ప్రజలకు తెలిస్తే వారు దాన్ని గమనించి తర్వాత తీర్పు ఇస్తారు. ఆ విషయంలో పాపాలు మీవని, మీరు కారకులని అంటే ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం రావటమే కారణం అని మీరు మాట్లాడితే సబబు ఉంటుందా? అది మీరు ఒప్పుకుంటారా. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కారణం అంటే ఒప్పుకుంటుందా. కానీ లెంథీ డిబేట్ కావాలి. ఇది ఆలోచించండి అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారూ, మీకు ప్రత్యేకంగా లెంథీ డిబేట్ జరిగి విషయాలు అర్థం చేసుకొని సమస్యకు పరిష్కారం ఇప్పుడు చేయడం కానీ లేక తర్వాత చేయడం కానీ ఆ సమస్యలు ఇకముందు రాకుండా చేయడం కానీ మీ బాధ్యత. మా బాధ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలు గమనింపచేయుటానికి కావాలి కానీ కేవలం ఒకరిపైన ఒకరు నువ్వెంత అంటే నువ్వెంత అనుకోవడానికి ఇది సరైన సమయం కాదు. అటు వంటి ప్రయోగం కానీ, అటువంటి పదజాలాన్ని ఉపయోగించి ముందుకు సాగితే ఈ సభ సజావుగా జరగదనేటువంటి విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

**10.20 ఉ.** శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు మంచి సూచన చేశారు. వారి సూచన తప్పకుండా స్వీకరించవలసిందే. అందులో ఎవరికీ అభ్యంతరం లేదు. పరస్పర నిందారోపణలకు బదులు అసలు సమస్యపై చర్చిద్దాము. ఇరవై నిమిషాల టైమ్ అయిపోయింది. ఎజెండాలోని అంశం గురించి తమరి ముందే చర్చ జరిగింది. గతంలో జరిగిన వాటిని అన్నిటినీ పరిగణనలోనికి తీసుకొని తమరు పెట్టారు. సభా సాంప్రదాయం ఏ విధంగా ఉన్నాయి అనే విషయాలన్నీ పరిగణనలోనికి తీసుకొని నిర్ణయించడం జరిగింది. ఏ పార్టీ వారైనా ఏ సభ్యులు అయినా ఎంత లోతుగా అయినా మాట్లాడవచ్చు. మంత్రిగారు ప్రకటన చేస్తారు. సభా సమయం వృధా చేయకుండా సమస్య గురించి చర్చిద్దాము. రెండు రోజులు టైమ్ పెట్టుకున్నాము. పూర్తి స్థాయిలో చర్చ జరగాలని కోరుకుంటున్నాము. శాశ్వతమైన పరిష్కార మార్గాలు అందరం కలిసి తీసుకుందాము. ప్రతిపక్ష నాయకుల నుండి ఉత్తమమైన సలహాలు వస్తాయని ఆశిస్తున్నాము. చాలా సంవత్సరాలు మంత్రులుగా చేసిన వారు ఉన్నారు. దయచేసి చెప్పదలచుకున్న విషయం చెబుతూనే నిర్మాణాత్మకమైన సలహాలను కూడా ప్రభుత్వం ఆహ్వానిస్తుంది. అవి అందించండి. అందరం కలిసి పని చేద్దాము. చర్చకు పోదాము.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:

## ప్రకటన

### "రుతుపవనాల వైఫల్యం, రైతుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలకు సంబందంచి స్వల్ప వ్యవధి చర్చపై" గౌరవ వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖ మంత్రి గారి

## వివరణ

* సాధారణ రుతుపవనాల ఆగమనం 2015, జూన్ 13వ తేదీ నుండి ప్రారంభమయింది. మంచి తొలకరి వర్షాల కారణంగా అన్ని జిల్లాలలో వర్షాధార పంటల నాట్లను వేయడానికి దోహదపడింది.

* దరిమిలా, 25 రోజులకు మించి నిరంతర వర్షాభావ పరిస్థితులు ఉన్నందున, –66 శాతం భారీలోటుతో ఎర్ర రేగడి భూవములలో ప్రత్యేకించి వర్షాధార పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే, రుతుపవనాలు తిరిగి ప్రారంభమై

ఆగష్టు/సెప్టెంబర్ నెలలో మంచి వర్షపాతం నమోదుకావడం వల్ల మొత్తంమీద లోటు –14 శాతం మాత్రమే.

* 35.13 లక్షల హెక్టార్ల విస్తీరణంలో అన్ని పంటల నాట్లను వేయడ మయింది. ఇది సాధారణ విస్తీర్ణం అంటే 41.43లక్షల హెక్టార్లలో 85 శాతానికి సమానం. నాటిన మొత్తం విస్తీర్ణంలో 26.03 లక్షల హెక్టార్లు వర్షాధార పరిస్థితుల క్రింద, 9.1 లక్షహెక్టార్లు సాగునీటి పరిస్థితుల క్రింద ఉన్నాయి.

* తదుపరి జిల్లావారి వర్షపాత వివరాల విశ్లేషణలో ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ (జనగామ రెవెన్యూ డివిజన్ మినహా) జిల్లాలలో సాధారణ వర్షపాతం నమోదు అయినట్లుగా సూచిస్తుంది. పంటల పరిస్థితి సంతృప్తికరంగా ఉంది.

* మరోవైపు కరీంనగర్, నల్గొండ జిల్లాలలో నిరంతర అనావృష్టి పరిస్థితుల వల్ల 50 శాతం మేరకు వర్షాధార పంటలు ప్రభావితమయ్యాయి.

* అయితే, నిజామాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో అత్యధిక మండలాలలో వర్షపాతం లోటువల్ల 75 శాతం మేరకు పంటలు దెబ్బతిన్నాయి. నల్ల రేగడి భూములలోని పంటలు మాత్రమే నిలదొక్కుకున్నాయి. ఇవి కొంత మేరకు దిగుబడిని ఇవ్వవచ్చును.

* మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాతం అత్యల్పంగా ఉన్నందున పంటలు తీవ్రంగా ప్రభావితమై, నూటికి మూరు శాతం మేరకు దెబ్బతిన్నాయి.

* రుణ మాఫీ (రూ. 8336 కోట్లు) సమకూర్చడం, మొదటిసారిగా విత్తనాలు, ఎరువుల బఫర్ నిల్వలను తగు విధంగా ముందస్తుగా ఉంచడానికి, ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకున్నది.

* ప్రభుత్వం సమయానుకులంగా అన్ని చర్యలను, చేపట్టినప్పటికి, క్షేత్ర స్థాయి నుండి అందిన సమాచారం ప్రకారం వరుసగా రెండు సంవత్సరాల అనావృష్టితో ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల నిస్సహాయతతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్న బాధకరమైన వార్తలను వినడం దురదృష్టకరం.

* సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడం, భూగర్భనీరు అసాధారణంగా తగ్గిపోవడం వల్ల ఆనేక బోరు బావులను వేయడం, చిన్నతరహా సాగునీటి చెరువుల అభివృద్ధిని దశాబ్దాలుగా పట్టించుకోకపోవడం, గతంలో అస్తవ్యస్త విద్యుత్ సరఫరా ఈ నిస్సహాయతకు కారణంగా ఉన్నాయి.

* పై కారణాల వల్ల 2014, జూన్ 2వ తేదీ నుండి కమిటీ ఆమోదించిన ఆత్మహత్య మరణాలన్నింటికి పెంచిన ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

* మిగిలిన 50 శాతం రుణాలను ఒకేసారి రుణమాఫీ చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించడానికి ప్రయత్నిస్తున్నది.

* రైతుల ఆత్మహత్యల గురించి ప్రభుత్వం ఎంతగానో ఆందోళన చెందుతుంది. రైతుల సంక్షేమం కోసం సాధ్యమైన అన్ని చర్యలను ప్రభుత్వం చేపడుతున్నందున ఆత్మహత్యలనే విపరీత చర్యకు ఎవరూ పాల్పడవద్దని ఈ సభ ద్వారా రైతులను ఇందుమూలంగా అభ్యర్థిస్తున్నాను.

## లఘుచర్చ

## నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, దశాబ్దాల తరువాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష నెరవేరడంతో తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం కాని ఈ ప్రాంతానికి ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోవడంతో మనం వివక్షకు గురి అయ్యామనే భావన మనలో తలెత్తిందనేది మీకు తెలియంది కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంతో తెలంగాణ సమాజంలో ఏ వర్గం వారైనా అందరి సమస్యలు గట్టెక్కుతాయని అందరూ ఆశించారు. ఏ విధమైన కష్టాలు లేకుండా అందరూ జీవితాలలో నిలదొక్కుకుంటారనే భావన ప్రజలలో ఏర్పడిందనే విషయం మీకు తెలియంది కాదు. రైతాంగం తెలంగాణ ప్రాంతంలోని రైతాంగం దాదాపు 80 శాతం వరకు వ్యవసాయంపై ఆధారపడ్డారనే విషయం తమకు తెలియంది కాదు. రైతు బాగుంటేనే రైతు కూలీ బాగుంటాడు. సరే రాష్ట్రం ఏర్పడడంతో ఎన్నికలలో పోరాటం చేసి సాధించిన పార్టీగా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టడం జరిగింది. వారు ఎన్నికలలో ముఖ్యంగా రైతాంగానికి సంబంధించిన వాగ్దానాలు ఏవైతే చేసిందో, అవన్నీ నెరవేరి రైతులు సుభిక్షంగా ఉంటారని భావించడం సహజం. వర్షాభావ పరిస్థితులు మనకు తెలియంది కాదు. మంత్రిగారు జూన్‌లో మంచి వర్షాలు పడ్డాయని అన్నారు. గత సంవత్సరం ఖరీఫ్ నుండి జూన్ జూలై నుండి చివరి వరకు పూర్తిగా వర్షాభావ పరిస్థితులతో మనం వేసిన పంట విత్తనం మొలకెత్తక పోవడం కాని, మొలకెత్తిన పంట, పంటగా రూపుదిద్దుకోవడం కాని పంట దిగుబడి కూడా తగ్గిపోయింది. దానికి

వర్షాభావ పరిస్థితులే కారణం. వర్షాలు సమృద్ధిగా ఉండడం వల్ల, కొన్ని బావులలో నీటి వంట్టం ఉంది కాని ఆ నీటిని వినియోగించుకోవాలంటే కరెంటు లేదు. గత సంవత్సరం ఏ రకంగా చూసినా రైతు అనేక రకాలుగా ఇబ్బంది పడ్డాడనేది మనందరికీ తెలిసిందే. రైతు సంవత్సరాల తరబడి అప్పులపాలై పెట్టుబడులు సమకూర్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే భావనతో టీఆర్ఎస్ పార్టీ ఎన్నికలలో రుణ మాఫీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సాధారణంగా రుణ మాఫీ అంటే అది పంట రుణమని, దీర్ఘకాలిక రుణమని ఎవరూ భావించరు. రైతు చెల్లించవలసిన అప్పు మొత్తం ప్రభుత్వం మాఫీ చేస్తుందని భావిస్తారు. అది లక్షరూపాయల వరకు అని పేర్కొన్నారు. ఇంత వరకు జాతీయ స్థాయిలో ఎప్పుడు రుణమాఫీ కార్యక్రమం చేపట్టినా అది దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలని విడదీయలేదు. 2008-09లో కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేయడం జరిగింది. అప్పుడు దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలన్నింటినీ మాఫీ చేయడం జరిగింది. దయచేసి ఒకటి గమనించాలి. దానికి తోడు ఏ రుణమాఫీ చేయడం జరుగుతుందో అది ఏకమొత్తంగా అమలు చేశారు. నేను కూడా మూడు దశాబ్దాలు ప్రజా జీవితంలో ఉన్నాను. రుణమాఫీ అమలు చేయడం కొత్త కాదు. కాని రుణమాఫీ ఎప్పుడు అమలు చేసినా ఏకమొత్తంగా అమలు చేశారు. దశల వారీగా అమలు చేస్తామనే నూతన విధానాన్ని తీసుకువచ్చింది మన తెలంగాణ ప్రభుత్వం అని చెప్పక తప్పదు. వాస్తవంగా రూ.23వేల కోట్ల రుణాలుంటే, దానిని మీరు రూ.17వేల కోట్లకు కుదించారు. ఆ రూ.17 వేల కోట్లు కూడా ఏకమొత్తంగా రుణమాఫీ జరిగితే రైతుకు కొత్తగా రుణం లభించి పెట్టుబడి సమకూరేది. కాని ఖరీఫ్ జూన్, జూలైలో ఆరంభం అయితే రుణమాఫీ పట్ల ఎప్పుడు నిర్ణయం తీసుకున్నారు? సెప్టెంబర్ 14వ తేదీ వరకు ఏ విధంగా రుణమాఫీ చేస్తున్నారో స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేకపోయారు. రైతుకు జూన్, జూలైలో పెట్టుబడి అవసరం. వారు బ్యాంకు నుండి కొత్త రుణ సౌకర్యం పొందలేక, ప్రభుత్వం యొక్క అస్పష్టమైన విధానం వల్ల ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల బారిన పడి అధిక వడ్డీకి అప్పు తెచ్చుకొని వ్యవసాయం కొనసాగించారు. సెప్టెంబరు నెలలో 25 శాతమన్నారు.

**10.30 ఉ.** మీరు సెప్టెంబర్‌లో 25 శాతం అప్పు ఇస్తామని అన్నారు. ఆ 25 శాతం ఏమయ్యింది? రైతుకు కేవలం ఇరవై అయిదు శాతం మాత్రమే అప్పు పొందే అవకాశం ఏర్పడింది. మీరు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అని అన్నారు, అప్పు ఇస్తామని అన్నారు. రైతుకు ఇరవై అయిదు శాతానికి మించి ఒక్క రూపాయి కూడా ఎక్కువ అప్పు దొరకడం లేదు. ఇది వాస్తవం. రైతుల కష్టాల గురించి చెబుతున్నాను. ఎన్నికల సమయంలో రుణ మాఫీ చేస్తామని మీరు ప్రకటించారు. ఆ రుణ మాఫీని ఏకమొత్తంగా మీరు అమలు చేసినట్లయితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇవ్వాళ ఆత్మహత్యల గురించి మనం ఇక్కడ చర్చించే వాళ్లం కాదు. గత ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరిగాయి, నేను కాదనడం లేదు. ఆత్మహత్యల నివారణకు గత ప్రభుత్వాలు ఏ కార్యక్రమాలు చేపట్టాయి, ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిందనేది మనం పరిశీలించాలి. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, అంతవరకూ కొనసాగినటువంటి ఆత్మహత్యలను నివారించడానికి, ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని అమలుచేసింది, విద్యుత్ బకాయిలను మాఫీ చేసింది, విద్యుత్ చౌర్యం కేసులను రద్దు చేసింది. రైతులకు ఉచిత విద్యుత్ అందించడం సాధ్యం కాదన్న సమయంలో ఉచిత విద్యుత్‌ని అందించింది కాంగ్రెస్ పార్టీ అని మనవి చేస్తున్నాను. మనమంతా బోరు బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాము. ఉచిత విద్యుత్ కార్యక్రమం రైతులకు ఆత్మస్థైర్యం కలిగించిందని చెప్పకతప్పదు. అది మీకు తెలియనిది కాదు. వరిధాన్యం మద్దతుధర రూ. 450-550 ఉన్న నాడు, రైస్ మిల్లర్లు, యాభై నుండి వంద రూపాయలు కోత పెట్టి ధాన్యం కొనుగోలు చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఎన్నడూ లేని విధంగా, ఎవరూ ఊహించలేని విధంగా ఐకేపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్మించిన మాట వాస్తవం కాదా, ఇవన్నీ రైతులకు బాసటగా చేపట్టిన కార్యక్రమాలు కాదా అనేది పరిశీలించాలి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు బాసటగా నిలవాలని, లక్ష రూపాయలు పెట్టుబడికి, యాభై వేల రూపాయలు, అప్పు తీర్చాలని నిర్ణయించి, జీఓ నెం. 421ను జారీ చేసిన విషయం మీకు తెలుసు. మంత్రి గారు కొంత పాజిటీవ్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చారు. సెప్టెంబర్, 19, 2015 నాడు .... it will give only prospective effect అని అన్నారు. జీఓ నం. 421 జారీ చేసిన నాడు, ప్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్ అని అనకుండా, 1-7-1998 నాటి నుండి, పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఆత్మహత్యలన్నిటికీ ఈ జీఓ వర్తిస్తుందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందన్ని పేర్కొనడం జరిగింది. ఆత్మహత్యలు గత ప్రభుత్వ హయాంలో జరగలేదని పేర్కొనడం లేదు. నివారణ చర్యలు, సహాయక చర్యలు చేపట్టాలి. మద్దతు ధర కేంద్రప్రభుత్వం నిర్ణయిస్తుంది అనే భావన మనం వ్యక్తం చేస్తున్నాము. యస్, కాని, ఇవ్వాళ కేంద్రప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర రైతుకు అనుకూలంగా ఉండకపోతే, రాష్ట్రప్రభుత్వం

అండగా నిలవడం సహజం. 2004-05, 2005-06లో కేంద్రప్రభుత్వం, వరికి మద్దతుధర రూ. 550 /- అందించగా, అది గిట్టుబాటు కావడం లేదని, రాష్ట్రప్రభుత్వం యాభై రూపాయల బోనస్ ఇచ్చింది. 2004-05, 2005-06లో క్వింటాల్ వరిపై బోనస్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంది. మీరు గత ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకోవాలి. మీరు కొంతమేరకు రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రయత్నం చేయాలని నేను అంటున్నాను. కేంద్రప్రభుత్వం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసింది. అది బకాయి పడ్డ రైతుకు మాత్రమే ఉపయోగపడుతుంది. సకాలంలో రుణాలు చెల్లించిన రైతుకు ఏ విధమైన ప్రోత్సాహకం లభించడంలేదని దేశంలో ఎక్కడా లేని విధంగా, మన పూర్వ ఆంధ్రప్రదేశ్‌లో, సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ. 5,000/- ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాల మీద నెపం నెట్టడం కాదు. గత ప్రభుత్వం ఎంతోకొంత చేసింది. అంతకంటే మెరుగైన కార్యక్రమాలను మీరు చేపట్టండి. ఆ బాధ్యత మీ మీద ఉంది. ప్రజలు అవకాశాన్ని మీకు ఇచ్చారు. రైతు సమస్యలను తీర్చే బాధ్యత మీ మీద ఉంది. ఆ బాధ్యతను నెరవేర్చాలి. మనకున్నటువంటి పది జిల్లాలలో, తొమ్మిది జిల్లాలలో అరవై శాతం లోటుతో వర్షపాతం నమోదయ్యింది. మహబూబ్‌నగరలో ఇరవై శాతం లోటు వర్షపాతం నమోదయ్యింది. మనకు లోటు వర్షపాతం నమోదైనప్పుడు, పంట దిగుబడి తగ్గిపోయిన పరిస్థితులలో కరవు మండలాలను ప్రకటన చేయగలిగినట్లయితే, రైతాంగానికి లోన్ల విషయంలో రీషెడ్యూల్ దక్కే అవకాశం లభిస్తుంది. మీరు ఏక మొత్తంగా రుణమాఫీ చేయడానికి ముందుకు రావడం లేదు. బ్యాంకర్ నుండి అప్పు పొందడానికి అవకాశం లభించడం లేదు. రుణమాఫీ కేవలం నామమాత్రంగా అమలవుతోంది. కరవు మండలాలను ప్రకటిస్తే, రుణాలు రీషెడ్యూల్ అయి, కొత్త రుణాలు పొందే అవకాశం లభిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గొప్పకు పోతుంది. ధనిక రాష్ట్రం అంటున్నారు. ధనిక రాష్ట్రం ఏవిధంగా అయ్యింది? ఎవరు చేస్తే ధనిక రాష్ట్రమయ్యింది? దేశంలో తెలంగాణ రాష్ట్రం రెండవ స్థానంలో ఉందని చెబుతున్నారు. ధనికరాష్ట్రం విషయంలో ఇంతవరకు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదా అని అడుగుతున్నాను. రైతులను ఏవిధంగా ఆదుకుంటారో ఆలోచన చెయ్యండి. గత సంవత్సరం, ఈదురు గాలులు, వడగళ్ల వానతో మొత్తం పంటకు నష్టం వాటిల్లింది. మంత్రులందరూ ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి గారు రాలేకపోయారు. 15 రోజులలో వాళ్లకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటకు నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో అన్నారు. ఉత్తర తెలంగాణ యావత్, ఈదురు గాలులతో రూ.100 కోట్ల పంటను కోల్పోతే ఇంతవరకూ మనం సహాయపడలేదు. మనది కొత్త రాష్ట్రం. 15 రోజులలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉంది. ఆరు నెలలు గడిచాయి. ఇంతవరకూ ఇవ్వలేదు. నాలుగేళ్లూ మీరు ఇవ్వలేదని మిత్రులు అంటున్నారు. వాస్తవంగా జాప్యం జరిగింది. జరగలేదని నేను చెప్పడం లేదు.

**10.40 ఉ.** కానీ వాస్తవం ఏమిటన్నది తెలియడానికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రతులను జి.ఓ.నెం.146, 153, 154, 155, 156 మీద్వారా గౌరవ మంత్రి గారికి పంపిస్తాను. వాస్తవంగా రాష్ట్రంలో గవర్నర్ గారి పరిపాలన ఉన్నప్పుడు యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి "నీలం" తుపానుతోబాటుగా కరవు సహాయం కోసం అందించాల్సిన రూ.1660 కోట్లు విడుదల చేస్తూ మే,2014 రోజున ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అది ఎన్‌క్యాష్‌మెంటుకు వచ్చినప్పుడు తొలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు అంటే జూన్ 2వ తేదీన పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరిట జారీ చేసిన ఉత్తర్వులు చెల్లుబాటు కావని రీవ్యాలిడేషన్ కోసం పంపించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు రీవ్యాలిడేషన్‌కు సంబంధించి నేను స్వయంగా వారి దృష్టికి తీసుకెడితే వారు వెంటనే స్పందించి రీవ్యాలిడేషన్ చేసి పంపించడం జరిగింది. సంబంధిత ఉత్తర్వుల ప్రతులను సభాపతిగా మీకు పంపిస్తున్నాను. మీరు దయచేసి ఒకసారి పరిశీలించండి.

అదే విధంగా హార్టీకల్చర్‌కు సంబంధించిన రూ.30 కోట్ల గురించి ఇదే మంత్రిగారు ఇదే శాసనసభలో రెండు పర్యాయాలు చెప్పిందేమిటంటే హార్టీకల్చర్‌కు సంబంధించిన నష్టపరిహారం ఇన్‌పుట్ సబ్సిడీని పదిహేను రోజుల్లో విడుదల చేస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఈ బాధ్యత ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. మా ప్రభుత్వ హయాంలో కొన్ని తప్పిదాలు జరిగినందుకే ప్రజలు టి.ఆర్.ఎస్ పార్టీకి అధికారమిచ్చారు.

రైతులకు సబంధించిన వడ్డీ మాఫీ గురించి ప్రకటన చేశారు, చాలా సంతోషం. బ్యాంకులు స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ. వాస్తవానికి రూ.17 వేల కోట్ల రుణమాఫీ ఏకమొత్తంగా అమలు చేయాలని తలంచినప్పటికీ రిజర్వు బ్యాంకు సహకరించనందున బ్యాంకర్లు ఎంత మొత్తాన్ని విడుదల చేస్తే అంత మాత్రమే మాఫీ చేయగల్గుతామని పేర్కొనడంతోబాటు మిగిలిన 75 శాతం విడుదల చేయకుండా కేవలం 25 శాతాన్ని మాత్రమే విడుదల చేశారు. వడ్డీకి సంబంధించి కూడా 7 శాతం పంట రుణం మీద వడ్డీ ఉంటే 3 శాతం కేంద్ర ప్రభుత్వం రిబేట్ భరించగా మిగిలిన 4 శాతం రాష్ట్ర

ప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన 4 శాతం వడ్డీని విడుదల చేయడం లేదు. గౌరవ భారీ నీటిపారుదల శాఖామాత్యులు హరీష్‌రావు గారు, పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు స్వయంగా రెవ్యూ చేసినప్పటికీ ఫలితం లేదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 4 శాతం వడ్డీని బ్యాంకులకు చెల్లించి రైతులకు కొత్త అప్పులు ఇప్పిస్తారా? రాష్ట్రంలో ఏ ఒక్క బ్యాంకరైనా రైతుకు అప్పు ఇచ్చేటప్పుడు వడ్డీ పట్టుకోకుండా ఇచ్చిన దాఖలాలు ఎక్కడైనా ఉంటే చెప్పండి. వడ్డీ చెల్లించిన రైతులకు డబ్బులు తరువాత వాపస్ ఇప్పిస్తామని చెబుతున్నారంటే దాని అర్థమేమిటి? ఈ ప్రభుత్వం పెట్టుబడులు సమకూర్చడానికి పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టకపోవడం మూలంగా పంట దిగుబడి తగ్గిపోతున్నది, గిట్టుబాటు ధర లభించడం లేదు.

క్రాప్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి గతంలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకోగా ఇప్పుడు గ్రామాన్ని ఒక యూనిట్‌గా మార్చినప్పటికీ అది వెసులుబాటు కావడం లేదు. ఎందుకంటే ఒక ప్రాంతంలో ఒకవైపు వర్షం పడితే ఇంకొక వైపు వర్షం పడటం లేదు. గ్రామం యూనిట్‌గా మార్చడానికి సంబంధించి రైతు వారీగా, సర్వే నంబర్ల వారీగా అమలు చేయాలని ఇదే శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులకు సహరించనందున గౌరవ మంత్రి హరీష్‌రావు గారు కోర్టుకు వెడతామని చెప్పారు. నేను ప్రభుత్వం తరపున జరుగుతున్న తప్పులను గురించి చెబుతున్నాను. ఇవన్నీ ఇలా ఉండగా రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలకు సంబంధించి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని ప్రభుత్వం చెబుతున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కడైనా ఒక్క సోలార్ వ్యవసాయ పంప్‌సెట్ పెట్టారా? తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కోతలను టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధిగమించిందని చెబుతున్నారు. అసలు వ్యవసాయ బావులలో నీళ్లు ఉంటే విద్యుత్ సమస్యల గురించి తెలుస్తుంది. వ్యవసాయానికి ఆరు గంటల విద్యుత్తు సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ నీటి ఎద్దడి వల్ల వ్యవసాయ మోటారు పంప్‌సెట్లు మూడు గంటలు కూడా నడవడం లేదు. గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ బావులలో నీళ్లు ఉన్నందున విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అసలు సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే దాని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. అంతే కాకుండా, డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టం ఏ మేరకు అమలు చేశారు, దాని టార్గెట్ ఏమిటి? గ్రీన్ హౌస్ సాగు గురించి ఎక్కడైనా ఒక్క రూపాయి మీ ప్రభుత్వం విడుదల చేసిందా? పాలీ హౌస్ గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. నేను సామాన్య రైతు గురించి మాత్రమే మాట్లాడదల్చుకున్నాను. సామాన్య రైతును ఏ విధంగా ఆదుకోవాలనే దాని గురించి ఆలోచన చేయండి.

రైతుకు ఏకైక ఆదాయ మార్గం వ్యవసాయం. రైతు ఎటువంటి అవసరాన్ని తీర్చుకోవాలన్నా వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతోనే వారి అవసరాలను తీర్చుకోవాలి. అనారోగ్యంతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం అంటున్నది. అనారోగ్యంతో కూడా అప్పులు పెరిగిపోవచ్చు. రాష్ట్రంలో ఇప్పటివరకు 1400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని మేం చెప్పడం కాదు, నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (NCRB) నివేదిక ఇచ్చింది. 1400 మంది రైతుల ఆత్మహత్యలకు కారణాలు పంట నష్టపోవడం, పెట్టుబడులు సమకూర్చుకోలేకపోవడం, రుణ సౌకర్యం పొందలేకపోవడం, కుటుంబ సమస్యలను తీర్చుకోలేకపోవడమే. కాబట్టి వీరందరినీ ఆదుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఆత్మహత్యలు చేసుకున్న 1400 మంది రైతు కుటుంబాలను ఆదుకోవడానికి రూ.60 నుంచి రూ.70 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుంది. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండవ ధనిక రాష్ట్రం. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న రాష్ట్రం. రైతులు విధిలేని పరిస్థితులలో వారి ఆత్మ స్థైర్యాన్ని కోల్పోయి బలవన్మరణం చెందుతున్నారు. అటువంటి రైతు కుటుంబాలను ఆదుకోవడం కోసం రూ. 60 నుంచి రూ. 70 కోట్లు వెచ్చించలేమా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

**10.50 ఉ.** దానిని దయచేసి తగ్గించే ప్రయత్నం చేయకండి. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) లెక్కల ప్రకారం గత ప్రభుత్వ హయాంలో కూడా బలవన్మరణాలు చెందినవారిలో ఇంతవరకు కూడా ఎవరికైన ప్రభుత్వ సహాయం అందకపోయినట్లైతే, 2 జూన్ 2014 నుంచి ఈ ఉత్తర్వులను అమలుచేస్తామని ప్రభుత్వం చెబుతున్నందున 2 జూన్ 2014వ తేదికి ముందు ఎన్.సి.ఆర్.బి లెక్కల ప్రకారం మేము చెబుతున్నట్లుగా చనిపోయిన ఆ 20–25వేల మంది రైతాంగానికి కూడా దయచేసి గతంలో ఇచ్చిన విధంగా రూ.1.5 లక్షల పరిహారాన్నైన చెల్లించండి. ఆ రైతులు కూడా తెలంగాణ బిడ్డలే, వాళ్లు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారే, వారిని కూడా ఆదుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉన్నది. దయచేసి be positive. సమస్యను దాటవేసే విధంగా కాకుండా సమస్యను పరిష్కరించే భావంతో ముందుకు వెళ్లాలని నేను కోరుకుంటున్నాను. ఈ రోజు మీరు పరిశీలిస్తామని చెప్పారు . ఈ పరిశీలన అనేది మొదటి అంశంగా ప్రతిపాదిస్తున్నామని పేర్కొంటే మీకు ధన్యవాదములు తెలియజేస్తాము.

రుణమాఫీలో భాగంగా మిగిలిన 50 శాతం రుణాలను ఒకేసారి మాఫీ చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించడానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొన్న విషయంలో పరిశీలిస్తున్నామనే దానికి బదులుగా ప్రతిపాదిస్తున్నామని చెబితే రైతుకు కొంత ఆసరగా నిలబడుతుంది. అసెంబ్లీ సమావేశాల్లో పాలకపక్షమే గానీ, ప్రతిపక్షమే గానీ ఎటువంటి రాజకీయ భేదాలకు పోకుండా రైతుకు అండగా నిలబడటానికి ప్రయత్నిస్తుందనే ఒక భావన రైతులకు కల్పించడానికి ఇది తోడ్పడుతుంది. ఈ రూ. 17 వేల కోట్ల రుణ మాఫీలో మీ లెక్క ప్రకారం ఇప్పటికే రూ.8500కోట్లు చెల్లించారు. ఇంకా రూ.8500 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉంది. ఈ రూ.8500 కోట్లను విడుదల చేస్తూ దానికి తోడుగా ఈ 4శాతం వడ్డీని మొత్తం కూడా మాఫీ చేస్తామని మీరు చెబుతున్నా unless you release the amount, no banker will come to our rescue. మరొక ముఖ్యమైన ఈ క్రింది అంశం కూడా ముఖ్యమంత్రి గారి పరిశీలనలో ఉందని అనుకుంటాను. దీర్ఘకాలిక రుణాలపై 6శాతం వడ్డీని ప్రభుత్వం భరించడమనేది ఆనవాయితి. 2014-15, 2015-16 సంవత్సరానికి గాను కె.డి.సి.సి.బి సహకార బ్యాంకుల్లో దీర్ఘకాలిక రుణాలపై రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన 6 శాతం వడ్డీని చెల్లించకపోవడం వల్ల కె.డి.సి.సి.బి బ్యాంకు కూడా రైతుల దగ్గర నుంచి ముక్కుపిండి 6శాతం వడ్డీని వసూలు చేస్తోంది. దీర్ఘకాలిక రుణాలకు సంబంధించిన 6శాతం వడ్డీని కూడా దయచేసి సత్వరమే విడుదల చేస్తే రైతులకు కొంత ఊరట లభిస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన 448 రైతులు 2,66,21,822 రూపాయల రుణ మాఫీ పొందాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యం, నిర్లిప్తతతో ఈ విషయం పరిగణనలోకి రాలేదు. ఈ విషయాన్ని కూడా గౌరవ మంత్రి గారికి పంపిస్తాను. ఈ విషయాన్ని మా జిల్లా కలెక్టరు గారు పరిశీలించి ఫిబ్రవరి 2, 2015న కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ కు పంపించడం జరిగింది. ఈ సమాచారాన్ని అధికారుల నుంచి తెప్పించుకొని 448 మంది రైతాంగానికి అందించాల్సిన రుణ మాఫీ సౌకర్యాన్ని అందించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పంట దిగుబడి తగ్గినప్పుడు బోనస్ ప్రకటించడం కూడా ఆనవాయితి అని పేర్కొంటున్నాను. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో పౌల్ట్రి రైతాంగాన్ని ఆదుకోడానికి వారికి మొక్కజొన్నలపై క్వింటాలుకు రూ.200 చొప్పున మీరు రాయితీని ఇస్తున్నారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలు మొక్క జొన్నకు ధర రూ.1500 ఉండగా మీరు సేకరించిన మొక్కజొన్నలను రైతులకు రూ.1350లకు క్వింటాలు చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజు రైతు పౌల్ట్రీరైతుల కన్నా మెరుగైన పరిస్థితుల్లో ఉన్నాడా అని మిమ్మల్ని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం వరికి ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.1400. దీనివల్ల రైతాంగానికి ఈ రోజు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ఈ అక్టోబర్ నుంచి మద్ధతు ధర రూ.1450 అని చెబుతున్నారు. మీరు వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.200 మరియు మొక్కజొన్నలకు క్వింటాలుకు రూ.200 చొప్పున బోనస్‌ను ఇవ్వండి. దీని ద్వారా రైతుకు ప్రభుత్వం అండగా నిలిచిందనే భావన కలుగుతుంది మరియు రైతుకు ఆత్మవిశ్వాసం కలిపించిన వాళ్లం అవుతాము. ఈ రోజు పత్తి క్వింటాల్‌కు రూ.4000 గా మద్ధతు ధర ఉంది. ఈ మొత్తంలో మొక్కల నుంచి పత్తిని ఏరడానికే 25శాతం డబ్బులు అనగా వెయ్యి రూపాయలు ఖర్చు అవుతుంది. కావున, రైతులకు కేవలం క్వింటాల్‌కు కేవలం రూ.3000 చొప్పున మాత్రమే మిగులుతుంది. ఆత్మహత్యలు చేసుకునే రైతుల్లో వాణిజ్య పంటలు పండించే రైతులే అధికంగా ఉన్నారని మీరే చెప్పడం జరిగింది. కావున, పత్తి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని కోరుతున్నాను. ఒక క్వింటాల్ వరికి రూ.200 చొప్పున, ఒక క్వింటాల్ మొక్కజొన్నలకు రూ.200 చొప్పన, ఒక క్వింటాల్ పత్తికి రూ.500 చొప్పున బోనస్‌ను ఇచ్చినట్లైతే రైతుకు కొంత అండగా నిలిచిన వాళ్లం అవుతామనే భావాన్ని వ్యక్తం చేస్తున్నాను.

మరొక ప్రధానమైన అంశం నిజాం షుగర్ ఫ్యాక్టరి. ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరి విషయం మీ దృష్టికి చాలా సార్లు రావడం జరిగింది. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా వెళ్లడం జరిగింది. గత ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీలో 51శాతం వాటాని విక్రయించి ప్రైవేట్ యాజమాన్యంతో నిర్వహిస్తుందని, దానిని ప్రభుత్వమే పూర్తి స్థాయిలో చేపడుతుందని గౌరవ ముఖ్యమంత్రి ఎన్నికల్లో పేర్కొనడం జరిగింది. షుగర్ ఫ్యాక్టరీని టేకోవర్ చేయాలనేది ప్రధాన అంశం. అదేవిధంగా ఈ సంవత్సరం చెరుకును గానుగా ఆడించే విషయంలో కూడా ముఖ్యమైన నిర్ణయం తీసుకోలేదు. చెరుకు పంట కోతకు వచ్చింది. మెట్‌పల్లి, మల్లాపూర్, ముత్యంపేట, మమ్మోజిపల్లి, బోధన్ మొదలైన ప్రాంతాల్లో చెరుకు ఫ్యాక్టరీలు పనిచేస్తాయా లేదా క్రషింగ్ అవుతుందా లేదా అనే అగమ్యగోచర పరిస్థితి ఉంది. ఈ రోజు ఉన్నటువంటి పంటను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ చర్చ సందర్భంగా ఆ మూడు ప్రాంతాల్లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీల్లో ఈ సీజన్‌లో క్రష్షింగ్ జరుగుతుందని తెలియజేయాలని కోరుతున్నాను. గత 8 నెలలుగా క్రషింగ్ లేక పోవడం మెషనరీ మొత్తం కూడా తుప్పు జంగు వచ్చే అవకాశం ఉంటుంది. కావున, ఆ విషయంలో మెయింటెనెన్స్ ప్రక్రియను ఆరంభించాలి. గత

సంవత్సరంలో చెల్లించాల్సిన రూ.27 కోట్ల బకాయిలు చెల్లించక 8 మాసాలు అవుతోంది. ఈ రూ.27 కోట్లు కూడా రైతులు అమ్ముకున్న పంటకు చెల్లించాల్సిన పరిహారం. నిజాం షుగర్ ఫ్యాక్టరీలో 49 శాతం వాట ప్రభుత్వానిది. ఏ రకంగా ఎర్రజొన్న రైతులను ఆదుకోవడానికి, ఎవడో ప్రైవేట్ డీలర్ రైతులను మోసం చేస్తే వాని రెమ్యూలో రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం పరిహారం చెల్లించడం సంతోషకరం . ఆ విధంగా రైతులను మోసం చేసిన డీలర్‌పై ఛీటింగ్‌కేసు పెడుతున్నారా, రెవెన్యూ రికవరీ పెడుతున్నారా, ఏం చేస్తున్నారు అనే విషయాలు ఏవీ తెలియవు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు అమ్ముకున్న రైతులకు బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని తెలియజేస్తున్నాను. మార్కెట్ స్థిరీకరణ కొరకు మంత్రి గారు రూ. 400 కోట్లు కేటాయించడం జరిగింది.

**11.00 ఉ.** స్టెబిలైజేషన్ మార్కెట్ స్థిరీకరణ కోసం గౌరవ మంత్రి గారు ఆరు వందల కోట్ల రూపాయలు కేటాయించారు. ఎగ్జాక్ట్ ఫిగర్ నాకు గుర్తుకు రావడం లేదు. మార్కెట్ స్థిరీకరణ కోసం ఏవైతే నిధులు కేటాయించారో అందులో నుండి రూ.26 కోట్లు చెల్లించండి. ఆ విధంగా చేయడం వలన రైతుకు రావాల్సిన బకాయిలు మొత్తం ముడతాయి. మీరు ఉద్దేశ పూర్వకంగా ధనిక రాష్ట్రం అనే భావన తొలగిపోతుందేమోననే అభిప్రాయంతో కరువు మండలాలను ప్రకటించి రైతాంగాన్ని ఆదుకునే అవకాశం ఉన్నప్పటికీ కరువు మండలాలను ప్రకటించలేదు. ఈ సంవత్సరం కూడా అదే రిపీట్ అవుతుంది. గత సంవత్సరం ఖరీఫ్, రబి, ఈ సంవత్సరం ఖరీఫ్ ఈ విధంగా మూడు పంటలను కోల్పోయాం. ఈ సంవత్సరం వర్షపాతం సగటు కంటె దిగువన ఉంది. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌ను మినహాయించి మిగిలిన తొమ్మిది జిల్లాలను కరువు మండలాలుగా ప్రకటించడం, ఋణాలను రీ–షెడ్యూల్ చేయించడం, రైతాంగానికి ఆసరాగా నిలవడం, పెట్టుబడులు సమకూర్చడం ఇవన్నీ ఒక మార్గమని చెబుతున్నాను. రైతాంగానికి సంబంధించి ట్రాక్టర్ మీద డ్రైవర్ ఖర్చులు మిగిలిన అన్ని బత్యాలు పోగా రైతుకు మూడు వేల రూపాయల కంటే ఎక్కువ మిగలదు. రైతుకున్న రెండు మూడు ఎకరాలు తాకట్టు పెట్టి ఒక ట్రాక్టరు కొనుక్కుని బ్రతుకుదామనుకుంటే, ఆ కుటుంబానికి ఆసరా పెన్షన్ అర్హత ఉన్నప్పటికీ వారికి ట్రాక్టర్ ఉన్నదని ఆ అర్హతను తొలగించడమనేది న్యాయం కాదు. గతంలో రూ.200 ఉంటే దానిని ఇప్పుడు రూ.1000 చేశారు మంచిదే. రైతు మాత్రం ఏం పాపం చేశాడని ఆ కుటుంబానికి అర్హత ఉన్నప్పటికీ వెయ్యి రూపాయల ఫెన్షన్ ఇవ్వడం లేదు. రైతు ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలను నేను చెబుతున్నాను.

వైద్యానికి సంబంధించి డెంగ్యూ, స్వైన్‌ఫ్లూకు సంబంధించిన రోగాలు రాజీవ్ ఆరోగ్యశ్రీలో కవర్ కావడం లేదు. గత ప్రభుత్వం కొంత మేరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేసినప్పుడు ప్రభుత్వోద్యోగి జీతంలో పది శాతం కూడా ఆదాయం గాని దిగుబడి గాని లేని రైతుకు మాత్రం ఎందుకు హెల్త్‌కార్డులు జారీ చేయకూడదు. కాబట్టి, సంపూర్ణంగా రైతాంగానికి హెల్త్ కార్డులు జారీ చేసి వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదేనని నేను భావిస్తున్నాను. ఆ విధంగా చేసినప్పుడు మాత్రమే రైతాంగానికి మరియు సాధారణ ప్రజానీకానికి ఆసరాగా నిలిచిన వాళ్లమవుతామని వ్యక్తం చేస్తున్నాను.

టెనెంట్ ఫార్మర్స్‌కి సంబంధించి అసైన్డ్ ల్యాండ్స్ మీద అప్పులు ఇస్తున్నామని అంటున్నారు. నేను స్వయంగా కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ వారి కార్యాలయానికు వెళ్లినప్పుడు సాలంగాపూర్ మండలం కుల్యాయ్ గ్రామం, రేకుల పల్లి గ్రామంలో ఉన్న వారికి టైటిల్ డీడ్, పట్టాదార్ పాసు పుస్తకం ఉన్నప్పటికీ కేవలం పట్టా భూమి కాదు అనే ఒకే ఒక నెపంతో అసైన్డ్ ల్యాండ్ పట్టా అయిందని వారికి ఇంత వరకు అప్పు ఇవ్వలేదు. ప్రభుత్వం యొక్క ఆలోచనలు బాగుండవచ్చు కానీ, ప్రాక్టికల్‌గా అమలు కావడం లేదని నేను భావిస్తున్నాను. చివరిగా మొత్తం రైతాంగం చెల్లించాల్సిన రూ.17,000 కోట్ల రూపాయల్లో ఋణం రూ.850 కోట్లు చెల్లించారు. మిగిలిన రూ.850 కోట్లు చెల్లించడానికి ఈ చర్చ సందర్భంగా వెంటనే అమలు చేస్తామని ప్రకటిస్తే రైతాంగానికి కొంత ఊరట కలుగుతుందనే భావనను వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా కరువు మండలాల ప్రకటన మరియు బోనస్‌లకు సంబంధించి చనిపోయిన రైతు కుటుంబాల సంఖ్యను కుదించే ప్రయత్నం చేయకండి. అలా అని మీ మీద నెపం నెట్టడం లేదు.14వందల మంది రైతాంగం ఎవరైతే చనిపోయారో వారు రైతులైతే వారికి నష్టపరిహారం చెల్లించండి. అంతే కాని, వారికి అప్పు ఏ విధంగా అయింది, వైద్యంతో బకాయి పడ్డారా లేక క్రాప్ డ్యామేజా అని చూడకుండా చనిపోయిన 14వందల మంది రైతాంగ కుటుంబాలను ఆదుకుంటే మీకే పేరు వస్తుంది. అందరం కలిసి పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం మనది. తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ. మీరు చేపట్టే కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయి. కాబట్టి, ఈ ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలిచిందనే భావన ప్రజల్లో ఏర్పడుతుంది. ఇదేదో ప్రతిపక్షాలు చేసే సూచనగా కాకుండా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంగా సహాయక చర్యలు వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని

కోరుకుంటూ, గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని 'ఆత్మహత్యలు సమస్యల పరిష్కారం కాదు' అనే ఆత్మ విశ్వాసం రైతుల్లో నింపడానికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అపీల్ చేసి ఆదుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు (పాలకుర్తి) ః శాసన సభ అధ్యక్షులు చొరవ చూపించి రైతు సమస్యల మీద చర్చలకు ప్రభుత్వాన్ని ఒప్పించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు కొద్దిగా ప్రభుత్వం దిగి వచ్చింది. పెద్దలు శ్రీనివాస రెడ్డి గారు రైతు కుటుంబం నుండి వచ్చారు. రైతు బాధలు వారికి తెలుసు. ఈరోజు ప్రభుత్వం కొంత దిగి వచ్చి రైతు ఆత్మహత్యల విషయంలో చనిపోయిన కుటుంబాల వారికి నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు అందుకు ధన్యవాదాలు. దీనిని నాలుగు, ఐదు వందలకు కుదించకుండా పెద్దలు కోదండరామ్ గారు చెప్పినట్లు వినండి. జీవన్ రెడ్డి గారు చెప్పినట్లు 14వందల మంది చనిపోయారు. దీనికి కోత పెట్టకుండా అందరికీ ఇచ్చే విధంగా చేయాలి. ఋణ మాఫీ విషయంలో కూడా ప్రభుత్వం కొంత ముందుకు వచ్చింది. ఋణ మాఫీ కూడా ఒకే సారి వర్తించే విధంగా చేస్తే బాగుంటుందని మా సూచన. కరువు మండలాల గురించి రాష్ట్రప్రభుత్వం కొంత గొప్పగా పోతుందనేది అర్థమౌతోంది. గతంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసినప్పుడు రాష్ట్రప్రభుత్వం నుండి ఒక్క రిపోర్ట్ కూడా రావడంలేదని వారన్నారు. అన్ని రాష్ట్రాల నుండి కరువు మరియు వరదలకు సంబంధించి రిపోర్టులు వస్తున్నాయి కాని, కరువు గురించి గాని, నష్టపరిహారం గురించి గాని, వరదల గురించి గాని ఒక్క రిపోర్ట్ కూడా తెలంగాణ ప్రభుత్వం పంపించడంలేదని పదే పదే వ్యవసాయ శాఖ మంత్రి గారు మాకు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం నుంచి కరువు గురించి,
11.10 ఉ. నష్టపరిహారం గురించి, వరదల గురించి, ఎటువంటి రిపోర్ట్స్ రావడంలేదని పదే పదే వ్యవసాయ మంత్రి గారు మీడియా వద్ద చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి గారు ప్రభుత్వం నుంచి రిపోర్టు పంపామని స్టేట్‌మెంట్ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎటువంటి రిపోర్టు రాలేదని కేంద్ర ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చింది. కేంద్రం నుంచి కూడా సహాయం తీసుకునేటటువంటి అవకాశం ఉందని నేను ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం సరైన రిపోర్టు పంపితే కేంద్ర ప్రభుత్వం మనకు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నది. మీ ప్రభుత్వానికి చొరవ లేకపోతే బి.జె.పి. పార్టీ, అలయెన్స్‌గా పార్టీ మేమున్నాము, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ రాష్ట్రాన్ని ఆదుకునేందుకు మా పార్టీలు సిద్ధంగా ఉన్నాయని తెలియచేస్తున్నాము.

కరువు మండలాలు గురించి కూడా ఇప్పటి వరకు రిపోర్టు పంపలేదు. ముఖ్యమంత్రి గారు బి.ఏ.సి. సమావేశంలో ఏ విధంగా పంపించాలా అని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 14 రాష్ట్రాలు కరువు పీడిత ప్రాంతాలుగా డిక్లేర్ చేయమని రిపోర్ట్సను పంపాయి, కానీ మన రాష్ట్రం నుంచి మాత్రం రిపోర్టు పోలేదు. కరువు రాష్ట్రం క్రింద ప్రకటిస్తే ఈ రాష్ట్రపరువు పోతుందా, లేక మీకేమైనా ఇబ్బంది ఉందా అనే విషయం మాకు అర్థం కావడం లేదు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం, కానీ రాష్ట్రంలోని ప్రజలు పేదవారనే విషయం గుర్తుంచుకోండి. భారతదేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం, కానీ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని రైతులు పేదవారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

248 మండలాల్లో వర్షాలు తక్కువగా పడ్డాయి. కరువు క్రింద యాభై శాతం మండలాలను డిక్లేర్ చేసే అవకాశం ఉన్నది. వర్షాలు కురిసినా కూడా రైతులు సుఖంగా లేరు. ఉదాహరణకు జనగాం డివిజన్‌ను కరువు ప్రాంతంగా డిక్లేర్ చేసేందుకు మీకు అవకాశం ఉన్నది. భూపాల పల్లి ప్రాంతంలో వర్షాలు పడ్డాయి, కానీ ఎప్పుడు పడ్డాయి. మేము భూపాల పల్లికి వెళ్లి పంటలను పర్యవేక్షించినప్పుడు రైతు పత్తి పంట విషయాలను తెలియచేశారు. మూడు సార్లు పత్తి విత్తనాలు వేసిన తరువాత వర్షాలు పడ్డాయి, కనుక పంటలు ఎండిపోయాయి. నాలుగోసారి విత్తనాలు మొలకెత్తాయి కానీ, వర్షాభావం వల్ల కాయలు కాయలేదని రైతులు చెప్పడం జరిగింది. పరకాల నుంచి భూపాల పల్లికి వెళ్లే దారిలో వరి పంట మన చేతికి అందివచ్చిందనేది మనకు కనపడేది. కానీ వర్షాలు ఆలస్యంగా పడినందున రైతులు యాభై శాతం వరకు వరినాట్లు వేయలేదు. ఈ రాష్ట్రంలో కోటికిపైగా ఎకరాలు సాగు చేసే అవకాశం ఉండేది. కానీ 46శాతమే సాగు అయ్యింది. వరి విస్తీర్ణం పది లక్షల హెక్టార్లకు సాగు అయ్యే విధంగా ఉన్నా కానీ 7-8లక్షల హెక్టార్లు మాత్రమే సాగు అయ్యింది. పత్తి పంట కూడా తక్కువగా సాగు అయ్యింది. సాగైన పంటలో కూడా 34లక్షల హెక్టార్లలో యాభైశాతం పంట సాగు కాలేదు. పప్పుదినుసుల పంట కూడా చాలా తక్కువగా సాగు అయ్యింది. సోయబీను నాలుగు లక్షల ఎకరాల్లో సాగైనా కూడా ఘోరమైన పరిస్థితులున్నాయి. వర్షాలు పడ్డా, పంటలు సాగైనా కూడా రైతుల్లో ఘోరమైన పరిస్థితులున్నాయి. కొన్నిచోట్ల మొక్కలు మొలచినా కూడా సరైన కాత కాయక ఇబ్బందికర పరిస్థితులున్నాయి. రైతులు వరినాట్లు వేస్తే పంట రాదనే ఉద్దేశంతో వరిసాగు కూడా చేయలేకపోయారు. దయచేసి రిపోర్టును వర్షపాతంపై మాత్రమే కాకుండా, పంట ఎంత వేశారో, ఆ పంట వల్ల రైతుకు దిగుబడి

వస్తుందా రాదా అనేది నిర్ధారించాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉన్నదని తెలియచేస్తున్నాను.

రెండు సంవత్సరాల నుంచి రైతు ఆత్మహత్యలు పెరిగాయి. ఎవరిలోపం అనే విషయాన్ని పక్కకు పెట్టండి. మంత్రులు పదే పదే ఆ ప్రభుత్వం ఏమి చేసింది, ఈ ప్రభుత్వం ఏమి చేసిందనే స్టేట్‌మెంట్లను చూస్తుంటే, మీకే కొద్దిగా ఇన్సల్ట్‌గా ఉందని మాకు అనిపిస్తుంది. అన్ని ప్రభుత్వాలు ఫెయిల్ అయ్యాయనుకుందాము. ప్రజలు మిమ్ములను అధికారంలోకి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇచ్చిన వారు, కానీ ప్రజలు వారిని నమ్మలేదు. కొత్తగా మీ ప్రభుత్వం బాగా ముచ్చట్లు, పిట్ట కథలు బాగా చెబుతున్నారని మీ ప్రభుత్వానికి ఒకసారి అవకాశం ఇద్దామని ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. గత ప్రభుత్వాలు ఏమి చేశాయని తిట్టుకుంటూపోతే, ప్రజలు మిమ్ములను అసహ్యించుకునే పరిస్థితి ఉంది. మీ ప్రభుత్వం అధికారంలో ఉంది, మేము ప్రతిపక్షాల్లో ఉన్నాము. మేము మిమ్ములను అన్ని విషయాలపై అడుగుతాము. మీరు జవాబు చెప్పాలి కానీ, దాడులు చేసే ప్రయత్నం మంచి పద్ధతి కాదని ఈ ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. జిల్లా పరిషత్తులో ఒక అంశంపై ఎమ్.ఎల్.ఏను చెంపదెబ్బ కొట్టారు. చిన్నారెడ్డి గారిని, ఎమ్.ఎల్.ఏను, నిన్న నన్ను కూడా కొట్టిచ్చారు. నేను ఈ విషయంపై మాట్లాడదలచుకోలేదు.

(అంతరాయం)

నాపై, మరియు వందమంది టి.డి.పి. కార్యకర్తలపై దాడి తలలు పగులకొట్టిన విషయం స్పీకర్ గారికి తెలియచేశాను. నాకు సమయం కేటాయించమని కోరాను. రైతుల సమస్యపై మాట్లాడుతున్నాము కనుక విషయాలను డైవర్ట్ చేయదలచుకోలేదు. మా ఎమ్.ఎల్.ఏలపై దాడులు, ఇబ్బందులు పెట్టిన విషయాలపై మాట్లాడేందుకు సపరేట్‌గా మాకు సమయం కేటాయించమని కోరాను. స్పీకర్ గారు సమయం కేటాయిస్తామని హామి ఇచ్చారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్టు గురించి మాట్లాడండి.

శ్రీ ఇ. దయాకర్ రావు: ఎదురుదాడులు చేసే ప్రయత్నాలు మీరు మానుకోవాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిందని మేమందరం అనుకుంటున్నాము. ప్రజలకు అన్ని విషయాలపై న్యాయం జరిగే విధంగా ప్రయత్నాలు చేయండి. ఇంకా ఆంధ్ర వాళ్లనీ, వీళ్లని, అని పేర్లు చెప్పుకుని పబ్బం గడుపుకునే ప్రయత్నాలు మానండని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుల ఆత్మహత్యల విషయంలో మీరందరూ కూడా ఒకసారి ఆలోచించాలి. ముఖ్య మంత్రి గారు సభలో ఉండుంటే బాగుండేది. వారు కొన్ని అంశాలపై స్పందించే అవకాశం ఉండేది.

గత కరీఫ్‌లో మీరు ఏమి చెప్పారో గుర్తు చేసుకోండి. ఛత్తీస్‌గఢ్ నుంచి 24 గంటలు కరెంట్ తెస్తాము, పంటలు వేసుకోమని రైతులకు చెప్పారు. రైతులకు తొమ్మిది గంటలు కరెంట్ ఇస్తామన్నారు. అందుకే ఖరీఫ్‌లో పంటలు వేసుకున్నారు. అప్పట్లో బావుల్లో, బోర్లలో నీళ్లు ఉండేవి, కానీ వచ్చి రానీ కరెంటుతో పంటలన్నీ ఎండిపోయాయి. మీ గుండెలపై చేయి వేసుకుని చెప్పండి. ఖరీఫ్ పంటలు ఎండిపోయినందుకు కారణం కె.సి.ఆర్.గారి ప్రభుత్వమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కరెంటు లేనందున నేను వేసిన పంట, నా ఒక్కటే కాదు తెలంగాణలోని పంటలన్నీ ఎండిపోయాయి.

**11.20 ఉ.** నేను ఒక్కటే మిమ్మలందరిని కోరేది. మీకు మార్పు రాదు. నేను బిఏసిలోనే చెప్పాను. నేను మాట్లాడుతాను అంటే మీ మంత్రులు లేసి లొల్లి పెడుతారు. ఆ సంస్కృతిని బంద్ చేయండి. నేను మిమ్మల్నీ కోరేదేమనగా గత సంవత్సరం ఖరీఫ్‌లో వచ్చిన పంటకు కూడా గిట్టుబాటు ధర పడలేదు. ఈ విషయాన్నీ నేను మంత్రులందరి దృష్టికి తీసుకుపోయాను. పత్తి పంట కొద్దిగా వచ్చింది. వచ్చిన పంట కూడా కొద్ది కొద్దిగా వస్తే ఆ ప్రత్తి రేటు రూ.3000లకు , రూ.2800లకు అమ్ముడుపోయింది. భూపాల్‌పల్లి నియోజకవర్గంలో కూడా పత్తి రైతులే ఎక్కువగా ఉన్నారు. రైతు క్వింటా ఏరాలంటే కూలి వారికే రూ.1500 అవుతున్నది. రైతుకు వచ్చేది రూ.2500. ఆ కూలికే ఖర్చు ఎక్కువగా ఉన్నదని ఏ పంట వేయకుండా రైతులు అలాగే భూమిని వదిలిపెట్టారు. మేము ఈ విషయాన్ని మార్కెటింగ్ శాఖా మంత్రి హరీష్‌రావు గారి దృష్టికి తీసుకుపోయాము. కేంద్రంలోని సిసిఐ ఛైర్మన్‌ను ఢిల్లిలో ఎంఎల్ఏలమంతా కలిసాము. వాటి ధర రూ.4000 అయిన సిసిఐ ద్వారా ఏర్పాటు చేసే విధంగా చూడండి అని అంటే దానికి ఛైర్మన్ ఏమని చెప్పారంటే నన్నేం చేయమంటారు ఆ మార్కెటింగ్ అధికారులు సహకరించడం లేదు. మీ కేంద్రం నుంచి అధికారులను ఇవ్వండి. ఇక్కడ ఉద్యోగులను పెట్టడానికి అవకాశం లేదు. కొనేందుకు స్టాక్ లేదు. అక్కడి సెక్రటరీలు సహకరించడంలేదని సిసిఐ ఛైర్మన్ ముఖ్యమంత్రిగారికి రిపోర్టు వ్రాసారు. ఆఖరికి మార్కెటింగ్ మంత్రిగారు ఒకనలుగురిని సస్పెండ్ చేసిన సంగతి కూడా మీకు గుర్తు చేస్తున్నాను. అది లేట్ అయింది. మొదటే మీరు సిసిఐ ద్వారా వాళ్లకు ఉద్యోగం కల్పిస్తే రెవిన్యు, మార్కెటింగ్

డిపార్టుమెంట్‌లో అధికారులందరూ సహకరిస్తే ఆ ఖరీఫ్ పంటను సిసిఐ వారు కొనడానికి సిద్ధంగా ఉండేవారు. అది రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ వలన పత్తికి ధర పడలేదనే విషయాన్ని మీరు ఒకసారి గుర్తుపెట్టుకోండి. ఇవి ఆరోపణలు కాదు. ఇది వాస్తవం. మీరే అన్నారు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇప్పుడు మంత్రులైనవారు మార్కెట్ యార్డ్‌ల చుట్టూ తిరిగి టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే సంవత్సరం అధికారంలోకి వస్తుంది రూ.5000లు పత్తిని ఇస్తాదని చెప్పారు. ఆ మాటలన్నీ ఏమయ్యాయి. ఆ ప్రయత్నం కూడా లేదే. మీరు కాదు దాన్ని కేంద్ర ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనాలి. మీ మీద ఆరోపణలు చేయాలన్నది మా ఆలోచనకాదు. ఆ కేంద్రం మీద ఒత్తిడి చేయవలసిన ప్రయత్నం ఎందుకు చేయలేకపోతున్నారు. సిసిఐ ద్వారా కొనకపోతే పత్తిని కొనిపించే అవకాశం మీకు ఉన్నది. అవసరమైతే రూ.1000కోట్లు పెట్టండి. మీరు కొనండి. మీరు కొని తర్వాత మీరు అమ్మే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం చేయవచ్చు. గతంలో సంఘటనలు ఉన్నాయి. శ్రీ నారాచంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిర్చి రేటు పడిపోతే....... ఎందుకు నవ్వుతున్నారు. ఇప్పుడు మంత్రులు ఉన్నారు. అప్పుడు మంత్రులు లేరు. వాళ్లకు కూడా సిగ్గు అనిపివ్వాలి.

శ్రీ కె.చంద్రశేఖర రావు : దయాకర్ గారు, మీరు సబ్జెక్ట్ చెబుతున్నారు సంతోషం అట్లే చెప్పండి. సిగ్గుంటే గిగ్గుంటే ఇవన్నీ మాట్లాడడం మంచిది కాదు. అది అన్‌పార్లమెంటరీ పదం దయచేసి దాన్ని రికార్డు నుంచి తొలగించండి.

శ్రీ ఇ. దయాకర్ రావు : మీరు నవ్వకుండా, నన్ను హేళన చేయకుండా ఉంటే అన్‌పార్లమెంటరీని నేను విత్ డ్రా చేసుకుంటున్నాను. మీరు రెచ్చగొడితే నాకు అలాంటి మాటలు వస్తాయి. మీరు రెచ్చగొట్టకుండా ఉండండి.

ఆ రోజు మిర్చి రేటు పడిపోతే రూ.200 కోట్లు రాష్ట్రప్రభుత్వం రిలీజ్ చేసింది. ఇప్పుడు కూడా పత్తి రేటు పూర్తిగా పడిపోయింది. సిసిఐ వాళ్లను ఒత్తిడి చేయండి. వాళ్లకు అన్ని సౌకర్యాలు కల్పించి ఉన్న దాంట్లో పత్తి వచ్చే అవకాశం ఉన్నది. దాన్ని ఎట్లా కాపాడాలి? ఆ రైతులకు ధర ఎట్లా రావాలన్నది దయచేసి ఆలోచించమని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఖరీఫ్‌లో మీ పొరపాటు వల్ల ఆత్మహత్యలు జరిగాయన్నది నేను పదే పదే చెప్పడం కూడా నాకు న్యాయం అనిపిస్తున్నది. మళ్లీ రబీకి వచ్చాము. రబీకి వచ్చిన తర్వాత కరెంటు ఫుల్‌గా ఇస్తాము అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మేము చాలా సంతోషపడ్డాము. పంటలు వేసుకోవద్దని మొదలు చెబితే ఎవ్వరూ పంటలు వేసుకోలేదు. పంటలు వేసుకోకుండా ఉన్న కొద్ది రోజులకే మీకు ఫుల్ కరెంట్ ఇస్తామని చెప్పగా అప్పుడు రైతులు తలకాయలు పట్టుకున్నారు. మొదలే ముఖ్యమంత్రిగారు మీకు కరెంట్ లేదు. మీరు పంటలు వేసుకోవద్దంటే రైతులెవ్వరూ కూడా వేసుకోలేదు. తర్వాత మీరు కరెంట్ ఇచ్చారు. మీరు కరెంట్ ఇవ్వలేదని కాదు. అదే మొదలు రైతులను జాగ్రత్తగా పంటలు వేసుకోమంటే కొంత లాభం జరిగేది. ఈ నిర్లక్ష్యం కూడా మీరు ఎట్లా చేశారో ఒక సారి ఆలోచించండి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ముందు నుంచే వేరే రాష్ట్రం నుంచి కరెంటును కొనుక్కొచ్చారు. మీరు లేట్‌గా, ఎందుకు లేట్ అయిందో నాకు తెలియడం లేదు. లేట్‌గా పోయి కరెంట్ కొన్నారు. అప్పటివరకు అన్ని రాష్ట్రాలలో కరెంట్ దొరకలేదు మీకు. అదే ఈసారి అడ్వాన్స్‌గా కొన్నారు. గత ఏడాది కూడా అడ్వాన్స్‌గా మీరు కరెంట్ కొని ఉంటే అంత ఇబ్బంది రాకపోయేది. గత ఏడాది రైతుల ఆత్మహత్య విషయం మీ బాధ్యత కాదా అని ఒకసారి మీకు గుర్తు చేస్తున్నాను. ఈ సంవత్సరం అడ్వాన్స్‌గా కొన్నట్లు గత సంవత్సరం ఎందుకు కొనలేదు. ఆ పరిణామాలే ఈ రైతు ఆత్మహత్యలకు కారణమని మరొకసారి నేను గుర్తు చేస్తున్నాను. అదే రీతిగా నేను మంత్రులను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులను హేళన చేసే ప్రయత్నం చేయకండి. ఆత్మహత్యలను చేసుకున్న రైతులను ధైర్యం చెప్పే ప్రయత్నం మీరు చేయండి. మీరు ఒక్కసారి ఆలోచించండి. ఇదే అసెంబ్లీలో తెలంగాణా విద్యార్థులు చనిపోతూ ఉంటే కొంతమంది హేళన చేస్తే మనమందరం పోరాటం చేశాము. అది ఎవరనేది ప్రక్కకు పెట్టండి. ఆ రోజు కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత 1200 మంది తెలంగాణా కోసం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్లకు తీర్మానం కూడా చేశాము. 1200 మంది చనిపోయినట్లు మీరే కండువాలు వాళ్లకు వేశారు. ఆ శవాలను ఊరేగించి మీరు ఓట్లు సంపాధించుకున్నారు. నేను ఒక్కటే కోరేది నేను వాటి జోలికి పోకుండా ఇవాళ రైతు ఆత్మహత్యల విషయంలో 1400 అని తేడా ఎందుకు వస్తున్నది. దాన్ని కుదించే ప్రయత్నం మీరు ఎందుకు చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యల మీద మీరు మాట్లాడుతూ వారు రోగం వచ్చి చనిపోయారు అని అంటున్నారు. వారు రైతులు కారా ? రైతుల్లో ఏవరైనా బాగా డబ్బులున్న రైతులు ఉన్నారా? కావాలని పన్నులు ఎగ్గొట్టేటందుకు వ్యవసాయం చేసే వాళ్లు రైతులు కాదు. చిన్న రైతులందరూ ఎట్లా చనిపోయారని హేళన చేసే ప్రయత్నం చేయకుండా రైతులందరికి కూడా వర్తించేటట్లు దయచేసి చేయమని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

11.30 ఉ. రైతుల ఆత్మహత్యలు కాకుండా ఉండడానికి మనకు కొన్ని మార్గాలున్నాయి. రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం కొంత ముందుకు వచ్చింది. కాబట్టి, మొత్తం మాఫీ చేసే ప్రయత్నం చేయండి. బ్యాంకు రుణాలు సరైన రీతిలో మాఫీ కావడం లేదు. ఆంధ్రాలో యాభై శాతం చేశారు. రూ.1.5 లక్షలు రుణ మాఫీ చేస్తే, ఒకటేసారి రుణ మాఫీ చేయడం వల్ల చిన్న రైతులకు చాలా లాభం జరిగింది. ఆంధ్రా, తెలంగాణ అని కాదు. మనం తెలంగాణ గురించి మాట్లాడుతున్నాము. ఒకేసారి రుణమాఫీ చేస్తే రైతుల ఆత్మహత్యలు ఆగుతాయి. అది పెద్ద పరిష్కారం. ఎన్నికలకు ముందు రైతు రుణాలు మొత్తం మాఫీ చేస్తామని చెప్పాము. లక్ష రూపాయలని పెట్టాము. లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేయడానికి కూడా ఎన్ని నిబంధనలు! ఒకే దఫాలో లక్ష రూపాయలు రుణ మాఫీ చేయండి. రూ.17 వేల కోట్లు ఖర్చు పెడితే ఇదేమంత ఇబ్బంది కాదు. నిన్న మా రావుల చంద్రశేఖర్ రెడ్డిగారు లెక్కలు వేసి నాకు చూపించారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగారు హామీలు ఇచ్చినవి రూ.10 లక్షల కోట్లంట. వాటి జోలికి పోదలచుకోలేదు. దయచేసి రూ.17వేల కోట్లకు సంబంధించి రుణమాఫీ చేయండి. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.1 లక్ష వరకు రుణమాఫీ చేస్తామని క్లియర్‌గా చెప్పారు. గత అసెంబ్లీలో కూడా ముఖ్యమంత్రిగారు నన్ను హేళన చేశారు. ఇంగ్లీషులో వేరే వ్రాశాము, తెలుగులో వేరే వ్రాశామని చెప్పారు. ఇది మీరిచ్చిన పుస్తకమే. ఎల్‌టి లోన్ అని, క్రాప్ లోన్ అని, గోల్డ్ లోన్ అని వివరంగా తెలుప లేదు. రైతు తీసుకున్న రుణంలో, మొత్తం రూ.1లక్ష వరకు మాఫీ చేయడం జరుగుతుందని మ్యానిఫెస్టోలో పెట్టారు. ఈ రోజు దానికి నిబంధనలున్నాయని చెబుతున్నారు. అప్పుడు ఎలక్షన్ల ముందు కెసిఆర్‌గారి ప్రభుత్వం వస్తే మా రుణం అంతా మాఫీ అవుతుందని భావించి, వడ్డీ కట్టకుండా రైతు ఉంటే ఆ మిత్తీ పెరిగింది. ఆ మిత్తీ వసూలు చేస్తేనే కాని, కొత్త రుణాలు ఇవ్వడం లేదు. దయచేసి బ్యాంకర్లు మీటింగు పెట్టి మీరు రెవ్యూ చేస్తున్నారు. కానీ, బ్యాంకర్లు సహకరించడం లేదు. దయచేసి, మీరు ఆలోచించండి. తతిమా పద్దులు అన్నీ ఆపి, వేరే వాటిలో కొంత ఇబ్బంది అయినా ఫర్వాలేదు గానీ, ఒకటేసారి ఒక్కో రైతుకు రూ.1లక్షవరకు మాఫీ చేస్తామని మీరు బాజాప్తా చెప్పండి. మీరే చెప్పాలి కదా.

ఒకటే సారి రూ.17వేల కోట్లు మాఫీ చేయండి. అందులో దీర్ఘకాలిక రుణాలు రూ.4 వేల కోట్లు ఉంటాయి. క్రాప్ లోన్స్, ఎల్‌టి లోన్స్ డబుల్, డబుల్ తీసుకున్న వారు ఎక్కువ మంది రైతులుంటారు. స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న వాళ్లు తక్కువ మంది ఉంటారు. వారిని కూడా ఇందులో ఇంక్లూడ్ చేయండి. మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. దాని గురించి కూడా ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

అలాగే, మండల స్థాయిలో మార్కెటింగ్ గోదాములు ఏర్పాటు చేయడమన్నది చాలా మంచి స్కీము. మీరు కొన్ని మంచి పనులు చేస్తున్నారు. రైతులు పంట పండించిన తరువాత గోదాములలో తమ ఉత్పత్తులను పెట్టుకోవడానికి మంచి ఆలోచన చేశారు. ఇలాంటివి కొన్ని చేస్తున్నారు కానీ, అసలైనవి చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. మారటోరియం గురించి కూడా ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. గత ప్రభుత్వాలు చేశాయి. రైతుల ఆత్మహత్యలు విపరీతంగా జరుగుతున్నాయి. మూడు సంవత్సరాల వరకు ప్రయివేటు అప్పులు, బ్యాంకు అప్పులు ఏవరూ అడగవద్దని మారటోరియం విధించి, ఆ విధంగా ప్రభుత్వం నుండి జీఓ ఇస్తే రైతులకు ఊరట కలుగుతుంది. దాని గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

అదే విధంగా క్రాప్ ఇన్స్యూరెన్సు గురించి జీవన్ రెడ్డిగారు చాలా చక్కగా చెప్పారు. ఆ ఇన్స్యూరెన్సు విధానాన్ని మీరొకసారి రెవ్యూ చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వ్యవసాయానికి సెపరేట్ బడ్జెట్ పెట్టండి. చాలా మంచి లాభం జరుగుతుంది. మంచి చర్చ పెట్టండి. వ్యవసాయం మీద సెపరేట్ బడ్జెట్ పెట్టి, రైతాంగాన్ని ఆదుకుంటామని ప్రభుత్వం పిలుపు ఇస్తే, మా కోసం ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ పెడుతుందట, రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం భరోసా ఇస్తుందనే నమ్మకాన్ని ఈ సభ ద్వారా రైతులకు కల్పించవలసిన బాధ్యత మీ మీద ఉందని తెలియ చేస్తున్నాను.

సోయాబీన్స్‌ను ఎవరూ కొనడం లేదు. అది కొనే ఏర్పాటు చేయండి. ఎందుకంటే వాటికి సరైన మార్కెట్ ధర లేదు. మొదట వరి పంట పండి ఒడ్లు వస్తున్నాయి. ఐకెపి గ్రూప్‌ను ఇంకా మార్కెట్‌లోకి దించలేదు. ఐకెపిని మార్కెట్‌లోకి దించండి. ఒడ్లు రూ.1100కు అమ్ముతున్నారు. ఐకెపి వస్తే, రూ.1500కైనా కొంటే బాగుంటుంది. ఈ రోజు గిట్టుబాటు ధర రూ.1410 ఉంది, దాన్ని రూ.1450 చేస్తామంటున్నారు. రూ.1500లకు పెంచి, రాష్ట్రప్రభుత్వం అయినా కొంత డబ్బులు కేటాయించే ఏర్పాటు చేయండి. రైస్ మిల్లర్లు కొనడం లేదు. మార్కెటింగ్ మంత్రిగారికి, సివిల్ సప్లైస్ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా ఎఫ్‌సిఐ వాళ్లు కొనాల్సి ఉందంట. ఎఫ్‌సిఐ వారు రైస్ కొనేందుకు ముందుకు రావడం లేదు. రైస్ మిల్లర్లు వారి దగ్గర నుండి ఎఫ్‌సిఐ వాళ్లు కొంటే , రైస్ మిల్లర్లు రైతుల దగ్గర ఒడ్లు కొనే అవకాశం ఉంటుంది. దాని కోసం ఎక్కువ శాతం కొనే ఏర్పాటు

చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, మార్కెటింగ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మీరే ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ.1000 కోట్లు మార్కెటింగ్ ఫండ్ పెడతామని మ్యానిఫెస్టోలో చెప్పారు. ధరలు పడిపోతే ధరలు నియంత్రించడానికి ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనిచ్చే అవకాశం ఉన్నది. దాదాపు రూ.2వేల కోట్లు అయినా ఈ మార్కెటింగ్ ఫండ్‌కు కేటాయిస్తే బాగుంటుంది. అప్పుడే రైతులకు ధరలు నిర్ణయించడానికి ఒక ఫండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఉపాధి హామీ పథకం ఉంది. రాష్ట్రప్రభుత్వానికి దానిలో పరిధి తక్కువ ఉంటుంది. రాష్ట్రప్రభుత్వాల రికమండేషన్లపై కేంద్రం కొంత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. గత అసెంబ్లీలో కూడా ఈ విషయమై నేను సూచనలు చేశాను. రైతులకు సంబంధించి, రైతు కూలీల కోసం ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయండి. కూలి వాళ్ల కోసం మనం చెట్లను పీకుతున్నాము, కొట్టిన చెట్లను కొడుతున్నాము, ఉత్త రోడ్ల మీద పోసిన మట్టినే పోస్తున్నాము అని చెబితే, పోయిన సారి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించి కేంద్రానికి రిపోర్టు పంపించారు. దానిలో భూముల లెవెలింగ్, బావులు త్రవ్వడానికి, బండలు వేయడానికి, కూలీలను కొంత వరకు అనుసంధానం చేశారు. దానికంటే ఈ అసెంబ్లీ ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఉపాధి హామీ పథకంలో రైతు కూలీలను అనుసంధానం చేయండి. యాభై శాతం రైతులు కట్టుకుంటారు. రూ.150లు అయితే, రూ.75లు రైతు కట్టుకుంటాడు. మిగిలిన రూ.75లు ఉపాధి హామీ పథకానికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

స్పీకర్‌గారి నియోజకవర్గంలో ఎక్కువ ప్రత్తి పండుతుంది. ప్రత్తి ఏరడానికి క్వింటాల్ రూ.3వేలు ఉంది. పోయినసారి పత్తి ఏరడానికి రూ.1500 అయింది. క్వింటాల్‌కు రూ.3వేలు వస్తే, కూలీకి రూ.1500 చెల్లించవలసి వచ్చింది. కూలీలకే రూ.1500లతో పెట్టుబడి పెట్టాల్సి వస్తే, తన కష్టానికి తగ్గ ప్రతిఫలం రైతుకు ఎక్కడ నుండి వస్తుంది? దయచేసి, ఈ ప్రత్తి ఏరడానికయ్యే కూలీని ఉపాధిహామీ పథకం క్రింద చెల్లించేలా ఈ రాష్ట్రప్రభుత్వం ద్వారా రికమండేషన్ చేసి పంపించండి. అసెంబ్లీ ద్వారా కేంద్రానికి తీర్మానం చేసి పంపిస్తే ఇంకా బాగుంటుంది. కేంద్రంలో బిజెపి పార్టీ ఉంది. తెలుగుదేశం పార్టీతో అలయెన్స్ ఉన్నది. మేము కొట్లాడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. అదే విధంగా చెరకు రైతుల బకాయిలు కూడా మీ మెదక్ జిల్లాలోనే ఎక్కువగా ఉన్నాయి. ఆ బకాయిలు కూడా ఇప్పించే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**11.40 ఉ.** అదే విధంగా ధరల గురించి నేను పదే పదే మళ్లీ మీ దృష్టికి తీసుకొస్తున్నాను. పత్తి రేటు విషయంలో రైతు ఘోరమైన పరిస్థితి ఎదుర్కోబోతున్నాడు. నాకు వ్యాపారస్తులు, రైతులు చెబుతున్నారు. సీసీఐ వాళ్లు పత్తిని కొంటారో కొనరో నమ్మకం లేదు. సీసీఐ ఛైర్మన్‌ను హైదరాబాదుకు పిలిపించి, క్వింటాల్ పత్తిని అయిదు వేల రూపాయలకు కొనే విధంగా వారిని ఒప్పించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వరిధాన్యం, మొక్కజొన్న, పత్తి రైతుల గురించి ఆలోచించండి. ప్రతి మంత్రిని దయచేసి మార్కెట్ యార్డులకు పంపించండి. వరంగల్, కరీంనగర్, ఖమ్మం ఈ విధంగా అన్ని జిల్లాలకు మంత్రులున్నారు. వారు మార్కెట్‌యార్డులకు వెళ్లడం లేదు. ఒకటిన్నర సంవత్సరం నుండి ఎంఎల్‌ఏలు, మంత్రులు మార్కెట్ యార్డులకు వెళ్లడం లేదు. హరీష్ రావు గారూ, మీరు మంత్రి కాక ముందు వరంగల్ మార్కెట్‌కు వచ్చి ఏమి మాట్లాడారో ఒకసారి గుర్తుచేసుకోండి. క్వింటాల్ పత్తికి అయిదు వేల రూపాయల మద్దతు ధరను నేను ఇప్పిస్తానని, ఆనాడు మార్కెట్‌లో రైతులకు ఉపన్యాసం చెప్పారు. ఇప్పుడు కూడా మీరు మార్కెట్ యార్డులకు వెళ్తున్నారు, ఎప్పుడు మార్కెట్ యార్డుకు వెళ్తున్నారో ఆ వివరాలు కూడా చెబుతాను. మొత్తం సరుకు అయిపోయాకా, రైతులు లేనప్పుడు, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వెళ్తున్నారు. ఉదయం 9.00 గంటలకు వెళ్లండి, రైతులకు భరోసా ఇవ్వండి. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను ఆదుకోండి. ట్రాక్టరున్న రైతుకు, ఇల్లున్న రైతుకు, కారున్న రైతుకు పెన్షన్ కట్ చేస్తున్నారని ఇంతకు ముందు జీవన్ రెడ్డి గారు చెప్పారు. పది వేల రూపాయలు ముందు కడితే చాలు కారు ఇంటికి వచ్చేస్తుంది. తెలంగాణలో రైతులు అప్పు దొరకాలని ఇల్లు మంచిగా కట్టుకుంటాడు, కారు కొనుక్కుంటాడు, బట్టలు మంచిగా వేసుకుంటాడు. వారిని దయచేసి ధనవంతుల కింద పరిగణించవద్దు. ఎకరం భూమి ఉన్న రైతు కూడా షో పుటప్ చేస్తాడు. రైతుకు పెన్షన్ ఇచ్చే విధంగా చూడండి. భార్యకి ఇస్తే భర్తకు పెన్షన్ ఇవ్వకపోవడం, భర్తకు పెన్షన్ ఇస్తే భార్యకు ఇవ్వకపోవడం వంటి కార్యక్రమాలు చేయకండి. ఇద్దరూ ముసలివాళ్లైతే ఇద్దరికీ ఇవ్వండి. భర్త వదిలేసిన భార్య పిల్లలతో ఉంటుంది. భర్త చనిపోతేనే భార్యకు పెన్షన్ ఇస్తాము అనే నిబంధన పెట్టకండి. భర్త వదిలిపెట్టిన వాళ్లు చాలా మంది ఉన్నారు, అలాంటి వారికి పెన్షన్ ఇవ్వండి. ఒక కుటుంబంలో అయిదారు మంది పిల్లలుంటారు. ఒకడు కండక్టర్‌గానో, డ్రైవర్‌గానో పనిచేస్తూ భార్యా పిల్లలతో మరొక చోట ఉంటాడు. కొడుకు నౌకరీ చేస్తున్నాడు కదా నీకు పెన్షన్ కట్ చేస్తాను అని అనకండి. డ్రైవర్, కండక్టర్, అటెండర్ అని ఆలోచించకండి. రైతు కుటుంబానికి పెన్షన్

వచ్చే విధంగా చర్యలు తీసుకోండి. కులవృత్తులు చేసుకుంటున్న వారికి, చేతి వృత్తులు చేసుకుంటున్న వారికి, అరవై ఏళ్లు దాటితే పెన్షన్ ఇస్తున్నాము. మంచిదే. ఆ విధంగా రైతులకు పెన్షన్ ఇవ్వండి. యాభై సంవత్సరాలకే రైతు ముసలివాడైపోతున్నాడు. ఆ విధంగా పెన్షన్ ఇచ్చినట్లయితే రైతు ఆత్మహత్యలను నివారించడానికి అవకాశం ఉంటుంది. వారి ఆరోగ్యం విషయం గురించి ఒకసారి ఆలోచించాలి. గ్రామాలలో దోమలతో, పురుగు మందులతో వివిధ రకాలుగా రైతులు జబ్బున బారిన పడుతున్నారు. డెంగీ జ్వరాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చండి. ప్రతి రైతుకు డెంగీ జ్వరం వస్తుంది. డెంగీ జ్వరం వస్తే వైద్యానికి లక్షా, రెండు లక్షల రూపాయలు అవుతాయి. డెంగీ వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చలేదు. దానిని ఆరోగ్యశ్రీలో ఇంక్లూడ్ చేయమని కోరుతున్నాను. రైతులకు ఆరోగ్యశ్రీ కార్డులను ఇవ్వమని జీవన్‌రెడ్డి గారు సలహా ఇచ్చారు. రైతుల ఆత్మహత్యలు జరగకుండా, రైతులు, అప్పుల పాలు కాకుండా, వారిని కాపాడాలి. ప్రతి రైతు తమ పిల్లలను మంచి పాఠశాలల్లో చదివించాలని బంగారం అమ్మి స్కూళ్లలో చేర్పించి అప్పులపాలవుతున్నాడు. కౌలురైతులపై కూడా దృష్టిని పెట్టండి. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండడం లేదు. వారికి పట్టాదారు పాసుపుస్తకాలను ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుల గురించి పోరాటం చేసిన వారిని హేళన చేయకండి. రైతుల గురించి పోరాటం చేస్తున్న కాంగ్రెస్, బీజేపి, కమ్యూనిస్ట్ పార్టీల కార్యకర్తలను హేళన చేస్తున్నారు. మేము మా జీతంలో నుండి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు యాభై వేల రూపాయలను ఇచ్చాము. దాన్ని చూసి మీరు కూడా వారికి సహాయం చెయ్యాలని ముందుకు వచ్చారు, చాలా సంతోషం. మాద్వారానైనా మీలో మార్పు వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేదు, మంచి చేశారు అని రైతులు చెప్పుకున్నారు. మేము నల్గొండ జిల్లాకు వెళ్లినప్పుడు మాపై దాడి చేశారు. నేను ముఖ్యమంత్రి గారిని కూడా పోయినసారి అడిగాను. మా కార్లను ధ్వంసం చేశారు. నల్గొండలోని మా పార్టీ ఆఫీసును ధ్వంసం చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు యాభై వేల రూపాయలు ఇవ్వాలని, రైతు కుటుంబాలను పలకరించాలని అక్కడికి వెళ్తే మాపై దాడి చేశారు. ప్రెస్టేజికి వెళ్లి ప్రతిపక్ష పార్టీ సభ్యులను జైళ్లకు పంపించాలనే ప్రయత్నం చేయవద్దు. ఇది మన తెలంగాణ. తెలంగాణ వస్తే అందరూ బాగుపడతారనే ఆలోచనతో ఉన్నారు. ఇప్పటి నుండైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని నేను కోరుకుంటున్నాను. రైతులకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేయండి. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతు కుటుంబాల వద్దకు వెళ్తే ఏమవుతుంది? తెలంగాణ కోసం చనిపోతే ఆనాడు మీరు వారి వద్దకు వెళ్లి కండువా కప్పి వచ్చారు. ఆ విధంగా ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పలకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. స్వామినాథన్, జయతీ ఘోష్ కమిటీల రిపోర్టులను తెప్పించుకొని, వాటి సిఫార్సులను గమనించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎస్ఆర్ఎస్‌పి, ప్రాణహిత ప్రాజెక్టులున్నాయి. ప్రెస్టేజికి వెళ్లి వాటి డిజైన్లు మార్పు చేసే పద్ధతి బాగుండదని నేను మనవి చేస్తున్నాను. వ్యవసాయ క్షేత్రాలకు, ఫార్మ్ హౌసులకు సబ్సిడీ ఇచ్చే ప్రయత్నం చేయకండి. చిన్న రైతులకు సబ్సిడీ వచ్చే విధంగా చర్య తీసుకోండి. మీరు ఇజ్రాయిల్‌కి, చైనాకి ఎవరిని తీసుకెళ్లారు? చైనాలో రైతులు వ్యవసాయం బాగా చేస్తారు, అక్కడ మంచి రైతులున్నారు. చైనాకి సరైన రైతులను తీసుకెళ్లే ప్రయత్నం చేయండి.

**11.50 ఉ.** ఇజ్రాయిల్ పర్యటనకు వెళ్లే బదులు మన ముఖ్యమంత్రి గారి ఫాంహౌస్ చూద్దాం పదండి. ముఖ్యమంత్రి గారికి వ్యవసాయం అంటే చాలా ఇంట్రస్ట్ కాబట్టి వారి ఫాంహౌస్‌కు మా ఎమ్మెల్యేలందరినీ తీసుకెళ్లాలని కోరుతున్నాను. వారు ఎకరానికి కోటి రూపాయల ఆదాయం వచ్చే విధంగా అల్లం, పసుపు మొదలైన వాణిజ్య పంటలను పండిస్తున్నారని చెబుతున్నారు, చాలా సంతోషం. ముఖ్యమంత్రి గారు ఆదర్శ రైతు. కాబట్టి రాష్ట్రంలోని రైతులందరూ వారి మాదిరిగా పంటలు పండించుకునే విధంగా చూడండి. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కాకముందు వారు పండించే పంటలను గురించి విన్నప్పుడు వారి ప్రభుత్వం వస్తే రాష్ట్రంలోని రైతులందరూ ఎకరానికి కోటి రూపాయల పంటను దిగుబడి చేసుకోవచ్చని భావించారు. కానీ వారి ప్రభుత్వం వచ్చాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నాకు కూడా కొంత వ్యవసాయ భూమి ఉన్నది. నాకు ఎకరానికి కోటి రూపాయలు అవసరం లేదు కానీ కేవలం రూ.15 వేలు ఇచ్చినా సరే నా భూమిని మొత్తం లీజుకు ఇస్తాను. దయచేసి ముఖ్యమంత్రి గారు తమ ఫాంహౌస్‌లో అధిక పంటను పండించిన విధంగా రాష్ట్రంలోని రైతులకు అవగాహన కల్పించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

అగ్రికల్చర్ ఆఫీసర్లను గ్రామగ్రామానికి పంపించి రైతులను చైతన్యవంతులను చేయాలని కోరుతున్నాను. దీని ద్వారా రైతు ఆత్మహత్యలు తగ్గుతాయి. ఆ రకంగా ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఈ సభ నుంచి తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. 1400 మంది రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ఈ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి ధైర్యం కల్పించే ప్రయత్నం చేయాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశమిచ్చిన గౌరవ సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, ప్రతిపక్షాల విన్నపం మేరకు ఈసారి జరిగే శాసనసభ సమావేశాలలో ప్రధానంగా ఈ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రుతుపవనాల వైఫల్యాల మీద, రైతు ఆత్మ హత్యల మీద పూర్తి స్థాయి చర్చ జరగాలి, చర్చల సారాంశం ద్వారా కొత్తగా ఏర్పడిన మన తెలంగాణ రాష్ట్రంలో అందరినీ కలవరపరుస్తున్న రైతు ఆత్మహత్యల నివారణ కోసం చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలి. ఆ విధంగా రైతాంగానికి భరోసా కల్పించగల్గితే రాష్ట్రం బాగుపడుతుంది. దేశంలోనే రెండవ ధనిక రాష్ట్రంగా ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు దేశంలోనే ఎక్కడా లేని విధంగా జరుగుతున్నందున దేశం మొత్తం మనవైపు చూస్తున్నది. రైతు ఆత్మహత్యలు మనకు తలవంపులు తెస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం కూడా దీనిని తీవ్రంగా పరిగణించాలి. ప్రభుత్వం తీసుకోబోయే నివారణ చర్యలను స్పష్టం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్చకు అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మనం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు పూర్తిగా న్యాయం జరుగుతుంది, వ్యవసాయం బాగుపడుతుందని భావించాము. సమైక్య రాష్ట్రంలో, పరాయిపాలనలో సాగునీటి ప్రాజెక్టుల వల్ల రైతులకు మేలు జరగలేదు. తెలంగాణలో ప్రధానంగా బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకునే రైతులకు పూర్తిగా వరుణదేవుడు కరుణిస్తే గానీ పంటలు సాగులోకి వచ్చే పరిస్థితి లేదు. అందువల్ల మన తెలంగాణ రాష్ట్రం మనకు వచ్చి మన తెలంగాణ ప్రభుత్వం వస్తే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేసుకుంటాం, సాగునీరు, త్రాగునీరు కల్పిస్తామని చెప్పినప్పటికీ ఇప్పుడు ఆ దిశలో రుతుపవనాల వైఫల్యాలను కూడా అధిగమించడానికి ఏ మేరకు చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకోకపోవడం వల్లనే గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ కానివ్వండి రబీ సీజన్ కానివ్వండి, ఇప్పటి ఖరీఫ్ సీజన్‌లో కానీ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు ఎనలేని కష్టాలు పడుతూ వారు చేసిన అప్పులు తీర్చలేక, తెచ్చుకున్న అప్పులకు వడ్డీ కట్టలేక రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం వైపు నుంచి కూడా తగు చర్యలు తీసుకునేందుకు ఇటీవలే ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి సెప్టెంబరు, 19 తరువాత నుంచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతోబాటు లక్ష రూపాయల బాకీని తీర్చే విధానం అమలులోకి వస్తుందని ప్రకటించడం ఏ మాత్రం సమంజసం కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రైతులు కరవుతో అల్లాడిపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన చర్యలు కరవు బారిన పడిన రైతులకు ఉపశమనం కలిగించే విధంగా ఉండాలి తప్పితే దానికి సెప్టెంబర్,19 అనేది గీటురాయి కాకూడదు. 2014, జూన్,2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పర్చుకున్న తరువాత కరవు పరిస్థితులను అధిగమించలేక రైతులు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని కచ్చితంగా ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను 2014 జూన్,2వ తేదీ నుంచి వర్తింపజేసేందుకు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రిగారు చెప్పారు కాబట్టి దానిని తప్పనిసరిగా పరిగణలోకి తీసుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని మేం డిమాండ్ చేస్తున్నాము.

రాష్ట్రంలో గత సంవత్సరం, ఈ సంవత్సరం కరవుతో సాగు విస్తీర్ణం తగ్గిన విషయం మనకందరికీ తెలిసిందే. దాదాపు అన్ని జిల్లాలలో కూడా సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. మరీ ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో అవసరానికంటే యాభై శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో 43 శాతం సాగు విస్తీర్ణం తగ్గడం, ప్రధానమైన వరి పంట సాగు తగ్గడం, పత్తి, సోయా, చిక్కుడు వంటి పంటలు కూడా దాదాపుగా సగానికి పైగా సాగు విస్తీర్ణం తగ్గింది. జూలై, ఆగస్టు మాసాలలో వర్షాలు కురవని కారణంగా మొక్కజొన్న, పప్పుదినుసులు, వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయి.

గత సంవత్సరం కరవు ఉన్నప్పటికీ రాష్ట్రప్రభుత్వం సకాలంలో స్పందించి కరవు మండలాలను ప్రకటించి ఉంటే రైతుకు ఉపశమనం కలిగేది. కేంద్రం నుంచి మనకు వచ్చే విపత్తు నిధులు వారికి కూడా అందేవి. కరవు సహాయక చర్యల్లో కూడా కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలను రైతులు పొందలేకపోయిన విషయాన్ని మనం గమనించాలి. గతంలో ఈ విషయాన్ని ఇదే శాసనసభలో ప్రస్తావించినప్పుడు ముఖ్యమంత్రి గారు కరవు మండలాలను ప్రకటించడానికి నివేదికలు తయారు చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఈసారి కూడా సెప్టెంబర్,30ని ప్రాతిపదికగా తీసుకొని కరవు మండలాలను గుర్తించి నివేదికలు తయారు చేయిస్తామని చెప్పారు. నిజంగా కరవు మండలాలను ప్రకటించినట్లైతే రైతులకు రుణాలు చెల్లించడానికి వాయిదాలు లభించే అవకాశముండేది.

అదే విధంగా కూలీలకు కూడా ఉపాధి హామీ పనిదినాలు 100 రోజుల నుంచి 150 రోజులకు పెరిగే అవకాశముండేది. రైతులు కరవు కోరల్లో ఇరుక్కోవడమే కాకుండా గ్రామాలలోని ప్రజలు త్రాగునీరు

లేక ఇబ్బందులు పడుతున్నారు. పశుగ్రాసం కొరతతో పశువులను కబేళాలకు తరలిస్తున్నారు. కాబట్టి దీంట్లో ప్రభుత్వం తీసుకుంటున్న నివారణ చర్యలు ఏ మాత్రం ఆశాజనకంగా లేవు. రైతులు తెలిసో, తెలియకనో అప్పులు చేసి బోరుబావులు తవ్వించుకుంటే నీళ్లు పడక వాటి గురించి తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నీళ్లు పడనిచోట కూడా బోరుబావులు తవ్వించడం వల్ల వారికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వ పరిగణలోనికి తీసుకోవాల్సిన అవసరమున్నది.

**12.00 మ.** మనకు వాల్టా చట్టం ఉంది. ఆ చట్టం ప్రకారం బోరు బావులుకు ఎక్కడ అవకాశం ఉందో అక్కడే మాత్రమే వేసుకునే అవకాశం ఉంది. కానీ, ఎక్కడ పడితే అక్కడ బోరు బావులు వేయడం, దానిపై సరైన అవగాహన లేకపోవడం, మండల స్థాయిలో విధిగా తీసుకోవాల్సిన చర్యలు, తహశీల్దారులు విధిగా వాల్టా చట్టానికి అనుగుణంగా అనుమతి, భూగర్భ శాస్త్రవేత్తల నివేదికలు ఇస్తేనే గానీ బోరుబావులు వేయడానికి అనుమతి ఇవ్వడమనే అంశాలను పరిగణనలోకి తీసుకోకపోవడం ఎక్కడ పడితే అక్కడ బోర్లు త్రవ్వకం, త్రవ్విన చోట నీళ్లు రాకపోవడం వల్ల, అప్పులు పెరిగి చివరగా నిరాశ చెంది రైతులు ఆత్మహత్యలకు గురైవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉన్నది. కరువుతోబాటుగా, రుణ మాఫీ విషయంలో కూడా ఇంతకు ముందు స్పష్టంగా చెప్పినట్లుగా, ఎన్నికల ముందు ప్రజలకు ముఖ్యంగా రైతులకు భరోసా ఇచ్చిన విధంగా లక్ష రూపాయలను మొత్తం మాఫీ చేస్తామని చెప్పినప్పుడు మన రాష్ట్రం, మన ప్రభుత్వం వస్తే మన అప్పులన్నీ తీరిపోతాయని రైతులు భావించారు. రైతు రుణమాఫీకి 23వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయని భావిస్తే ప్రభుత్వం దానిని 17వేల కోట్లకు కుదించి లక్షరూపాయల లోపు ఉన్నరైతు రుణాలను మాఫీ చేస్తామని, ఆ రుణాలను వాయిదా పద్ధతిలో మాఫీ చేయడం వల్ల, మంత్రి గారుచెప్పిన దాని ప్రకారం రెండు వాయిదాల్లో రూ.8336కోట్ల రూపాయలను ఈపాటికే చెల్లించామని, దీని పర్యవసానం వల్ల రైతులకు మేలు జరిగిందా, ఆ రుణాలు వాయిదాల పద్ధతిలో ఇవ్వడం వల్ల బ్యాంకులు ఏమైనా కొత్తగా అప్పులు ఇవ్వగలిగాయా లేదా ఆ బాకీ ఉన్న రుణాల మీద వడ్డీ పరిస్థితి ఏమనే విషయాన్ని ప్రభుత్వం చెప్పలేకపోవడం ఆ రకంగా ఎంతమేరకు రుణాలు మాఫీ అయ్యాయో అంత మేరకే రుణాలు రావడం వల్ల మరియు రైతుకు పంట సాగుకు పెట్టుబడి పెరిగిపోవడం, ఇతరత్ర ఖర్చులు పెరుగుతున్నాయే కానీ, రైతులకు ఏమాత్రం ఉపశమనం ఇవ్వలేకపోతున్నాము. కావున, ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి మిగిలిన 50శాతం రుణాలను ఏకకాలంలో మాఫీ చేసినట్లైతే రైతుకు ఊరట కలుగుతుంది. ఆ విధంగా చేయడం వల్ల రైతులకు దోహదపడినట్లవుతుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఇంతకుముందు చెప్పినట్లుగా చెరుకు రైతుల బకాయిల విషయంలో నిజామాబాద్, మెదక్ రైతుల విషయాలను చాలా సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. కనీసమైన ఈ బాకీలను తీర్చలేకపోవడం వల్ల , వాళ్లు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా కనీసం ఈ సందర్భంగానైనా ఖచ్చితంగా ఆ రైతుల బాకీలు చెల్లించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందని ఆశిస్తున్నాము. కరువు, రుణమాఫీ, నకిలి విత్తనాలు, నకిలి ఎరువులు ఈ రోజు పరిపాటిగా మారిపోయాయి. కంపెనీలు గ్రామాల్లోకి వచ్చి నకిలి విత్తనాలను కొనేలా రైతులను ఉసిగొల్పుతున్నాయి. మెదక్ జిల్లా దౌలతాబాద్ మండలంలో తిమ్మక్కపల్లిలో హృదయ విదారకమైన సంఘటన ద్వార నకిలీ విత్తనాలను కొన్నరైతులు పంట పూర్తిగా రాకపోవడం వల్ల ఏవిధంగా నష్టపోయారనే విషయాన్ని మనం చూశాము. నకిలీ విత్తనాలతో మొక్క జొన్న పంట పూర్తిగా దెబ్బతిని, కనీసం పెట్టుబడి కూడా దక్కలేదు. ఆ రైతుకు నలుగురు ఆడబిడ్డలు ఉన్నారు. యాదగిరి, అమృత అనే రైతు కుటుంబం అగ్రికల్చర్ ఏ.డి, పోలీస్‌ల దృష్టికి తీసుకుపోయినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల చివరికి ఆ రైతు ఏ.డి కాళ్లను పట్టుకునే దృశ్యం మనందరి కళ్లకు నీళ్లు తెప్పించే హృదయవిధారక దృశ్యం. ఇందులో కొసమెరుపుగా ఆ ఏడి కూడా నకిలి విత్తనాలు అమ్మిన కంపెనీ యాజమాన్యం కారులో ఆయొక్క గ్రామానికి వచ్చిన ఉదంతాన్ని చూసినట్లైతే ప్రభుత్వం ఉదాసీనత, నకిలి విత్తనాల సరఫరా దారులపై చర్యలు తీసుకోకపోవడం వాళ్లు పేట్రేగిపోతున్నారు. నకిలి కంపెనీల వల్ల రైతులకు ఈవిధంగా నష్టం వాటిల్లినప్పటికి వారిపై చర్యలు తీసుకోకపోవడం వల్ల రైతులు నష్టపోయిన ఉదంతాన్ని మీ దృష్టికి కూడా తీసుకువస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రభుత్వం కూడా అలాంటి అధికారుల మీద కంపెనీల మీద, యాజమాన్యాల మీద చర్యలుతీసుకోకపోయినట్లైతే మిగతా వారికి కూడా అది ఊతం ఇచ్చే విధంగా ఉంటుంది. రైతులకు భరోసా కల్పించాలంటే ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడ్డ ప్రభుత్వం ఉపేక్షించదనే కార్యక్రమాన్ని తీసుకోకపోయినట్లైతే రైతులకు తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. రైతుల ఆత్మహత్య విషయంలో రైతు జేఏసీ గ్రామాల వారీగా స్పష్టంగా 1275 మంది రైతులు చనిపోయారనే నివేదిక ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం దానిని కుదించి ఏదో కొద్ది మంది మాత్రమే చనిపోయారని అంతమేరకు చనిపోలేదని చెప్పడం కూడా భావ్యం కాదు. సంఖ్యను

పెంచాలని ఉద్దేశం కాదు. రైతులనే వారు ఎవరు చనిపోయిన వారికి సహాయం చేసే విధంగా ప్రభుత్వం ఉండాలి .కానీ, ఆరోజు కూడా 1200 మంది అమరవీరులు చనిపోతే కేవలం 450 మందికి మాత్రమే పరిహారం చెల్లించి ఆదుకుంటామని చెప్పడం కూడా మంచి పద్ధతి కాదు. ప్రభుత్వం ఈ రోజు రైతుల విషయంలో ఉదారంగా ఉండాలి. వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడుతున్నప్పుడు స్పష్టమైన విధానాలు, వ్యవసాయ ప్రణాళిక, సీజన్‌కు ముందస్తుగా రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. కానీ, చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించడం ఏమాత్రం సబబు కాదు. వారు చెప్పిన విధంగా వరి, మొక్కజొన్నలకు క్వింటాల్‌కు రూ.200 చొప్పున, పత్తికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్‌ను ప్రకటించాలని మేము కూడా బిజేపి పార్టీ తరఫున భావిస్తున్నాము. వ్యవసాయం తరువాత చేనేత రంగం అతి పెద్దది. చేనేత రంగ కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు. సిరిసిల్ల ప్రాంతంలో చేనేత కార్మికులు రోజు వారిగా బలవన్మరణాలు చెందుతున్నారు. కాబట్టి రైతులకు వర్తింపచేసే ఎక్స్‌గ్రేషియానే కూడా వీరికి వర్తింపచేస్తే భాగుంటదనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రాజెక్టుల విషయానికివస్తే ప్రాజెక్టుల విషయంలో ప్రత్యేక చర్చ ఉన్నది. తుది దశలో ఉన్న ప్రాజెక్టులకు నిధుల కేటాయిస్తే, మహబూబ్‌నగర్ జిల్లాలో కేవలం రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తే 8 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. పెద్ద ప్రాజెక్టుల విషయంలో ఎవరికి కూడా మీమాంస ఏమీ లేదు. పెద్ద ప్రాజెక్టులతో బాటుగా తుదిదశలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని చర్యలు కూడా తీసుకోవాలని కోరుతున్నాను. వ్యవసాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకున్నదనే ప్రశ్నలు కూడా ఈ మధ్య కాలంలో ఉత్పన్నమవుతున్నాయి. రెండు, మూడు విషయాల ద్వారా మీ దృ ష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తాను. నరేంద్ర మోడి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ పేరును వ్యవసాయ సంక్షేమ శాఖగా మార్చడంతోబాటుగా దేశంలో ప్రతి చేనుకు నీరందించేందుకు గాను, నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా కృషి సంచా యోజన కార్యక్రమంలో భాగంగా రూ.50వేల కోట్ల రూపాయలతో ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. దాంట్లో మొదటి విడతగా ఈ సంవత్సరం రూ.5200 కోట్లను కేటాయించడం జరిగింది. దీనదయాళ్‌జీ గ్రామీణ జ్యోతి పథకం ద్వారా గ్రామాల్లో 24 x7 గంటల పాటు విద్యుత్ సరఫరా జరగాలనీ, విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇచ్చి అన్ని రాష్ట్రాలను కూడా దాంట్లో భాగస్వామ్యం చేసి కేంద్ర ప్రభుత్వం సహాయం అందుచేస్తున్న విషయాన్ని కూడా మనం గమనించాలి.

**12.10 మ.** భూసార పరీక్షలు నిర్వహించి ప్రతి కమతానికి మూడు సంవత్సరాల్లో సాయిల్ హెల్త్ కార్డ్ దేశ వ్యాప్తంగా అందరికీ వర్తింప చేయాలనే ఆశయంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తోంది. మనిషికి ఏ విధంగా హెల్త్‌కార్డులు కల్పిస్తున్నామో అదే విధంగా సాయిల్ కార్డులను పంపిణీ చేయనుంది. అదే విధంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే బాగుంటుంది, ఆ భూమి యొక్క సారం ఏ రకంగా ఉంది అనే పరీక్షలు చేసే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. రైతులకు రాష్ట్రీయ గోకుల మిషన్ ద్వారా ఇతర ఆదాయ మార్గాలు ఏర్పాటు చేయడానికి వైట్ రివల్యూషన్ పేరు మీద ఒక ప్రణాళిక సిద్ధం చేసి అమలు పరుస్తోంది. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకోడానికి గతంలో ఉన్నటువంటి పరిహారాన్ని 50శాతానికి పెంచింది. గతంలో 50శాతం పంట నష్టపోతేనే నష్ట పరిహారం చెల్లించేది. దానికి బదులుగా ప్రస్తుతం 33శాతం పంట నష్టపోయినా నష్ట పరిహారం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం మార్పు చేసింది.

తెలంగాణ రాష్ట్రానికి ఒక ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసి కూరగాయలు, పండ్ల పెంపకానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్న విషయం మనం దృష్టిలో పెట్టుకోవాలి. యూరియా కొరతను అధిగమించడానికి రామగుండంలో ఎఫ్.సి.ఐ. పునరుద్ధరణ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. రైతు ఆత్మహత్యల నివారణ మరియు రైతుల రక్షణకై పంటల బీమా, కుటుంబ సభ్యుల బీమా, జీవిత బీమా, ఆరోగ్య బీమా, పశుపక్ష్యాదుల బీమా, పంట యంత్రాల బీమా, కుటుంబ సభ్యుల చదువులు మరియు వైద్య బీమా ఇటువంటి పథకాలన్నీ సమగ్రంగా భారతీయ కృషి యోజన బీమా అనే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అంతే కాకుండా, దేశం మొత్తం మీద ఒకే అగ్రి మార్కెట్ చేసి రైతు తన ఉత్పత్తులను ధర ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ అమ్ముకునే సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

చక్కెర రైతుల బకాయిలను చెల్లించాలనే ఉద్దేశంతో చక్కెర మిల్లులకు ఆరు వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని ఋణాలను బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇప్పిస్తోంది. చక్కెర దిగుమతులపై 40శాతం కస్టమ్స్ డ్యూటీ పెంచి దేశీయ చక్కెర ధరలను పొందుతున్న అవకాశాన్ని చక్కెర రైతులు స్వీకరిస్తున్నారు. నకిలీ యూరియా సరఫరాను అరికట్టడానికి మరియు యూరియా కెమికల్ ఫ్యాక్టరీలకు తరలించకుండా రైతులకు మాత్రమే చెందాలని దాదాపు 80వేల కోట్ల రూపాయల సబ్సిడీని నివారించడానికి 'నిమ్ కోటెడ్ యూరియా' రైతులకు మాత్రమే దోహద

పడే విధంగా రైతులకు మేలు జరుగుతోంది. ప్రత్యేకంగా కిసాన్ ఛానల్‌ను ప్రారంభించి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతోబాటు ఆదర్శ రైతు మరియు అధిక దిగుబడిపై సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రాంతీయ భాషల్లో కూడా ఈ ప్రసారాన్ని అందిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం కూడా రైతులకు ఊరట కలిగించడానికి ఈ సభద్వారా స్పష్టమైన భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి. రైతు బకాయిలన్నీ ఏక కాలంలో చెల్లిస్తే సరే సరి లేకపోతే రైతులు కొత్త ఋణాలు పొందడానికి వీలుగా ప్రభుత్వం ఖాతాకు జమ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. బ్యాంకుల ద్వారా ఋణాలు రావడం లేదు కాబట్టి ప్రైవేటు సంస్థల ద్వారా, మైక్రో ఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్ ద్వారా అధిక శాతం వడ్డీలకు ఋణాలు తీసుకోవడం వలన మళ్లీ అప్పుల భారిన పడుతున్నారు. కాబట్టి, దయచేసి ప్రైవేటు సంస్థల వద్ద రైతులు తీసుకున్న అప్పులన్నీ బ్యాంకు ఋణాలుగా పరిగణించి కొత్త ఋణాలను తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయినటువంటి రైతులందరికీ, హెక్టారుకు కనీసం రూ.25,000 చొప్పున నష్టపరిహారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాము. ఎవరైతే రైతు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడ్డారో ఆ పిల్లల యొక్క భవిష్యత్తు దృష్ట్యా అనగా విద్య, వైద్యము లేదా వ్యవసాయము వంటి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడానికి మార్గాలు అన్వేషించాలి. ఆ దిశలో కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పూర్తిగా అప్పుల నుండి రైతులు ఋణ విముక్తులయ్యే విధంగా ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్ పొందే విధంగా చేస్తే గాని వారికి పూర్తి స్థాయిలో కొత్తగా ఋణాలు వచ్చే అవకాశం లేదు కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

రూరల్ ఇన్‌డెటార్ రిలీఫ్ యాక్ట్ 1977 సంవత్సరంలో కేంద్రం ద్వారా వచ్చిన చట్టాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1988సంవత్సరంలో తీసుకొచ్చింది. మన రాష్ట్రం కూడా ఆ చట్టాన్ని తీసుకొచ్చినట్లైతే తప్పకుండా కలెక్టర్లకు అధికారాలు వస్తాయి. ప్రైవేటు అప్పులన్నీ రీ–షెడ్యూల్ చేసుకోడానికి అవకాశం కలుగుతుందని భావిస్తున్నాను.

ఇంతకు ముందు చెప్పినట్లుగా నాసి రకం విత్తనాలు 2015 సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో వరంగల్ జిల్లాలో మరియు ఇతరత్రా జిల్లాల్లో కూడా పెద్ద ఎత్తున జరుగుతున్నాయి కాబట్టి, నకిలీ విత్తనాలను అరికట్టడానికి కఠినమైన చర్యలు, కఠోరమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవాలి. అటు యాజమాన్యాలకు కొమ్ము కాసే విధంగా గాని, కంపెనీలకు కొమ్ము కాసే విధంగా కాకుండా రైతులకు భరోసా కల్పించాలి. నకిలీ విత్తనాల వల్లనే భారీగా జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ విషయంలో ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు స్పష్టమైన ఆదేశాలిచ్చి నిధులు కల్పించి కరువు బాధిత రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సహాయం అందించే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

స్వామినాథన్ కమిటీ విషయం కూడా పదే పదే చర్చకు వస్తోంది. స్వామినాథన్ కమిషన్‌నే కాకుండా అంత కంటే భిన్నమైనటువంటి, రైతులకు మేలు చేసినటువంటి అదనపు సిఫారసులను అమలు చేయాలనే చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఉంది. స్వామినాథన్ కమిటీ 'ఎ గ్రేడ్' క్రాప్‌కు రూ.3,600 ఇవ్వాలని సిఫారసు చేస్తే ప్రభుత్వం రూ.1,500 ఇవ్వడం జరుగుతుంది. దానికి తోడు రాష్ట్రప్రభుత్వాలు కూడా జోడించినట్లైతే తప్పకుండా వారికి ఉపశమనం కలుగుతుంది. అదే విధంగా 'బి గ్రేడ్' క్రాప్‌కి కూడా రూ.3,064 ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేస్తే రూ.1400 ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనే విషయం ప్రభుత్వం యొక్క పరిశీలనలో ఉంది. కాబట్టి రైతు యొక్క సామాజిక భద్రతను దృష్టిలో పెట్టుకునే 'సోషల్ సెక్యూరిటీ స్కీమ్' క్రింద రూ.12 కట్టినట్లైతే ప్రమాద వశాత్తు రైతు మరణించినట్లైతే రూ.2లక్షలు వచ్చే విధంగా, రూ.330 కట్టినట్లైతే సహజంగా మరణించిన వారికి 'ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి' క్రింద రూ.2లక్షలు వచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ రకంగా రైతు కుటుంబాలకు, వ్యవసాయం మీద ఆధారపడ్డ కుటుంబాలకు కూడా 'సోషల్ సెక్యూరిటీ స్కీమ్' ద్వారా అనేక కార్యక్రమాలు కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. కాబట్టి, రాష్ట్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుని రైతులకు భరోసా కల్పించే దిశలో ఏవైతే పరిష్కారాలు మేము సూచించామో వాటిని తప్పకుండా ముఖ్యంగా ఋణాలకు సంబంధించిన విషయంలో 'one time settlement' చేసినట్లైతే రైతులకు పూర్తి భరోసా వస్తుంది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఎక్స్‌గ్రేషియాను జూన్ 2 నుండి వర్తింపచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అదే విధంగా కొత్త చట్టమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ యాక్ట్‌ను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా అమలు చేసినట్లైతే బాగుంటుంది. కొత్తగా ఏర్పడిన మన 29వ రాష్ట్రం అయినటువంటి తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు సంబంధించి రెండవ స్థానంలో ఉండడం మనకు ఏమాత్రం శోభనివ్వడం లేదు. మనందరిని ఇది కలవర పరుస్తుంది. మహిళా రైతుల ఆత్మహత్యల విషయంలో మొదటి స్థానంలో ఉన్నాము. రైతులు ఈరోజు చావడానికి భయపడడం లేదు. బ్రతకడానికి భయపడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏ రైతులైతే

హైదరాబాదుకు వచ్చి నింబయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటే ఆదిరెడ్డి అనే ఒక అబ్బాయి ఢిల్లీలో తెలంగాణ సాధన కోసం ఆత్మహత్య చేసుకుంటే మొత్తం దేశమంతా ఆకర్షించి పార్లమెంట్‌లో జాతీయ స్థాయిలో ప్రధాన అంశంగా మారిందో అది మనందరికి కనువిప్పు కావాల్సిన అవసరం ఉంది. నింబయ్య అనే రైతుల ఆత్మహత్యలు భవిష్యత్తులో జరగకుండా భరోసా ఇచ్చే రీతిలో నిందలు కాదు, ఆరోపణలు కాదు రైతులకు భరోసా ఇచ్చే కార్యక్రమాలు ఏవి తీసుకున్నా, ప్రభుత్వం ఆ దిశలో అడుగులు వేసినా మేము పూర్తిగా సమర్ధిస్తాము. ఆత్మహత్యల సంఖ్య తక్కువ చేసి చూపడం భావ్యం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆ దిశలో అడుగులు వేయాలని, ఆలోచించాలని కోరుతూ, ప్రధానంగా మేము ఏవైతే సూచించామో అన్నీ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకు పెరుగుతున్న పరిస్థితి మనం చూస్తూ ఉన్నాం. ఈ విషయమై చర్చించాలని 'బిఏసి'లో కూడా అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ విషయమై రైతులందరూ ఎదురు చూస్తూ ఉన్నారు. పూర్తి స్థాయి చర్చ జరిగి ప్రభుత్వం నుండి స్పష్టమైనటువంటి చర్యలు తీసుకునే విధంగా, రైతు ఆత్మహత్యలు నివారించే విధంగా ప్రభుత్వం నుండి కూడా సానుకూలంగా సమాధానం రావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నాను. మనకు స్వతంత్ర్యం వచ్చి 68సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశానికి వెన్నెముక అయినటువంటి రైతు కష్టాలు తీరే పరిస్థితి నేటికీ కనపడుట లేదు.

**12.20 మ.** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఏర్పడినటువంటి రాష్ట్రం. బంగారు తెలంగాణ లక్ష్య సాధనలో ముందుకు పోతున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వంలో రైతు ఆత్మహత్యలు కొనసాగుతుంటే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందనేది ఆలోచించుకోవాలని, రైతు ఆత్మహత్యలకు నివారణా మార్గాలను చూపి, బంగారు తెలంగాణవైపు పయనించాలని కోరుతున్నాను. రైతు ఆత్మహత్యలకు సంబంధించి 2013 జూలై నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు తెలంగాణ రాష్ట్రంలో 22 నెలల కాలంలో హైదరాబాదు మినహా తొమ్మిది జిల్లాల్లో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల సంఖ్య 1,037, ఇవి కాకి లెక్కలు కావు. ఈ సంఖ్య అధికారికంగా పోలీస్ విభాగం నుంచి సి.ఐ.డి. వారు ఇచ్చిన గణాంకాలు. వాస్తవంగా ఈ సంఖ్యను గమనిస్తే జె.ఏ.సి. సంఘాల్లో, రైతు సంఘాల్లో రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని వారు చెబుతున్నటువంటిది. ఈ గణాంకాల ప్రకారం ప్రతి నెల సగటున 47 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2013 జూలై నుంచి డిసెంబరు వరకు గణాంకాలు గమనిస్తే 290 మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి. 2014 జనవరి నుంచి డిసెంబరు వరకు 660 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, 2015 జనవరి నుంచి ఏప్రిల్‌వరకు 87 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనేది సి.ఐ.డి. గణాంకాలు తెలియచేస్తున్న వాస్తవ పరిస్థితి నివేదికలు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత 2014 జూన్ రెండు నుంచి ఈ ఏడాది జూలై వరకు హైదరాబాదు మినహా తెలంగాణలోని తొమ్మిది జిల్లాలను గమనిస్తే 409 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 127 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, అనుభవం కలిగిన వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పారు. చనిపోయినటువంటి 409 మంది రైతు కుటుంబాల్లో 141 కుంటుంబాలకు ఆర్థిక సహాయం అందించారని మంత్రిగారు వెల్లడించారు. మహిళారైతు ఆత్మహత్యల్లో తెలంగాణ రాష్ట్రం టాప్‌లో ఉన్నదనేది గౌరవసభ్యులందరూ తెలిపారు. జాతీయ నేర గణాంకాల సంస్థ ఎస్.బి.ఆర్.బి. లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న మహిళ రైతుల సంఖ్య 147. ఇందులో రుణ భారంతో 20.6శాతం మంది మహిళా రైతులు చనిపోగా, పంట నష్టం వల్ల 18.5శాతం మంది మహిళా రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని, కుటుంబ సమస్యలతో మిగిలిన వారు చనిపోయారని గణాంకాలు తెలియచేస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు కామన్‌గా పెరుగుతున్నాయి, కానీ తగ్గే విధంగా కనబడుట లేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఈ రోజు వరకు కేవలం 242 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గౌరవ డిప్యూటీసి.ఎమ్. కడియం శ్రీహరి గారు ఈ నెల 19 తేదీనాడు జరిగిన క్యాబినెట్ భేటీ తరువాత వెల్లడించారు. ఈ విషయాన్ని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ తెలియచేసిందన్నారు. ఆత్మహత్యలు చేసుకున్నటువంటిరైతుల్లో 176 కుటుంబాలకు పరిహారం చెల్లించారని తెలిపారు. రైతు ఆత్మహత్యలకు నష్ట పరిహారాన్ని ఆరు లక్షలకు పెంచింది. ఇందులో ఐదు లక్షలు పరిహారంగా, మిగిలిన లక్ష రుపాయలు రుణ మాఫీ క్రింద పరిగణిస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషం. వై.ఎస్.ఆర్. పార్టీ తరపు నుంచి కోరుతున్నదేమంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత నుంచి ఇప్పటి వరకు చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి మీ ప్రభుత్వం ఇస్తున్న పరిహారం ఏదైతే ఉందో అన్ని రైతు కుటుంబాలకు అందే విధంగా చర్యలు తేసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో 1300లకు

పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందే తప్పా, తగ్గనటువంటి పరిస్థితిని మనం పేపర్లలో, టి.వి.ల్లో, రైతు సంఘాల్లో మనం చూస్తున్నాము. "కర్షుడు చవుకు అనేక కారణాలు" అనే విధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతు ఆత్మహత్యలకు అనేక కారణాలున్నాయి. రోజు రోజుకి పెరుగుతున్నటువంటి ఇన్‌పుట్ ధరలు, గిట్టుబాటు కాని ధరలు రైతులను కృంగతీస్తున్నటువంటి పరిస్థితులు. నానాటికీ తగ్గుతున్నటువంటి సాగు నీటి సౌకర్యాలు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఆరు కాలం శ్రమించి పంటలు పండించినా కనీస గిట్టుబాటు ధర రాని పరిస్థితుల్లో ఇవాళ రైతులున్నారు. దళారుల చేతిలో రైతులు నలిగి, చితికి, ఆందోళనలు చెంది ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని గమనించాలని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం రైతుల ఆత్మహత్యల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలిసినటువంటి అవసరం ఉందని గుర్తు చేస్తున్నాను. రైతుల్లో ఆత్మ విశ్వాసం పెంచే విధంగా చర్యలు చేపట్టాలి, వారి కష్టాలను తీర్చడంలో చొరవ చూపుతూ, ప్రకటనలు చేసి వాటిని మర్చిపోకూడదు. రైతుల యొక్క పిల్లల్ని చక్కగా చదివించుకునే విధంగా సహకరించాలి, ప్రోత్సహించాలి. మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు పరచి రైతుల కుటుంబాలకు ఆహార భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులకు సంబంధించి బ్యాంకుల నుంచి విరివిగా రుణాలు ఇప్పించడంలో కానీ, రుణ మాఫీ చేయడంలో, బంగారు ఆభరణాలు తాకట్టు పెడితే వాటిని విడిపించే చర్యలు ప్రభుత్వంవైపు నుంచి ఆలోచించాలని, రుణాలను రీ షెడ్యూలు చేయాలని కోరుతున్నాను. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడుతుందనే విషయాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన, గుర్తించవల్సిన అవసరం ఉందని నేను గుర్తు చేస్తున్నాను. రైతులకు విశ్వాసం కలిగించే విషయంలో రైతు ఆత్మహత్యలను నిలువరించే విషయాల్లో, రైతులకు ధైర్యం చెప్పేటటువంటి విషయాల్లో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటనలు, స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉంటే బాగుండేది, కనుక ఈ విషయాలపై ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇన్‌పుట్ సబ్సిడీ పెంచే విషయంలో కాని, అవసరమైనటువంటి విత్తనాలు, ఎరువులు, భూమిని సాగుచేసుకునే విషయంలో రుణ సహాయం అందించడం కాని, ఏవి కూడా సక్రమంగా అందడం లేదని నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను. రుణ మాఫీ జరిగి ఉంటే ఇన్ని రైతు ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు. అధికారంలోకి వచ్చిన తరువాత రైతు రుణ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. గెలిచిన తరువాత ఎన్నో నిబంధనలు పెట్టి, విడతల వారిగా రుణ మాఫీ చేస్తామని చెప్పారు. కనుకనే రైతుల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది. మొదటి విడత రుణ మాఫీ 20శాతం చెల్లించారు. కానీ, ఆ రుణ మాఫీలో వడ్డీ భారం రైతులపై పడుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చూపుతున్నటువంటి లెక్కలను గమనిస్తే మొదటి విడత రుణ మాఫీ చాలా మంది రైతులకు అందలేదు. రుణ మాఫీ విషయంలో అనేక కారణాలున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గమనిస్తే 107 అనే ప్రత్యేక చట్టాలున్నాయి. భూ పట్టా ఒకరి పేరుపై, కాసుదారుడు ఒక రైతు ఉన్నందున పట్టాదారునికి రుణ మాఫీ పోతోంది. కాసు చేసుకునే రైతుకు అన్యాయం జరుగుతోంది. రైతు ఆత్మహత్యలకు ఇది కూడా ఒక ప్రధానమైన కారణం. కౌలు రైతులను ప్రత్యేకంగా గుర్తించాలి. పట్టా భూమా ఎవరిది, ప్రభుత్వ భూమా, అసైన్ భూమా అనేటటువంటి విషయాలను చూడకుండా, ఎవరు ఆ భూమిలో సాగు చేస్తున్నారో, సాగు రైతులను గుర్తించి ఆ రైతుకి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేకమైన గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే కౌలు కట్టలేక, రుణ మాఫీలు, ప్రైవేటుగా చేసిన అప్పుల వల్ల అనేక ఇబ్బందుల వల్ల, అతివృష్టి, అనావృష్టి వల్ల కౌలు రైతు పరిస్థితి దారుణంగా ఉంది. కనుక కౌలు రైతుకు గుర్తింపు కార్డును ఇచ్చి వారిని ప్రత్యేకంగా ఆదుకునే చర్యలు రాష్ట్రప్రభుత్వం నుంచి చేపట్టాలని నేను కోరుతున్నాను. రుణ మాఫీలకు సంబంధించి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో రెండు రాష్ట్రాలు కలిపి రూ.12వేలకోట్ల రుణ మాఫీ చేసిన విషయాన్ని మనం చూశాము.

**12.30 మ.** రైతులకు రుణమాఫీ చేయడమే కాకుండా ఆనాడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి హాయాంలో రుణం కట్టిన రైతులకు రూ.5000లు ఇచ్చి ఆ రైతులను ప్రోత్సహించిన పరిస్థితి కూడా ఆనాడు ఉండేది. అటువంటి కార్యక్రమాలు, అటువంటి చర్యలు ఇవాళ ఉన్నటువంటి తెలంగాణ ప్రభుత్వం కూడా తీసుకునే విధంగా ఆలోచన చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. అదే విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయం పద్మవ్యూహంలా మారినటువంటి పరిస్థితి ఉన్నది. దేశ జనాభాలో చూస్తే నేటికి దాదాపు 66శాతం మంది ఇంకా వ్యవసాయంపైన ఆధారపడిప్రజలకు ఆహారం అందించినటువంటి పరిస్థితిని మనము చూస్తూనే ఉన్నాము. పాలకుల నిర్లక్ష్యం వలన అయినా, ప్రతికూల పరిస్థితి వలన అయిన ఏదిఏమైనప్పటికి వ్యవసాయం, రైతులకు

ఒక పద్మవ్యూహంలా మారిందని నేను చెబుతున్నాను. అదే కాకుండా రైతులకు ఒక ప్రక్క కష్టాలు, అప్పుల ఊబి వంటి మొదలగు సమస్యలు ఎన్నో ఉన్నాయి. దేశంలో ప్రతి రైతు ఆత్మహత్య వెనుక అప్పులే ప్రధాన కారణమని లెక్కలు చెబుతున్నాయి. ఈ విషయంలో కూడా మనం ఆలోచన చెయ్యాలి. ప్రస్తుతం సాగునీటి వసతి తగ్గింది. ప్రకృతి వైపరీత్యాలు, పెరిగినటువంటి ఇన్‌పుట్ ధరలు, తగ్గిన ఉత్పత్తి ధరలు ఇవన్నీ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి ముఖ్యకారణాలని నేను చెబుతున్నాను. రైతులను ఈ సుడిగుండంలో నుంచి బయటకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం ఆలోచన చర్యలు చేపట్టాలనీ నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా జాతీయ నేర గణాంకాల సంస్థ (NCRB) విడుదల చేసిన లెక్కల ప్రకారం చూస్తే 1995 నుంచి 2014 వరకు దేశవ్యాప్తంగా 3,8,826 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో మహిళా రైతులు కూడా ఎక్కువగా ఉన్నారు.

రెండవ అంశం వర్షాభావ పరిస్థితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2014-2015 సంవత్సరంలో తీవ్రమైనటువంటి వర్షాభావ పరిస్థితులు, మరోవైపు కరువుతో కళ్ల ముందు ఎండుతున్నటువంటి పైర్లను చూడలేక రైతులు ఆత్మహత్మలు చేసుకున్నటువంటి పరిస్థితిని మనము చూస్తూ ఉన్నాము. తెలంగాణ రాష్ట్రంలో రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో మహబూబ్ నగర్ జిల్లాతో సహా మిగతా ఏ జిల్లాలో కూడా సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. రాష్ట్రంలో సరాసరి 700మి.మీ. సాధారణ వర్షపాతం నమోదు కావలసి ఉండగా, కేవలం 498.1మి.మీ వర్షపాతం నమోదయ్యిందని గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం రాష్ట్రంలో 464 మండలాలను చూస్తే 339 మండలాలలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. 2015-16 సంవత్సరం చూసినట్లయితే ఈ ఏడాది కూడా రాష్ట్రంలో అత్యంత ఘోరమైన పరిస్థితి నెలకొని ఉన్నది. వర్షాలు లేక పంటలు ఎండిపోతూ ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 546.3 మి.మీ వర్షపాతం నమోదు కావలసి ఉండగా 425.6 మి.మీ వర్షం పడినటువంటి పరిస్థితులు ఉన్నాయి. అంటే 22శాతం లోటు కనిపిస్తున్నది. దీనితో రాష్ట్రంలో 263 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు తలేత్తుతున్నాయన్న విషయం మనకు అర్థమవుతున్నది. ఖరీఫ్‌లో సాధారణంగా 1.03 కోట్ల ఎకరాల్లో పంటలు సాగుచేయాల్సి ఉంటే ఈ సీజన్‌లో 74.2 లక్షల ఎకరాల్లో మాత్రం వర్షపాతం నమోదైన పరిస్థితి ఏర్పడింది. వీటిల్లో కూడా పంటలు సగానికి సగం ఎండిపోతున్నాయి. 40.4 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తే సుమారు 23లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. వరి సాధారణ విస్తీర్ణం 26.47 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు కేవలం 5.42 లక్షల ఎకరాలు అంటే 21శాతం ఎకరాల్లో వరి నాట్లు ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇవాళ వర్షాభావ పరిస్థితుల వల్ల గ్రామాలలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా తలెత్తింది. పశువులకు మేత లేదు. పశువులు ఇవాళ కబేళాలకు తరలిపోతున్నాయి. పనులు లేక వ్యవసాయ కూలీలు, వ్యవసాయ రైతులు వలస వెళ్లినటువంటి పరిస్థితిని మనం మన తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నాము. ఏదిఏమైనప్పటికి నేడు ఉన్నటువంటి కరువు పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు పైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కరువు తీవ్రతకు, వర్షాభావ పరిస్థితికి సంబంధించి రెండుసార్లు తెలంగాణ ప్రభుత్వానికి లేఖ వ్రాసామని కేంద్రప్రభుత్వం నుంచి కేంద్రవ్యవసాయశాఖా సహాయమంత్రిగా ఉన్నటువంటి మోహన్‌బాయ్ కుందార్య చెప్పారు. కేంద్రప్రభుత్వం పంపించిన లేఖ గురించి తెలంగాణ ప్రభుత్వం ఏ విధమైన నివేదిక ఇచ్చిందో దాని గురించి కూడా వివరణ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. పంటల బీమాకు సంబంధించిన విషయాలు చూసినట్లయితే వాటిలో చాలా లోటుపాట్లు ఉన్నాయి. సభలో సభ్యులు వీటి గురించి మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. వరిలో గ్రామం యూనిట్‌గా కాకుండా రైతు కమతం యూనిట్‌గా వారికి బీమా ఉండాలనీ ప్రభుత్వం కూడా తీర్మానించింది. దానిని అమలు చేసి ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులకు ప్రభుత్వంపైన ఒక అపనమ్మకం ఏర్పడినది. బీమా చెల్లిస్తే డబ్బు తిరిగి రాదని రైతులు అనుకోంటున్నారు. అందుకోసం రైతులు బీమా చేయడానికి కూడా ముందుకు రాకుండా పోతున్నారు. తెలంగాణలో ప్రత్యేకంగా ఏజన్సీ మండలాలో చిన్న మరియు సన్నకారు రైతులు వర్షాధార పంటలను సాగు చేస్తారు. పంటల బీమా పథకం యొక్క ప్రీమియంను చెల్లించే పరిస్థితులలో వీరు లేరు. దీనికి సంబంధించి బ్యాంకులలో పంటలకు రుణాలు తీసుకున్న వారికి పంటల బీమా ప్రీమియంను బ్యాంకులు సేకరించి బీమా కంపెనీలకు చెల్లించవచ్చు. కానీ, ఆ చెల్లింపుల వివరాలు కానీ, పంటల వారీగా బ్యాంకులలో అందుబాటులో పెట్టనటువంటి పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. ఈ విషయంపై పారదర్శకత చేయవలసినటువంటి అవసరం రాష్ట్రప్రభుత్వానికి ఉన్నది. వ్యవసాయ పంటల బీమాలో చూసినప్పుడు రుణం తీసుకున్న రైతులు చెల్లించే ప్రీమియంను ప్రస్తుతం 50శాతం ద్వారా రాయితీని చెల్లిస్తున్నది.

**12.40 మ.** కాని ఈ సబ్సిడీని 75 శాతం వరకు పెంచే ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంటల బీమా పూర్తిగా అమలు జరగాలంటే పంటల బీమా పథకానికి సంబంధించి

విధి విధానాలలో మార్పులు తీసుకువచ్చి, రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా రైతులకు నమ్మకం కలిగేలా పంటల భీమా పథకాన్ని సవరించాలని కోరుతున్నాను. పంటల బీమా పథకానికి సంబంధించి ఆ విధంగా కార్యాచరణ చేపట్టాలి.

తెలంగాణ రాష్ట్రంలో ఎరువులు నిల్వ చేయడానికి గోదాములు లేవు, మార్కెట్ యార్డ్స్ కూడా చాలా ప్రాంతాలలో లేవు. కొన్ని చోట్ల ఉన్న మార్కెట్ యార్డ్స్‌ను కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. గోడౌన్స్ లేని పరిస్థితి ఉంది. ఈ విషయాలన్నిటి మీద ప్రభుత్వం నివేదికలు తెప్పించుకొని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

భూసార పరీక్షా కేంద్రాలు తెలంగాణ రాష్ట్రంలో పరిమితంగా ఉన్నాయి. భూసార పరీక్షా కేంద్రాలు చాలా అవసరం . వాటికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో నాలుగు భూసార పరీక్షా కేంద్రాలే ఉన్నాయి. అవి ఖమ్మం, కొత్తగూడెం, సత్తుపల్లి, భద్రాచలంలో మాత్రమే ఉన్నాయి. సత్తుపల్లి, భద్రాచలంలో ఉన్న భూసార పరీక్షా కేంద్రాలు పని చేయడం లేదు. కనీసం నియోజక వర్గానికి ఒక భూసార పరీక్షా కేంద్రాన్ని పెట్టండి. ఏప్రిల్‌లో భూసారానికి సంబంధించి ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తమై శ్యాంపిల్సును పంపిస్తే ఈ రోజు వరకు కూడా నివేదికలు రాలేదు. ఖరీఫ్ సీజన్ అయిపోతోంది, రబీ సీజన్ మొదలవ్వబోతుంది. ఆ నివేదికలు త్వరగా ఇవ్వాలంటే అక్కడ సరిపోను స్టాఫ్‌ను నియమించాలని కోరుతున్నాను. ఆయా ప్రదేశాలలో సరిపోను ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయాలి. ప్రతి ఒక్క నియోజక వర్గానికి భూసార పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అంతేకాకుండా విత్తన గ్రామీణాభివృద్ధి పథకం గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి. గ్రామంలోనే విత్తనం ఉత్పత్తి అవడం వల్ల రైతులు ఆ విత్తనం కొనడానికి ఇష్టపడడం లేదు. రైతులు ముఖ్యంగా ప్యాకింగ్ చేసి ట్యాగ్స్ ఉన్న వాటిని కొనడానికి మాత్రమే ముందుకు వస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించి వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో గ్రామంలో విత్తన ఉత్పత్తి పథకం ద్వారా పండించిన విత్తనాలను తెలంగాణ సీడ్స్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలను సరఫరా చేస్తే అది రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రభుత్వాన్ని గుర్తు చేస్తున్నాను.

పొలం బడికి సంబంధించి కార్యక్రమం ఉంది. ఇది చాలా మంచి ఉద్దేశ్యము. రసాయనిక ఎరువులు తగ్గించడం, పురుగు మందుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులతో పంట దిగుబడి పెంచుకోవడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యము. కాని స్టాఫ్ కొరత ఉండడం వల్ల లక్ష్యం నెరవేరడం లేదు. దీనిని పకడ్బందీగా అమలు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. వ్యవసాయ పనిముట్లు యాంత్రీకరణ పథకం చూస్తే ఈ రోజు కొన్ని పరిమితమైన కంపెనీలు కొన్ని రకాల ఫోర్ వీలర్స్‌ను మాత్రమే అందుబాటులోకి తెస్తున్నాయి. వాటి వల్ల డీజిల్ వినియోగం ఎక్కువై, మైలేజ్ తగ్గుతుంది. మెయింటెనెన్స్ ఖరీదు, స్పేర్ పార్ట్స్ ఖరీదు ఎక్కువగా ఉండడం వల్ల రైతులను వాటిని వాడడానికి ఇష్టపడడం లేదు. కాబట్టి రైతులు ఎక్కువగా ఇష్టపడే టు వీలర్ డ్రైవ్ ట్రాక్టర్సును ఇష్టపడుతున్నారు. అటువంటి అన్ని కంపెనీల ట్రాక్టర్సును ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత తెలంగాణ రాష్ట్రంలో 2014లో ఆగస్టు చివరి వారంలో గోదావరి వరదల వల్ల పంట నష్టం జరిగితే ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదు. 2015లో తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు వచ్చాయి. పత్తి, మిర్చి రైతులు చేతికి వచ్చిన పంట అకాల వర్షాల వల్ల నష్టపోతే ఆ నివేదికలు కూడా రాష్ట్రప్రభుత్వానికి పంపిస్తే, ఇంత వరకు వాటికి నష్టపరిహారం అందలేదు. దాని గురించి ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించ లేదు. గత ప్రభుత్వాల పాలనలో కూడా ఆత్మహత్యలు జరిగాయి, ఈ రోజు కూడా జరుగుతున్నాయి. గతంలో జరిగాయని ఆరోపణలు, ప్రత్యారోపణలకు పోకుండా శాసనసభ సమావేశాలలో ఈ రోజు జరుగుతున్న చర్చపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు చేసి, రైతాంగానికి మేలు చేసే విధంగా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్వామినాథన్ కమీషన్ కమిటీ సిఫారసులు, జయంతీ ఘోష్ కమిటీలోని సిఫారసులే కాక, వాటికి ఇంకొన్ని సిఫారసులు జోడించి ఆ సిఫారసులు అమలయ్యే విధంగా, రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అతివృష్టి, అనావృష్టి వచ్చినా, పంటలు ఎండిపోయినా, పంటలు కొట్టుకు పోయినా రైతుకు అన్ని విధాల మేలు జరగాలని ఆ సిఫారసులు చెబుతున్నాయి. ఆ కమిటీ సిఫారసులను అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఆత్మహత్యల పరంపరను నివారించడం కోసం రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, అఖిల పక్షసమావేశం ఏర్పాటు చేసి, రైతుల ఆత్మహత్యల పైన, కరువు పైన, రుణమాఫీ పైన సమీక్షచేసి భవిష్యత్తులో రైతుకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. రైతుల ఆత్మహత్యలు ఆగే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

12.45 మ. SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, before I start I would like to start with saying that as per the budget estimates and the budget presented by the first Telangana Government, the Telangana state is supposed to be the 2nd richest state. When I say this, it means after Gujarat, it is the State of Telangana which is the richest. In the Budget Speech, I have heard the Hon'ble Finance Minister saying that after Gujarat, Telangana state is a surplus state. At the same time, the State is also the youngest state I would say only 15 month's old State but, unfortunately with more than 1400 suicides. If I am wrong I may be corrected. Many reports suggested that again the State of Telangana stands 2nd in recording the highest number of farmers' suicides. When I speak this here, I would like to come on record and say that my heartfelt condolences are there with the families of the farmers who have committed suicides. I have been elected for the 4th time in the Legislative Assembly. Every year it has become a practice for the legislators and the politicians to have discussion on farmers' suicide but we fail to stop the farmers' suicides. The questions which arise are, who is responsible for this? What are the reasons for the suicides? How can we stop the suicides? Rather than criticizing each other, it is the duty of all the political party leaders to come together, sit together, put their minds together, put their hearts together and find a solution to stop the farmers' suicides.

When we read the stories of the farmers families and the farmers who have committed suicides, we feel very sad. If I have to go through all the details and the stories of the farmers, I am sure

اس ایوان میں اگر کسی کے دل میں ذرہ برابر بھی ہمدردی ہے تو اس کی آنکھیں رونے پر مجبور ہو جائیں گی اور اس کا دل روئے گا اور افسوس کرے گا اور اس بات کو مانے گا کہ ہاں ہم سارے سیاست داں ناکام ہو چکے ہیں ان کسانوں کو خودکشی کرنے سے روکنے کے لئے۔

We have to accept this. When we see the National Sample Survey Organization report i.e., NSSO report, overall 89% of all farm house holds in Telangana are indebted compared to 52% of the country. Again we say we are the second richest state. This is the report which says that " with an average debt of Rs.93,500 compared to Rs.47,000 of all India." This is there. The Debt situation of the farm house hold in Telangana is the second worst in country next to Andhra Pradesh where 93% of farm house holds are indebted. I am really surprised and shocked when the Hon'ble Agricultural Minister who we all know, gives very lengthy speeches, has read just 2 pages. Is this the seriousness of the Government towards the farmers? Is this what we are doing to the farmers? At least we should have some words. The Hon'ble Minister in his Statement at paragraph No.4 stated that "further analysis of district-wise rainfall data indicated that Adilabad, Khammam and Warangal (except Jangaon Revenue Division) had normal rainfall and crop condition is satisfactory." . That means in Adilabad, Warangal and Khammam, we have had normal rainfall and if that was the case, there should be no farmers' suicides. When I see the Statement, the entire blame is on the rain Gods.

پانی کم ہوا، بارش کم ہوئی، بادل نہیں آئے۔ ٹھیک ہے اس کے بعد اپنے Statement میں خود منسٹر صاحب کہہ رہے ہیں کہ عادل آباد، کھمم اور ورنگل میں normal rainfall ہوئی ہے اور crop condition satisfactory ہے۔ اگر crop condition satisfactory ہے، normal rainfall ہے تو عادل آباد میں میرا سوال ہے۔۔۔

Registered suicides in Adilabad are 70.

پھر normal rainfal، اور اس کے بعد میں crop condition satisfactory.

then why are these farmers committing suicides in Adilabad is my question. In Khammam again the same thing i.e., normal rainfall and satisfactory condition of crop. Sir, in Khammam the registered suicides are 30. The Committee which was constituted says it is 28. In Warangal also, the same Statement has been given i.e., normal rainfall and crop condition is satisfactory and the registered suicides are 108. Government conducted enquiry and said 96 farmers have committed suicides. Actual find-outs are 51. Government is going to give compensation to 51. So your statement says rain Gods are responsible and it also says that in 3 districts there is normal rainfall but, the question is, in spite of normal rainfall and satisfactory crops conditions, why are the farmers committing suicides? what is the reason for this? We have got to know this. I was just going through the details. In that it is mentioned that in Agricultural department, there are 128 Agricultural Officers posts. JDA posts are vacant. Except in one district in the remaining 8 districts the in- charge are acting as JDAs. There are 100 and above AO and ADO level Officers working in Hyderabad and remaining districts on deputation. My question is,

why are they working in Hyderabad? What action is the Government taking against those people? Can't we send them back to help the farmers? Hon'ble Minister saab had given a statement asking them to go back. You just made a request to go back. You need to give strict instructions and see that they go back and report to the duties which they have been assigned. Implementation is not there. Sir, 17 Agriculture Officers from Nizamabad are working at Hyderabad Agricultural Commissionerate. Like this, from Adilabad 2 officers , Khammam, 2, Mahabubnagar 4, Medak 1 officer is working on deputation. This is the real pathetic state. At the same time, before going further ahead, I would like to read the figures. Please do not take me wrong. I want to give the details Sir. In KTR saab's constituency i.e., Siricilla, the number of farmers who committed suicide is 18, in Eatala Rajender saab's Constituency, the number of farmers who committed suicide is 15, in Laxma Reddy saab's Constituency the number of farmers who committed suicide is 15, in Chandulalal Minister saab's Constituency, the number of farmers who committed suicide is 12, in Harish Rao saab's Constituency the number of farmers who committed suicide is 11, in Pocharam Srinivas Reddy saab's Constituency the number of farmers who committed suicide is 10, in Mahender Reddy saab's Constituency, the number of farmers who committed suicide is 10, in Jogu Ramanna saab's Constituency, the number of farmers who committed suicide is 10, in Jupalli Krishna Rao saab's constituency, the number of farmers who committed suicide is 10, in Indrakaran Reddy saab's constituency, the number of farmer who committed suicide is 8, in Jagdeeshwar Reddy saab's constituency, the number of farmers who committed suicide is 4. So many farmers are committing suicides. Why are they committing suicides? I remember the photograph of our Hon'ble Chief Minister looking very smart as a farmer with a lovely and beautiful hat. What I want and what I dream, is in the next five years, I want to see all the Telangana farmers not committing suicide but looking as smart as our Hon'ble Chief Minister wearing the same type of hats and making the same amount of money what our Hon'ble Chief Minister is making on farming sector. This should be our ambition. I also have the pictures. The Hon'ble Minster saab is blaming the rain Gods.

12.55 మ. I would not like to go into the profits of what the Hon'ble Chief Minister is making in his Farm, but I would like to go on only greenery which he is having. The greenery of the Hon'ble Chief Minister's Farm is very good. It has a lush green.

بہت اچھا بول رہا ہوں صاحب۔ لیکن بازو کی زمین مری اور سوکھی ہوئی کیوں ہے؟ کیا وہاں پر بادل نہیں برس رہے ہیں آپ کے Statement کے حساب سے؟ پھر یہاں بادل کیسے برس رہے ہیں؟ جو بادل یہاں برس رہے ہیں ویسے ہی بادل ساری ریاست میں برسانے ہم بھی چاہتے ہیں ویسے ہی بادل برسائے۔

The situation is very bad. I am not a Farmer. I was born and brought up in Hyderabad, but I know the pain and suffering of Farmers. What are we the Political Parties doing? What are we the Leaders doing about these Farmers? Every year we come here, we stand here and have an agitation. We simply stop the Proceedings of the House demanding some Debate and the Debate happens and after the Debate happens we would go with smiling back to home. It should not happen now. Today we want some results. Today we want these Farmers' suicides to be stopped and measures should be taken by the Government. It is the responsibility of the Government to see that Farmers do not commit suicide.

What is happening Sir? It is a very pathetic state. Farmers are crying. We will not be able to listen their stories. I would like to know from the Hon'ble Chief Minister Sri KCR. He will have to clarify on the decision of the Cabinet which announced ex gratia for families of Farmers who have committed suicide. After briefing the Media on 19th September, 2015, the Hon'ble Deputy Chief Minister Sri Kadiam Srihari announced that the Cabinet decided to enhance ex gratia to a total of Rs.6.00 lakhs per family from Rs.1.5 lakhs earlier and that the decision would be implemented prospectively from the date of 19th September, 2015. I have got a copy of the GO - GO.Ms.No.170 dated 22nd September, 2015 which says that the enhanced compensation would be given from 19th September, 2015. Now in the Statement of Hon'ble Minister – Sri Srinivas Reddy it has been stated that the Government is proposing to grant ex gratia to all the suicide deaths approved by the Committee since 2nd June, 2015. I would like to know what had prevented the Government to enhance ex gratia of Rs.6.00 lakhs with retrospective effect when the Cabinet discussed the issue and took the decision. Apparently the Government has the second thought on the decision of implementation to enhance with retrospective effect in view of Assembly Session. I really do not understand this logic.

G.O. کیا کہہ رہا ہے؟ اور پھر یہ Statement کیا کہہ رہا ہے؟ پھر یہ کہ آج کے اخبارات میں میں دیکھتا ہوں صاحب---

I have the News Paper Cutting of Telugu Paper. Hon'ble Deputy Chief Minister Sri Kadiam Srihari and other Hon'ble Ministers are giving away Cheques of Rs.1.5 lakh only. Why only Rs.1.5 lakh is the question?

آپ سارے چھ لاکھ دے دینا تھا۔ تو وہ کب سے دے رہے ہیں، وہ بتایئے۔ وہ بھی صحیح، صاف اور واضح طور پر سامنے نہیں آتا۔

This is the reason why the Farmers are committing suicide. There are many reasons for it. I hope the Hon'ble Minister would give details when he raises to give reply.

It has been reported that 22.5 per cent of the suicides are due to bankruptcy and 87.5 per cent due to crop failure. I have the List of Farmers who had committed suicide in Adilabad, Khammam, and Warangal. The Hon'ble Minister says that rainfall was normal and crop was satisfactory in those Districts and while the Committee constituted by the Government says that the Farmers had committed suicide in Adilabad and Khammam Districts due to failure of crop. What is this? Where are we going? I would like to know the actual reason. The Report reveals that 53.1 per cent of small farmers committed suicide in Telangana. This is the Report of National Sample Survey Organization and not my figures.

Is the House aware of Outstanding Loans from Money Lenders? I have the figures. Telangana is the number one State in the entire country. It is the 60.3 per cent. This is not my figure. What are you doing to curb Private Money Lenders?

منسٹر صاحب! کیا آپ مجھے بتا سکیں گے کہ کتنے لوگ کسان کارڈ کے لئے apply کئے ہیں؟

More than 1.00 lakh people had applied for Kisan Card, but only 80,000 people were given Kisan Card. Is this what the Farmers expected from the State of Telangana? Is this the reason why they wanted their own State of Telangana?

ایک لاکھ سے زیادہ لوگ کسان کارڈ کے لئے apply کرتے ہیں اور حکومت میں اتنی طاقت بھی نہیں ہے، اتنی استطاعت بھی نہیں ہے اتنی قابلیت بھی نہیں ہے کہ apply کرنے والوں کو کسان کارڈ دے سکے۔ کسان کارڈ نہیں ملا، بینک سے لون نہیں ملا، انشورنس نہیں ملا۔

They don't get Insurance. They don't get Bank Loans. They are forced to go to Money Lenders. Are we going to do anything to Farmers? It is the question mark. Of the average Outstanding loans of Rs.47,000 crores at the All India Level, about 26 per cent of loans is taken from Money Lenders. There is again wide variation with the State of Telangana when I say that it is more than 50 per cent in Telangana. These are the issues which we need to curb and we need to take care.

لیکن ہم کیا کر رہے ہیں؟ کچھ نہیں کر رہے ہیں۔ کسان روز مر رہا ہے، اپنی جان دے رہا ہے، اور ہم اپنی سیاسی دکان کو چمکانے میں لگے ہوئے ہیں۔ ایسا نہیں ہونا چاہئے۔

89.1 per cent is the share of Telangana State in Outstanding Loans.The total amount of Outstanding Loan in Telangana is Rs.93,500 crore.

یہ figures ہیں سارے۔ ان figures کے بعد یہ کسان کیوں خودکشی کر رہے ہیں؟ یہ سوال اٹھتا ہے۔

A single Village in Telangana in Chief Minister's Home District Medak has recorded that 34 farmers committed suicide and 5 of whom after the new State of Telangana was formed. Why is this happening Sir? We have to look into that.

اور اس کے بعد میں اگر ہم اور آگے جاتے ہیں۔۔۔

The Hon'ble Minister's Statement has blamed the Rain God. Who has stopped the Government to declare drought for the Districts.

**1.05 మ.** Is anybody stopping you? Why did not you declare drought? When you claim that our State is the second richest State in the country after Gujarat who is stopping you? Are the finances stopping? What is stopping to declare drought? Why are you not declaring drought? It is the question.

I was hearing to the speeches of my friends, Jeevan Reddy and Dr. K. Laxman and all other opposition party leaders. Everybody said that more than one thousand farmers committed suicides. Almost one thousand and four hundred farmers committed suicides. That means 30 farmers every month are dying. That also means one farmer every day is dying. Every day one farmer is dying. Let us not blame each other.

یہ حکومت تھی، انہوں نے ایسا کیا، وہ حکومت تھی، انہوں نے ویسا کیا، 10 سال پہلے آپ تھے، آپ نے ایسا کیا۔

I also saw the statement of my very good learned friend, Mr. K. Taraka Rama Rao Saheb.

تلگو اخبار میں آیا صاحب۔

Sir, who is responsible for the suicides of the farmers?

کے ٹی آر صاحب نے اس پر جواب دیا۔ اخبار میں آیا کہ پانچ سال بعد ہم سے پوچھنا تو صاحب! میں آپ کی بات کو مانتا ہوں۔ چلئے پانچ سال کے بعد۔۔۔

I also agree that it is a new State. Injustice has been done to our State for years and years together. But, cannot we settle in a short time? I would like to know from the Hon'ble Minister. He stands with the statement here. Have we to wait for five years? I would like to know. If not five years please give this House assurance that from tomorrow not a single farmer is going to commit suicide. I would like to see. Yes. This Government is doing something. I want to have result of this debate. We should have result of this debate. A strong message should go to the farmers.

یہاں سے ہم کو کسانوں کو ایک مضبوط پیغام بھیجنا ہے کہ ہم یہ کریں گے' ایسا کریں گے' یہ ہمارا پروگرام ہے' ہم یہ دیں گے' وہ دیں گے۔ ایسا نہیں ہونا ہے جیسا میں نے ایک کہانی سنائی تھی کہ بادشاہ کے دربار میں ایک گانے والے نے گانا گایا۔ بادشاہ نے کہا کہ واہ واہ' واہ واہ' کیا گایا کیا گایا' اس کو ہیرے دے دو' موتی دے دو' اشرفی دے دو۔ گانا ختم ہوا' گانے والا دربار میں گیا اور کہا کہ آپ نے میرے گانے پر بہت کچھ دینے کا اعلان کیا لیکن ابھی تک کچھ بھی نہیں ملا۔ تو بادشاہ کہتا ہے کہ ارے بابا! یہ لینے دینے کی بات کہاں سے آئی' تو نے میرے کان کو خوش کیا' میں نے تیرے کان کو خوش کیا۔ یہاں ایسا نہیں ہونا چاہئے۔ میں کہہ رہا ہوں کہ آپ میرا جواب دیں' بلکہ ہم کو یہاں سے کسانوں کو جواب دینا ہوگا' کسانوں کو فائدہ پہنچانا ہوگا اور یہ بات کہنا ہوگا کہ بند کرو خودکشی' یہ حکومت تمھاری ہے' ہم تمھارے ہیں' ہماری نظر میں تمھاری جان کی اہمیت ہے' تمھارے خاندان کی خوشحالی کی ذمہ داری ہماری ہے اور ہم ان اقدامات کے ذریعہ تمھاری زندگیوں کے اندھیروں کو دور کریں گے اور اجالوں کو لائیں گے۔ ہمیں یہ پیغام دینا ہے۔

We have to give this. But this thing should not happen.

Sir, in the last two decades at the time of the TDP rule in the undivided Andhra Pradesh State 95,000 farmers ended their lives. But Chandrababu Naidu refused to provide ex-gratia then. But, I remember that the late Dr. Y.S. Rajasekhara Reddy had waived complete loans of the farmers. If I am wrong I may be corrected. It was one time installment. Now, the Government proposes to waive the loan in one, two, three and four installments.

صاحب! کسی شاعر نے کیا خوب کہا ہے:۔

آہ کو چاہئے عمر کو اثر ہونے تک
کون جیتا ہے تیرے زلف کے سر ہونے تک

چار installments صاحب! کب ہوگا یہ؟

I request that it should be one time settlement.

ایک ہی وقت میں دے دیجئے۔ ہم ملک کے second richest State ہیں نہ بھائی!

Sir, are we not the second richest State as per the budget estimates and as per the budget presented this year? It is a surplus State.

surplus State میں پیسہ رہنے کے بعد کیوں تڑ سا رہے ہو کسانوں کو؟ کیوں تڑپا رہے ہو کسانوں کو؟ دے دیجئے ان کو۔

More than failure of the monsoon resulting in draught condition in large parts of the State I feel that the Government has failed to instill confidence among the farmers to tackle the problems of the farming sector. The recurring suicides of the farmers is a grim reminder of the half-hearted measures and they would not help to tide over the crisis.

MR. SPEAKER: Please conclude.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am concluding in another fifteen minutes.

یہی ہے صاحب' یہی ہے۔ پہلے تو ہم بولنا نہیں چاہتے' بولے تو سننا نہیں چاہتے' اور ہنسنا چاہتے ہیں لوگ۔ وہاں کسان مر رہے ہیں اور یہاں لوگ بیٹھ کر ہنس رہے ہیں۔ میڈیا آج بہت طاقتور ہو چکا ہے۔

Sir, I want to say to the Government that please do not take the media for granted. All the people are laughing. I am speaking here to remind. I would like to remind that you have been voted and you have come to power because of the farmers also. Because of the farmers also you have come into power.

آج آپ ہنس رہے ہیں' کسانوں پر ہنس رہے ہیں' اور وہاں وہ کسان ہنسے گا پانچ سال بعد آپ کے اوپر۔

(Interruptions)

MR. SPEAKER: Please maintain silence.

SRI K. TARAKA RAMA RAO (Minister for Panchayat Raj): Mr. Speaker, Sir.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am not yielding.

SRI K. TARAKA RAMA RAO: Sir, one thing. అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పిన అన్ని అంశాలను కూడా వ్యవసాయ శాఖ మంత్రి గారు క్షుణ్ణంగా నోట్ చేసుకుంటున్నారు. Sir, if he wants to play to the gallery and if he wants to please the people and if he wants to please the media he is welcome. He is a learned person and a senior Legislator. If he only wants to play to the gallery and if he only wants to give a statement he is more welcome. He has got every

right like any other Member in this House. But, to say that the Government is not serious, to say that some Legislators are laughing and to say that somebody is monitoring – these things are not correct. We are senior Legislators. We are in a responsible position running the Government. We are far more serious and therefore, in the morning the statement is given. My learned friend should know this. The Government has not only come forward with a positive intent but given retrospective coverage to every single suicide that occurred since 2nd June, 2014. We have also clearly said in our Statement about this. చాలా స్పష్టంగా వారికి చెప్పాము. ఒకటేసారి రుణ మాఫీ చేయాడానికి కూడా సానుభూతితో పరిశీలిస్తామని చెప్పిన తరువాత, దానికి ఇన్ని రకాలుగా, వారు ఏమైనా చెప్పదల్చుకున్నా, పెద్ద గొంతేసుకొని మాట్లాడినంత మాత్రాన అదేదో పెద్ద విషయం అన్నట్టు, విషయం స్ట్రైట్‌గా కూడా చెప్పవచ్చు.

اس سب کی ضرورت نہیں ہے۔اگر کچھ pointبتانا چاہتے ہیں،بولنا چاہتے ہیں تو سیدھا سیدھا بولو۔اس میں کسی اور پر comment کرنے کی کیا ضرورت ہے۔صبح جانا ریڈی صاحب،دیاکر راؤ صاحب،لکشمن صاحب سارے ہی لوگوں نے بات کی۔ان لوگوں نے جوکہا،آپ بھی وہی کہہ رہے ہیں،وہی بات دہرا رہے ہیں۔حکومت سنجیدہ ہے،اسی لئے اتنے سارے لوگ آپ کی بات سن رہے ہیں۔میں آپ سے گزارش کرتا ہوں کہ آپ ہاؤز کے سامنے جوبھی پیش کرنا چاہتے ہیں،جوبھی رکھنا چاہتے ہیں،آپ سیدھا سیدھا رکھئے۔صبح بھی آپ نے ایک مسئلہ اٹھادیا تھا،اس پر سی ایم صاحب نےrespond کیا۔

Sir, we are treating him with utmost respect. Please let him also pay us in the same coin.

(Interruptions)

Mr. Owaisi, you have got the same right as every other Member. Neither more nor less. You do not enjoy special privilege here. Please make note of this.

SRI AKBARUDDIN OWAISI: (Without mike) Mind your language.

SRI K. TARAKA RAMA RAO: Please do not play to the galleries.

آپ نے صبح بھی ایک مسئلہ اٹھایا،ہم نے حکومت کی طرف سے جواب دیا،ابھی بھی ہم یہی چاہتے ہیں۔میں سیدھی بات بول رہا ہوں اویسی صاحب۔اگر آپ عزت دیں گے تو ضرور عزت واپس ملے گی،غیر ذمہ دارانہ accusations کریں گے تو حکومت خاموش نہیں بیٹھے گی۔غیر ذمہ دارانہ باتیں کرنے کی یہاں کیا ضرورت ہے؟ آپ جو point اٹھانا چاہتے ہیں،سیدھے سیدھے بولئے،حکومت respond کرے گی۔حکومت سنجیدہ ہے،اس لئے سب لوگ بیٹھ کر سن رہے ہیں۔

SRI AKBARUDDIN OWAISI: I have objection to that.

SRI K. TARAKARAMA RAO: If the Hon'ble Member wants to play to the galleries, we do not have any problem.

మిస్టర్ స్పీకర్: సైలెన్స్ ప్లీజ్, సభ మంచిగా జరుగుతున్నది. సభను గౌరవంగా జరుపుకుందాం, ప్రశాంతంగా సహకరించండి.

SRI AKBARUDDIN OWAISI: I thank the responsible Minister for intervening during my speech. When the other political party leaders were speaking, the Government never intervened and again they are saying that I am repeating what has been said.

افسوس تو یہی ہے نہ صاحب۔سب لوگ بول رہے ہیں لیکن کان پر جوں تک نہیں رینگتی۔یہی ہے صاحب۔

I take strong objection to this. What does the Hon'ble Minister wants to say?

کہ سیدھا سیدھا بولو لے۔کیا میں ٹیڑھا بول رہا ہوں؟ سیدھے کا مطلب کیا ہے؟

Hon'ble Speaker sir, you are in the Chair and you are the custodian of this House. The Minister cannot say like this.

سیدھا سیدھا بولو لے۔کیا میں ٹیڑھا بول رہا ہوں بتائیے۔آپ اپنی پارٹی کے لوگوں کو بولے۔میں یہ پوچھنا چاہتا ہوں کہ کیا مطلب ہے سیدھے سیدھے کا؟

How can he say like that. I have a right to put across my words. My heart is screaming and my eyes are crying when the farmers of my state are committing suicides.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎంతైతే సీరియస్‌గా ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారో ప్రభుత్వం అంతకంటే సీరియస్‌గా ఉన్నదని చెప్పడానికి, వారు మాట్లాడుతున్న సమయంలో ఇతరులు మాట్లాడుతున్నారనీ, అదేవిధంగా బాద్‌షా కథ వారు కూడా చెప్పడం జరిగింది. దానికి సంతోషం. వారు చాలా రకాలుగా వారి పాయింట్స్‌ను చెబుతున్నారు. దాంట్లో మాకెలాంటి ఇబ్బంది లేదు. వారు చెప్పిన ప్రతి సీరియస్ అంశాన్ని నోట్ చేసుకొని ప్రభుత్వం సమాధానం చెబుతుంది. కాకపోతే Why does the Hon'ble Member caste aspersions on the treasury benches? ఇక్కడ కూర్చున్న వారు నవ్వుతున్నారని, సీరియస్‌గా లేరనీ, మీడియా గమనిస్తోందనీ, ఈ రకంగా మాట్లాడినప్పుడు తప్పకుండా నేరుగా సబ్జెక్టులోకి రండి, విషయంపై మాట్లాడమని అంటున్నాను.

میں نے کیا کہا آپ سے؟ یہی کہ سیدھا subjectپر بات کرو۔کھالی پیلی ادھر ادھر دیکھ کر وہ ہنس رہے ہیں،یہ ہنس رہے ہیں بولنے کی کیا ضرورت ہے اس میں۔ہم لوگ سنجیدہ ہیں،اس لئے بیٹھ کر آپ کو سن رہے ہیں،ہم لوگ بہت ہی سنجیدہ ہیں۔

Every single point that you are raising is being noted and the Minister for Agriculture will respond to it. You do not have to caste aspersions and get response like this. A civic debate is going on in this House on the unfortunate incidents. The main opposition party including the Telugudesam, BJP and YSRCP Members have spoken and none of the Minister had took objection to them. Just because the Hon'ble Member caste aspersions on the treasury benches and necessarily we have to respond to it.

ہم لوگ تو یہاں چپ بیٹھ کر نہیں سنیں گے۔ آپ نے کہا، اس لئے مجھے respond کرنا پڑا۔ آپ نے ہم کو respond کرنے کے لئے مجبور کیا۔ ہم نے کسی اور پر اعتراض نہیں کیا۔

Let my learned friend realize that the Government is very serious and that is the reason why so many ruling party Members are eager to participate in the debate. Let the Hon'ble Member take cognizance to the fact that the Government has very actively came forward not only in respect of "One Time Settlement" but the Government through its Statement also expressed that it will cover the suicides of farmers with effect from 2nd June, 2014 for the purpose of giving exgratia.

MR. SPEAKER: I request the Members to please confine themselves to the subject matter and address to the Chair.

SRI AKBARUDDIN OWAISI: Sir, I have come prepared to the House and I am very serious about the debate. At the same time, I want to lodge my strong protest on the words used by the Hon'ble Minister. Am I playing to the galleries? No, not at all. The Minister should not have said like this. He is an educated man, learned man and U.S.A. returned person. Such words do not suit his stature. It is so sad. I am not playing to the media, nor am I playing to any body. I am screaming, I am shouting and I

آپ سیدھا جائیے صاحب' ہم بہت سیدھا جاتے ہیں' اور اگر ہمارے راستہ میں کوئی آتا ہے تو روندتے ہوئے بھی ہم چلے جاتے ہیں۔ ٹیڑھا جانا ہماری عادت نہیں ہے۔ بولنا کچھ' کرنا کچھ۔ کانوں کو خوش کرنا، ہتھیلی میں جنت دکھانا، جھوٹے وعدے کرکے چلے جانا، یہ ہم نہیں ہیں۔ اس واسطہ ہم ہمارے لوگوں کے دلوں پر 50 سال سے زیادہ حکومت کررہے ہیں اور بار بار جیت کر آرہے ہیں۔ اگر ہم ٹیڑھے راستہ پر چلنے والے ہوتے تو بار بار نہیں آتے۔

1.20 మ. MR. SPEAKER: Please come to the point.

SRI AKBARUDDIN OWAISI: Sir, during the 2014 General Elections, the TRS Party in their election manifesto has promised to the farmers that they will waive the crop loans once they come to power. The Hon'ble Minister has said that in the morning I have raised some other issue.

The Hon'ble Speaker is the custodian of this House and I am requesting the Hon'ble Speaker to please come for my rescue. It was stated that during the B.A.C., meeting, it was decided that adjournment motions will not be taken up. I had said that it is wrong. It was only decided in the B.A.C., meeting to postpone the question hour on 29th September, 2015.

Sir, today, when I gave my adjournment motion, I was given this receipt. (At that juncture, the Hon'ble Member showed the receipt) When such a decision was taken in the BAC meeting i.e., not to take up adjournment motions, the Legislature Secretariat should not have accepted my adjournment motion. When my adjournment motion has been accepted, it is the responsibility of the Chair either to allow it or disallow it and read my adjournment motion. I was speaking on the subject and quiet on morning's incident. Just because the Hon'ble Minister has raised this matter, I am forced to clarify on the subject matter. Sir, I was generous, quiet and I never said it.

یہ رسید دینے کے بعد آپ نے Adjournment Motion کیوں نہیں پڑھا؟ آپ کو اختیار ہے آپ allow کر سکتے ہیں یا disallow کر سکتے ہیں لیکن پڑھنا آپ کی ذمہ داری ہے اسپیکر صاحب۔ آپ نے کیوں accept کیا؟ ہمارے سینیئر لیڈر آف اپوزیشن یہاں موجود ہیں۔۔۔

You are (addressing the Hon'ble Leader of Opposition) most senior man and if I am wrong, please say that I am wrong. When they had accepted my adjournment motion, they should have read it. The Hon'ble Minister for Legislative Affairs may say whether I am right or wrong. When I am wrong, the Legislature Secretariat should not have accepted my adjournment motion.

ارے آپ rules کو ایسا کر رہے ہیں، ایسا کر رہے ہیں۔ اس لئے بولنا پڑا۔ کوئی جواب ہے تو دیجئے۔ پڑھنا نہیں تھا تو Adjournment Motion کیوں لئے؟

MR. SPEAKER: You are discussing on agriculture and farmers' related issues. Again you are raising another matter. That matter was already resolved in the morning.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): آپ بولے تو مجھے بھی بولنا پڑا صاحب۔ صبح میں بھی آپ نے دیا کیا؟ آپ جو بولیں وہ ہم سن لیں؟ جو بولیں کر لیں؟

SRI T. HARISH RAO: Speaker sir, it is already 1.30 p.m., our Member has also to speak on the subject. I request you to give chance to our Member also. మనం ఈరోజు రైతుల సమస్యల మీద మాట్లాడుతున్నాము. కాబట్టి, ఆ విషయంపై చర్చిద్దాము. ప్రధాన ప్రతిపక్షమైన మా పార్టీ తరపున కూడా డెబ్బై మంది సభ్యులం ఉన్నాము. మేము మాట్లాడకపోతే ఎలా. దయచేసి మాకు కూడా మాట్లాడడానికి

جناب اکبرالدین اویسی(Janab Akbaruddin Owaisi): پھر منسٹر صاحب نے ویسا کیوں کہا؟ نہیں کہنا چاہئے تھا نہ؟ ابھی منسٹر صاحب نے کہا کہ اکبر صاحب! آپ بولے تو ہم خاموش نہیں بیٹھ سکتے۔ تو اگر آپ بولیں تو کیا ہم خاموش بیٹھ جانا؟

(INTERRUPTIONS)

MR. SPEAKER: I appeal to the Members not to deal with each other. The Chair is here and I request you to please address to the Chair. You have to follow the procedures.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, సభ్యుడు ఆవేదనతో అడ్జర్న్‌మెంట్ మోషన్‌పైన ఉదయం కాని, ఇప్పుడు కాని మేమంతా అక్కడ ఉన్నాము కాబట్టి తెలియజేశారు. ఒక్కటి మాత్రం వాస్తవం అడ్జర్న్‌మెంట్ మోషన్ నిలుపు చేసి ఈరోజు రైతు సమస్యల పట్ల చర్చించాలని అనుకున్న మాట వాస్తవం. ఎప్పుడైతే అడ్జర్న్‌మెంట్ మోషన్ నిన్న వచ్చిందో అప్పుడే మనం అనుకున్న విషయాన్ని చెప్పి రిజెక్ట్ చేసి ఉంటే ఇంత దూరం వచ్చేది కాదనీ, ఆవేదన ఉండేది కాదనీ సభ్యులు ఒవైసీ గారు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం మీరు ఒప్పుకున్న తరువాత డిజ్ అలౌ చేస్తున్నామని చెప్పవలసి ఉంటుంది. నిబంధనల ప్రకారం వాస్తవమే అయినా, ఇక ఈ విషయాన్ని ఇంతటితో వదిలేద్దాం. సభ అర్థం చేసుకున్నది, వారు కూడా అర్థం చేసుకున్నారు. ప్రస్తుతం రైతుల సమస్య సీరియస్ ఇష్యూ కాబట్టి, ఆ విషయానికే పరిమితమై చర్చ పూర్తి చేస్తే బాగుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

1.25 మ.

SRI AKBARUDDIN OWAISI : The farmers are facing problem in exercising fresh crop loans from the banks in view of their outstanding payments and they are forced to borrow money from the private money lenders at very high rate. Sir, I may point out that the YSR Government had come out with a legislation for curbing the activities of money lenders and that Act has lapsed. Kindly bring in that law. Let us enact that law again. This is my first suggestion.

Sir, I demand that the Government should come out with a stringent law to curb the activities of private money lenders and impose exemplary punishment to the money lenders and recovery agents who force the distressed farmers to commit suicide. This is very important.

اس کے لئے ایک قانون بنانا چاہئے۔ یہ Money Lenders اور ان کے ایجنٹس کسانوں کو خودکشی کرنے کے لئے مجبور کرتے ہیں۔

I was also going through the agenda notes of the 8th meeting of Telangana State Level Bankers Committee held on September 4th wherein it was mentioned that the Agricultural Minister has taken the bankers to task for failure to provide the required terms to farming sector during the current khariff season as on 30th June 2015. The advances to the farming sector was Rs.51,175 crore. This accounted for only 14.68% of total credit in the State amounting to Rs. 3,46,684 crore. Am I right or wrong? These are not my figures. I went to the library and took out figures from the book. This is the pathetic state. Why don't we call the bankers, give them the target and force them to reach the target. That is very important. The banks have repeatedly failed to meet the targets set for the farming sector and there are state credit plans in the last few years and the situation is not going to improve despite the directives of the Reserve Bank and the State Government. The Government should take a holistic view and look into the causes of farmers suicides. There is no need to appoint new Committees or Commissions, as rightly said by my learned friend from YSR party and other Members that since the earlier Commissions i.e., Jayathi Gosh Commission and retired Judge Ram Chandra Reddy Commission and K. Swamy Nathan Committee at national level have come up with detailed recommendations,. What is required is action. The Government must fill up the vacancies in Agriculture department including those of Extention Officers. There has to be close monitor of the functioning of Agricultural department so that the farmers get timely advise, support inputs including seeds fertilizers and credit. I would demand the Government to implement as early as possible, the loan waiver scheme for all the eligible farmers instead of effecting staggered loan waiver in a period of 3 years as the distressed farmers cannot wait any longer. It is time for the Government and all political parties to tackle this problem effectively without any further loss of time. Moreover, the State Government must create awareness among the farmers about the National Agriculture Insurance Scheme so that in case of crop failure due to drought and natural calamity, the farmers can get compensation for their lost crop. I thank you very much for giving me this opportunity and using this forum I want to make an appeal to the

farmers to please do not take their lives. Life is very precious. The Government is there. We all are there. We all will sit together and do something. Please stop committing suicides and I hope that the Government would wake up to the situation and see what best can be done to stop the farmers' suicides. Thank you very much Sir.

శ్రీ జూపల్లి కృష్ణారావు (పరిశ్రమల శాఖ మంత్రి): ఏదైతే నెంబర్ చెప్పారో ఆ నెంబర్ కరెక్ట్ కాదు. కొల్లాపూర్ నియోజక వర్గంలోని there are 10 suicides cases అని చెప్పారు. This is not my report. It is given by the Collector. If you want I can even read out the names. Similarly with other Ministers in the districts also.

1.30 మ. శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, రైతు ఆత్మహత్యలు రైతు అనుబంధ అంశాలపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు. బి.ఏ.సి. సమావేశంలో ముఖ్య మంత్రిగారు, అన్ని ప్రతిపక్షాలు అన్నీ కూడా రైతు ఆత్మహత్యల మీద ఒకరోజు, రెండు రోజులు చర్చ జరుపుదామని నిర్ణయించారు. చాలా సంతోషం. రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆరు లక్షల నష్ట పరిహారం ఇస్తామనడం చాలా సంతోషదాయకం. సి.పి.ఎమ్. పార్టీ తరఫు నుంచి ఆహ్వానం పలుకుతున్నాము. రైతు ఆత్మహత్యలు సర్కారు ఆత్మహత్యలు. ప్రభుత్వ వైఫల్యాలే రైతు ఆత్మహత్యలకు కారణం. గతంలో ఎవరున్నారన్నది కాదు. ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వ విధానాలు రైతాంగానికి ఏ మాత్రం సహాయం అందించడానికి పూర్తిగా వైఫల్యం చెందారు. రాష్ట్రంలోని జిల్లాలను జిల్లాల వారిగా గమనిస్తే మెదక్ 219, మహబూబ్ నగర్ 108, కరీంనగర్ 166, వరంగల్ 137, అదిలాబాద్ 124, రంగారెడ్డి 102, నల్గొండ 102, నిజామాబాద్ 74, ఖమ్మం 56 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నవారున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న వారందరూ కౌలు రైతులు, మహిళా రైతులు, యువ రైతులు. రైతాంగానికి చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి. ఏ ప్రభుత్వం ఉన్నా రైతులకు బాసట ఇచ్చే విధంగా పాలక వర్గాలు లేవు. రైతు రుణ మాఫీతో కానీ, ప్రకృతి వైపరిత్యాలతో కానీ, ఎరువులతో కానీ, విత్తనాల పంపిణీల్లో కానీ, ఇతర సహాయ సహకారాల్లో ప్రభుత్వం నుంచి ఏ మాత్రం సహాయం అందట్లేదు. రైతు ఆత్మహత్యలకు ఆరు కారణాలు చెప్పక తప్పదు. అప్పుల వడ్డీ భారం, రుణాలు ఇవ్వని బ్యాంకులు, కౌలుదారి చట్టం ఈ రోజు ఏది లేదు, ప్రైవేట్ వ్యాపారస్థులు ఇష్టారాజ్యంగా కొల్లగొట్టే పరిస్థితులు కనపడుతున్నాయి. ప్రభుత్వం పూర్తిగా ఒక భరోసా ఇచ్చి ఆత్మహత్య చేసుకునేటటువంటి రైతులను ఆదుకోవడంలో, సహాయక చర్యలను చేపట్టి ఉంటే ఇన్ని ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు. రైతులకు ధైర్యం ఇచ్చి ఉంటే బాగుండేది. అనేక సందర్భాల్లో అన్ని పార్టీలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం శుభపరిణామం. వ్యవసాయ శాఖా మంత్రి గారు సెప్టెంబరు 11న ఒక ప్రకటన చేశారు. రైతుల ఆత్మహత్యలే జరుగలేదు పత్రికల సృష్టి అని. సెప్టెంబరు 11వ తేదీన లింగయ్య అనే రైతు అప్పు దొరక్క, బ్యాంకు రుణం ఇవ్వక ఆత్మహత్య చేసుకుంటే అటువంటి వాటిని మనం చాలా సులభంగా హేళన చేయడం వల్ల రైతులకు ఏహ్యాభావం వచ్చింది. ప్రభుత్వం కనుక ఒక భరోసాను ఇచ్చి పూనుకునుంటే ఇంత వరకు వచ్చేవి కావు. మహిళల భర్తలు చనిపోయినా, బ్యాంకులు కూడా రుణాలు ఇవ్వ లేదని, పెట్టుబడి పెట్టిన ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యాన్ని తట్టుకోలేకనే ఈ రోజు రైతు ఆత్మహత్యలు జరిగాయి. ప్రభుత్వం ఆత్మహత్యలుగా చూడకుండా వేరే కారణాలను చెప్పడానికి పూనుకుంటున్నది. శాసన సభలో రైతుకు ఒక భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది. పంటల భీమా పథకం, ప్రకృతి వైపరిత్యాలు, వీటిని అరికట్టుటలో అన్ని ప్రభుత్వాలు వైఫల్యం చెందారు. రైతు ఆత్మహత్యలు జరుగకుండా ఉండేందుకు కారణాలను తెలుసుకుని వాటిని అధిగమించే చర్యలను తీసుకోవాలి.

ఆరు జిల్లాల్లో ఈ రోజు పూర్తిగా వర్షపాతం లేదు. నిజామాబాద్ 40శాతం, మెదక్ 34, కరీంనగర్ 26శాతం, అదిలాబాద్ 24శాతం, రంగారెడ్డి 26శాతం, మహబూబ్ నగర్ 21శాతం లోటు వర్షపాతం ఉంది. గత ప్రభుత్వం వరి పంట పండడానికి 60 లక్షల టన్నులు అంచనా వేస్తే, 40 టన్నులు దిగుబడి వచ్చింది. ఈ సంవత్సరం రాష్ట్ర అవసరాల మేరకు 32లక్షల టన్నులు అంచనా వేస్తే, 32 లక్షలు వచ్చే అవకాశం లేదు. గత సంవత్సరమే ఆహారధాన్యాలు వరి పండిస్తే, 32 టన్నులు కూడా వచ్చే పరిస్థితి లేదు. రబీ పంట మీద ఆశ లేదు. పప్పుధాన్యాలు రాష్ట్రంలో 11లక్షలు ఎకరాల్లో వేయవలసి ఉండగా, కేవలం 9 ఎకరాల్లో మాత్రమే వేశారు. ఈ పంటలు వర్షాభావ పరిస్థితుల వల్ల పూర్తిగా దెబ్బ తిన్నాయి. నూనెగింజలు 7.2 లక్షల ఎకరాల్లో వేయవలసి ఉండగా, కేవలం తక్కువ ఎకరాల్లోనే వేశారు. ఆగస్టు మాసంలో పడిన వర్షాల వల్ల పంట పూర్తిగా దెబ్బ తినేటటువంటి పరిస్థితి ఉంది.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చేయండి.

శ్రీ సున్నం రాజయ్య : మేము ప్రజా పక్షం మాట్లాడనివ్వండి. మేము రైతులకోసం, ప్రజల కోసం ఉన్న వాళ్లం. ప్రకృతి వైపరిత్యాలు జరిగాయి. గత సంవత్సరం జూలై నెలలో వచ్చిన వరదలకు ఖమ్మం, గోదావరి ప్రాంతాల్లో రైతాంగానికి తీవ్రమైన నష్టం జరిగింది. వారికి

నష్ట పరిహారం ఇప్పటి దాకా ఇవ్వలేదు. ప్రభుత్వం పంటల బీమా పరిహారం అరకొర ఇస్తున్నారు. వారికి కనీసం ఎకరానికి ఇరవైవేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలి. రెండవ పంట వేసుకోడానికి అన్ని బ్యాంకులు కూడా రైతులకు రుణ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. వ్యవసాయంపై నూటికి డెబ్బై శాతం మంది ఆధార పడి ఉన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా సరిగా లేరు. గ్రామాల్లో చూస్తే రైతు ఏ పంట, ఏ విత్తనం, ఏ ఎరువు వేయాలో, ఏ పురుగు మందు కొట్టాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. పది సంవత్సరాలుగా 4,600 మంది వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో, మండలాల్లో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో నాలుగు మండలాల్లో భూమిని చూసి రైతాంగానికి ఏ పంటలు వేయాలో తెలిపే విధంగా లేరు.

ఏ నియోజకవర్గంలో, ఏ మండలంలో చూసిన పశు సంవర్ధక శాఖలో పది మంది డాక్టర్లు కూడా లేరు. పశు సంపద రైతాంగంలో కీలకమైనది. ప్రభుత్వం ఈ విషయంలో కూడా పూర్తిగా సూచనలు ఇచ్చే విధంగా ఉండాలి. వీటిని సరిచేయవలసిన అవసరం ఉంది.

కరువు మండలాల ప్రకటన వెంటనే చేయాలి. నా నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో కరువు ఎక్కువగా ఉంది. నిన్న, మొన్న పడ్డ వర్షాలు ఆశాజనకంగా లేవు. జూన్, జూలై నెలల్లో వేసిన పంటలు మొలవలేని పరిస్థితులున్నాయి. ప్రత్యామ్నాయ పంటలకి ప్రత్యేకంగా వారికి కావల్సినటువంటి పథకాన్ని అమలు చేయాలి. ఎంత మంది చనిపోయారనేది తెలియచేయాలి. ఎందుకంటే ప్రభుత్వం 481 అని, 381 అని పత్రికల్లో 1400 అని ప్రకటనలు వస్తున్నాయి. కనుక ఖచ్చితంగా చనిపోయిన రైతులు ఎంత మంది అనేది తెలియచేయాలి. వారికి ఇచ్చే నష్టపరిహారం కూడా లక్ష యాభై వేలు ఉన్నది. రైతులకు ఆరు లక్షలు నష్టపరిహారం భేషరతుగా అందరికి అమలు చేయాలి. పరిహార నిబంధనలు సవరించాలి. 13 నిబంధనలు పెట్టారు. దుఃఖ సాగరంలో ఉన్న భార్య, కొడుకు, భర్త, పిల్లలు వారు ఎక్కడకు వెళ్లి నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు తెస్తారు. వి.ఆర్.ఓ. ఇచ్చిన సర్టిఫికెట్‌ని పరిహారం ఇచ్చేందుకు వాడుతున్నారు. కౌలుదారుల రక్షణ చట్టం, రుణ మాఫీ పరిహారం రైతులందరికీ అందించాలని డిమాండ్ చేస్తున్నాను.

**1.40 మ.** అలాగే సహకార వ్యవస్థను పటిష్టం చెయ్యాలి. విత్తన చట్టం తేవాలి. ప్రైవేటు కంపెనీలను ఏ పని మీద పెట్టుకున్న పుట్టకతో వాటిని నియంత్రించాలి. వ్యవసాయదాయలకు గిట్టుబాటు ధరను కల్పించాలి. మార్కెట్ దోపిడీని అరికట్టాలి. వ్యవసాయంతోపాటు పాడి, కూరగాయల సేద్యం ప్రోత్సహించాలి. కేంద్రం నుండి వచ్చే నిధులను రాబట్టాలి. పంటలబీమాను సక్రమంగా అమలు చెయ్యాలి. ముఖ్యంగా ఈరోజు రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఉన్నప్పుడు అనేకమంది వ్యవసాయంలో పొందిన అపారమైన అనుభవం కలిగిన అనేక సలహాలు సూచనలు ఇచ్చారు. స్వామినాథన్ కమీషన్ అనేక సిఫార్సులు చేసింది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కానివ్వండి మీరు.

శ్రీ సున్నం రాజయ్య: కాదన్న విషయం చెబుతున్నాను కదా! అపారమైన అనుభవం కలిగిన వాళ్లు సూచనలు చేశారు. స్వామినాథన్ కమీషన్ కానీ, జయతీఘోష్ కమీషన్ కానీ, ఇవన్నీ తక్షణం అమలు జరపవలసిన అవసరం ఉంది. సూచనలు కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రభుత్వం వాళ్లను అనేక విధాలుగా పరిశీలించింది. వాళ్ల సూచనలు తీసుకుంది. ఇప్పుడు తీసుకుని వ్యవసాయం లాభసాటిగా ఉండే పద్ధతులు నూటికి డబ్బై శాతం వ్యవసాయం మీద ఆధారపడిన రైతాంగాన్ని ఆదుకోవడానికి, రైతు ఆత్మహత్యలని ఈరోజు నుంచి జరగకుండా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి. అలాగే ఎక్స్‌గ్రేషియా కూడా చనిపోయిన అందరికీ కూడా వాళ్లకి మొత్తం పరిహారం అందేటట్టుగా ప్రభుత్వం ఆ విధంగా సాయం చేసి ఆదుకోవాలని, భవిష్యత్తులో తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి 9 జిల్లాలు హైదరాబాద్ నగరం మినహాయిస్తే 9 జిల్లాల్లో వ్యవసాయం మీద ఆధారపడినటువంటి వాళ్లకి ఎక్కడా కూడా నష్టం జరగకుండా ఉండే విధంగా సత్వర చర్య తీసుకోవాలని, దానికి అన్ని చర్యలు మొత్తం ప్రభుత్వం ప్రకటించేప్పుడు ముఖ్యమంత్రి గారు అస్యూరెన్స్ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చే విధంగా ఉండాలని కోరుతూ, సి.పి.ఎమ్ పార్టీ తరపున ప్రత్యేకంగా ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: ఆర్. రవీంద్రకుమార్‌గారూ

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఈ సమావేశాలలో ఈరోజు రైతుల సమస్యల మీద చర్చించే ఒక మంచి అవకాశం, మొన్న జరిగిన బిఏసి సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అదేవిధంగా అన్ని రాజకీయ పక్షాలు కోరిన పిదప ఈరోజు రైతు సమస్యల మీద చర్చ జరుగుతోంది. చాలా సంతోషం. అధ్యక్షా, ప్రధానంగా ఈరోజు రుతుపవనాల వైఫల్యం, కరువు, రైతులకు వచ్చే ఇబ్బందుల మీద ఈ చర్చ జరుగుతున్నది. ప్రధానంగా ఒకవైపున ప్రకృతి రైతులకి సహకరించకపోతే, రెండువైపున

ప్రభుత్వ పరిపాలకులు రైతుల ఎడల వారి యొక్క చర్యలను కూడా మనం కొన్నిసార్లు ఈసమావేశంలో కొంచెం చర్చించుకుని, రైతులని ఆదుకునే కొన్ని నిర్ణయాలను కూడా ఈ సమావేశం ద్వారా మనం తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 2 జూన్ 2014 నుండి ఇప్పటివరకు దాదాపుగా 1285మంది రైతుల ఆత్మహత్యలు జరిగినట్టుగా మా దగ్గర కొన్ని వివరాలు ఉన్నాయి. వీటి మీద రాష్ట్రప్రభుత్వం కూడా స్పందించి ఈ జరిగిన రైతు ఆత్మహత్యలు ఎక్కడెక్కడ ఏ జిల్లాల్లో ఏమండలాల్లో, ఏ గ్రామంలో పేరు, తండ్రిపేరు, గ్రామ వివరాలతో సహా మా దగ్గర ఉన్న వివరాలు కూడా తప్పకుండా రాష్ట్రప్రభుత్వానికి పంపిస్తాం. దీనిమీద కూడా రాష్ట్రప్రభుత్వం ఒక ఆలోచన చేయాలి, గతంలో జీవో నెం.421 ప్రకారం ఉన్న త్రిసభ్య కమిటీ ఏదైతే ఆర్.డి.వో, ఏ.డీపి, డీసీపీతో కూడిన కమిటీతో పాటు ప్రధానంగా రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచన చేసి ఒక నిజ నిర్ధారణ కమిటీ వేసి వాస్తవంగా రైతుల యొక్క ఆత్మహత్యలు ఈ సంఖ్యలో ఉన్నాయా, లేవా? జరుగుతున్న ఈ ఆత్మహత్యల యొక్క పరిస్థితులను కూడా గమనించేందుకు, ఒక నిజ నిర్ధారణ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని చెప్పి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రప్రభుత్వానికి మేము తెలియజేస్తున్నాం.

ఇందులో ప్రధానంగా రాష్ట్రప్రభుత్వం మాత్రం ఇప్పటివరకూ 689మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి, వాటికి సంబంధించిన త్రిసభ్య కమిటీకి సంబంధించిన రిపోర్టులు రావలసి ఉన్నదని చెప్పి ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రకటించింది. ఆ 689మంది ఏఏజిల్లాల్లో ఎక్కడెక్కడో దాని బాహాటం చెయ్యాల్సిన అవసరం కూడా ఈ ప్రభుత్వం మీద ఉందని చెప్పి తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రైతు ఆత్మహత్యలు జరిగిన కుటుంబాలకు 421జీవో ఏదైతే ఉన్నదో దాని ప్రకారం ఎక్స్‌గ్రేషియా గతంలో రూ.1,50,000 ఉన్నా, ఇప్పుడు రూ.6,00,000లకు పెంచినా వాటితోపాటు ఆరు సహాయక చర్యలు ఎందుకంటే డిఆర్‌డిఏ నుంచి కానీ, ★మాడా★ నుంచి కానీ, లేకుంటే చదువుకున్న కుటుంబాల్లో పిల్లలు ఎవరైనా ఉంటే వాళ్లను హాస్టల్స్‌లో చేర్పించే కార్యక్రమాలు కానీ, ఇలాంటి ఆరు రకాల సహాయక చర్యలు చేపట్టే అవకాశం ఉన్నది. వాటిని కూడా ఈ ఎక్స్‌గ్రేషియా రూ.1,50,000 అందించిన తరువాత ప్రధానంగా అధికారులు ఆ ఆరు రకాల సహాయక చర్యలు ఏవైతే ఉన్నాయో వాటిని చేపట్టడానికి కూడా ఈ ప్రభుత్వ అధికారులు పనిచెయ్యట్లేదు. దీని మీద కూడా గౌరవ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి గట్టిగా జిల్లాల్లో అధికారులకు అలాంటి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ఇప్పటివరకూ మాత్రం 302మందికి ఈ ఎక్స్‌గ్రేషియా రూ.1,50,000 చొప్పున చెల్లించినట్లుగా చెబుతున్నారు. మిగిలిన మీరు బాహాటం చేసి ఏదైతే సంఖ్య చెప్పారో 689మందిని కూడా ఆ రకంగా ఆలోచన చేసి ముందుకు తీసుకురావాలని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం నిజంగా కూడా నాకన్నా ముందు మాట్లాడిన సభ్యులందరూ కూడా చెప్పినట్లుగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులన్నాయి. దాదాపుగా 5,6 జిల్లాల్లో సగటు వర్షపాతం కూడా నమోదు కాకుండా, కనీసం పంటపొలాలు సేద్యం చేసుకునే సేద్యంభూములు ఏవైతే ఉన్నాయో 45శాతం భూములు కనీసం పంటలు వేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నాయి. వేసిన 55శాతం భూములలో సేద్యం చేసిన పంటలన్నీ కూడా వర్షాలు సకాలంలో రాక, మధ్యలో వర్షాలు రాకపోవడం వలన చాలా పంటపొలాలు ఎండిపోయాయి. ప్రధానంగా మన తెలంగాణ ప్రాంతంలో పత్తికానీ, మిర్చికానీ లేక ఇతర వాణిజ్యపంటలు చాలా మంది చేశారు. వెనుకటికి మనమందరము చూసే వాళ్లము. సజ్జలు, జొన్నలు, ఆముదాలు ఇలాంటివి పెట్టబడిలేని పంటలు వేసేవాళ్లము. కానీ, తెలంగాణలో ఈ మధ్యకాలం చాలా బాగా వాణిజ్య పంట అయిన పత్తిని విపరీతంగా వేస్తున్నారు. దాదాపుగా 70శాతానికి పైగా తెలంగాణ ప్రాంతంలో ఈ పత్తి సాగుచేస్తున్నారు. ఈ పత్తికి సంబంధించిన పెట్టుబడులు కూడా చాలా విపరీతంగా పెట్టి వర్షాలు రాకపోవడం వలన పంట ఎండుకపోవడం వల్ల మొన్న వచ్చిన వర్షాలకు ఉన్న కాస్త పంటకు కూడా ఎర్రతెగులు వచ్చింది. మొత్తం పత్తి అంతా కూడా పోయో పరిస్థితి ఏర్పడింది. కనీసం తర్వాత వచ్చిన వర్షంతో ప్రాజెక్టులు, చెరువులలో, కుంటలలో నీళ్లు వచ్చి ఉంటే కనీసం రెండవ పంట రబీకన్నా ఉపయోగం ఉండేది. కానీ, అలాంటి వర్షం కూడా పూర్తి స్థాయిలో కురవకపోవడం వల్ల వేసిన పంట ఏమో మొత్తం ఎర్రతెగులతో నష్టపోయో పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ రెండవ పంట రబీ కన్నా వ్యవసాయం మీద ఉలవ, లేక ఇతర పంటలు వేసుకుందామంటే పూర్తి స్థాయిలో వర్షపాతం మరి ప్రాజెక్టులలో కానీ, చెరువులలో కానీ, కుంటలలో రాకపోవడం వల్ల ఇంకొక రకంగా రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. అందుకనే మనం ప్రధానంగా తెలంగాణలో ఈ తీవ్రమైన వర్షాభావపరిస్థితి ఉండే జిల్లాల విషయమై వెంటనే ఆలోచన చేసి కరువు మండలాలను ప్రకటన చేసి కేంద్రప్రభుత్వం ద్వారా వచ్చే మనకు ఏదైతే ఆర్థికపరమైన సహకారం ఉందో ఆ ఆర్థికపరమైన సహకారాన్ని కూడా కోరుకునే పద్ధతులలో మనమందరము కూడా మరి మండలాలను ప్రకటన చేసిన తర్వాత ఒక అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరితో రైతు సంఘాలతో కూడా చర్చించి ఏ విధంగా

ముందుకు పోతే ఈ రైతులకు మనం సహాయం చేసిన వారమవుతామో ఆ పద్ధతులలో ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇందులో ప్రధానంగా 1285 మంది అని మేము ఏదైతే సంఖ్య చెబుతూ ఉన్నామో ఈ రైతు ఆత్మహత్యలు ఆలోచన చేసినప్పుడు ఇందులో మహిళా రైతులు దాదాపుగా 64 మంది చనిపోయినటువంటి పరిస్థితి ఉన్నది. ఇది చాలా దారుణం. కష్టపడి పంటను పండించుకుంటున్న మహిళా రైతులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదో మనము ఆలోచన చేయవలసిన పరిస్థితి ఉన్నది. అందులో ప్రధానంగా 70శాతం మంది కౌలురైతులు ఉన్నారు. వారు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కౌలురైతులకు సంబంధించిన లాండ్‌రెవిన్యూ యాక్ట్ సెక్షన్ 91,92 ప్రకారం వాళ్లకు గుర్తింపు కార్డులు ఇవ్వడం ద్వారా, బ్యాంకుల ద్వారా రుణాలను పొందే సౌకర్యాలను కల్పించాలని చెప్పి లాండ్ రెవిన్యూ యాక్ట్‌లో ఉన్నది. కానీ క్రింది స్థాయి అధికారులు ఆ గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం వలన ఈ కౌలురైతులు బ్యాంకులలో రుణాలు పొందడంలో కానీ, లేకపోతే ఇతర పద్ధతులలో పంటను నష్టపోయినప్పుడు వారికి కావలసిన నష్టపరిహారాన్ని తీసుకోవడంలో కూడా చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. కాబట్టి 70శాతం మంది ఎవరైతే కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు ఉన్నారో వారి విషయంలో కూడా జాగ్రత్తగా ఆలోచన చేసి ఈ లాండ్‌రెవిన్యూ యాక్ట్ కూడా జాగ్రత్తగా అమలయ్యే పద్ధతులలో గౌరవమంత్రిగారు ఆలోచని చేయాలని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రెండవ అంశం వ్యాట్. వ్యాట్ ఏదైతే ఉన్నదో బంగారం వజ్రాలు వంటి అత్యంత విలువైన ఆభరణాల మీద ఒక శాతం వ్యాట్ వేస్తున్నారు. కానీ అదే వ్యవసాయ పనిముట్ల పైన కానీ, వ్యవసాయ ఉత్పత్తులకు ఉపయోగించే వాటి మీద 5శాతం వ్యాట్ ఉన్నది. అన్నం పెట్టే అన్నదాతను రైతు అంటున్నాము అలాంటి రైతుకు వారి పంటకు అవసరమయ్యే పనిముట్లు కొనుగోలు చేసే పరికరాల మీద కానీ, వ్యవసాయ ఉత్పత్తుల మీద అమ్మకాలు జరిగే వాటి మీద 5శాతం వ్యాట్ వేస్తున్నారు. ఇది కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.

**1.50 మ.** దానితోపాటు విమాన ఇంధనం పైన 16 శాతం మాత్రమే వ్యాట్ వేస్తున్నాము. పెద్ద పెద్ద వాళ్లు ప్రయాణించే విమానాలలో తిరిగే వారికి 16 శాతం మాత్రమే వ్యాట్ వేస్తున్నారు. వ్యవసాయం చేసుకునే ప్రతి రైతు ట్రాక్టరు నడపడానికి, మందులు పిచికారీ చేయడానికి వాడే పంపులకు డీజిల్ వాడుతున్నాడు. దాని మీద 22 శాతం వ్యాట్ విధిస్తున్నారు. దీనిని కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి రైతులు వాడే వాటి మీద వ్యాట్ తగ్గించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

రుణమాఫీ లక్ష రూపాయలు అంటే అందరం సంతోషపడ్డాము. ఆరోజు శాసనసభలో అందరం వెల్‌కమ్ చేశాము. కాని ఇది నాలుగు దఫాలుగా 25 శాతం రుణమాఫీ చేస్తున్నామో, దానిని అన్ని బ్యాంకులలో అసలు వడ్డీ కలుపుతున్నారు. ఒక రైతుకు లక్ష రూపాయలు బ్యాంకులో అప్పు ఉంటే ప్రభుత్వం ఇచ్చే 25 శాతం రుణమాఫీలో, మొత్తంలో తీసివేసి మిగిలిన మూడు నాలుగు వేల రూపాయలు చేతిలో పెడుతున్నారు. నాకు బ్యాంకులో రూ.1లక్ష అప్పు ఉంది. రూ.17వేలు వడ్డీ అయింది. రూ.1.17 లక్ష జమ చేసుకొని, వచ్చిన రూ.25వేలు తీసుకొని, నాకు రూ.8వేలు చేతిలో పెట్టిన పద్ధతి బ్యాంకులలో ఉంది. గత సమావేశాలలో కూడా నేను అడగడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, వడ్డీ మీకు సంబంధం లేదు, ప్రభుత్వమే కడుతుందని సభలో చెప్పారు. మీకు 30 శాతం అదనంగా పెంచి బ్యాంకులలో అప్పులు ఇస్తారని ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయడం జరిగింది. క్రింది స్థాయిలో ఆ విధంగా జరగడం లేదు. శాసనసభ్యుడిగా నేను బ్యాంకుకు పోతేనే రూ.8వేలు నాకు ఇచ్చి మిగిలిన రూ.17వేలు వడ్డీ క్రింద తీసుకొని అసలు రూ.1లక్ష అలాగే ఉంది. ఈ నాలుగు సంవత్సరాలు ఇలా చేస్తే అసలు అలాగే ఉంటుంది, వడ్డీ మాత్రమే కట్టించుకుంటారు. అధిక వడ్డీలకు, ఫైనాన్సు కంపెనీల వద్ద డబ్బులు తీసుకొని ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ రోజు మీరు ఇచ్చిన నోట్‌లో కూడా తప్పకుండా 50 శాతం రుణమాఫీ కూడా ఆలోచన చేస్తున్నామని చెప్పారు. దాని గురించి తప్పకుండా ఆలోచన చేయండి. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి, బ్యాంకులలో కొత్త అప్పులు ఇచ్చే పద్ధతిలో ఆలోచన చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా దగ్గర కొన్ని బ్యాంకులలో రైతుకు సంబంధం లేకుండా బ్యాంకు అధికారులు రీషెడ్యూల్ చేస్తున్నారు. వారికి రుణమాఫీ వర్తించడం లేదు. కొన్ని బ్యాంకులలో రైతులకు సంబంధం లేకుండా ఈ క్రాప్‌లోన్సును ఎల్‌టి లోన్సు క్రింద మార్చుకున్నారు. అటువంటి చోట రుణమాఫీ పొందవలసిన రైతులు ఇబ్బందిపడి బ్యాంకుల చుట్టూ తిరగవలసి వస్తుంది. దాని గురించి ఆలోచన చేయాలి. దానితోపాటు బ్యాంకు అధికారులకు అసలు అప్పు లేని రైతుకు కొత్త అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. వాస్తవంగా బ్యాంకులలో డిపాజిట్సు డిపాజిట్సుకు 18 శాతం తప్పకుండా అగ్రికల్చర్ లోన్స్ ఇవ్వాలని ఎస్‌ఎల్‌బిసి మీటింగ్సులో చాలాసార్లు మంత్రులు రెవ్యూ చేస్తున్నారు, అధికారులకు చెబుతున్నారు. అది క్రింది స్థాయిలో అమలు కావడం

లేదు. రైతులు అంతా బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉంది. దీనిని ఆలోచన చేయమని ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. రైతులకు సంబంధించి ఆత్మహత్యల నివారణ కొరకు తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ రంగం బాగుపడడానికి కొన్ని సూచనలు సిపిఐ పార్టీ తరపున చేస్తున్నాము.

రైతు అనుకూల వ్యవసాయ విధానం ఉండాలి. రైతుకు సంబంధించిన వ్యవసాయ విధానంతో పాటు, చిన్న, సన్నకారు రైతులకు ఐదెకరాల లోపు ఉన్న రైతులందరికీ పంటల బీమా పథకం ప్రభుత్వమే బీమా సౌకర్యం కల్పించి వారికి అందే పద్ధతిలో ఆలోచన చేయాలి. చిన్న సన్నకారు రైతులకు ఉచిత విత్తనాలు ఎరువులు, ప్రభుత్వం ద్వారా సరఫరా చేసి, పేద కుటుంబాలకు చెందిన రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు జిల్లా హెడ్ క్వార్టర్‌లో పెట్టి పంపిణీ చేయాడానికి కొన్ని సిఫారసులు చేయడం జరిగింది. మారుమూల గిరిజన తాండాలలో ఉండే రైతులకు ఆ పరికరాల మీద అవగాహన లేకపోవడం, ఉన్నత వర్గాలకు చెందిన వారే ఆ పరికరాలు వాడుకునే పద్ధతిలో అవి వారికి అందుబాటులో ఉండడం లేదు. వాటిని మండల స్థాయిలో ఉంచితే అవి విరివిగా వాడుకోవడానికి ఉపయోగపడుతుంది.

పంటల బీమా ప్రీమియం కూడా ఐదెకరాల లోపు ఉన్న చిన్న సన్నకారు రైతులకు ప్రభుత్వమే చెల్లించే పద్ధతిలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. భూస్వాములు కాకుండా పదెకరాల కంటే పైన ఉన్న వారికి యాభై శాతం రైతులు కట్టుకున్నా, మిగతాది ప్రభుత్వం కట్టే విధంగా బీమా పథకాన్ని అమలు చేయాలి. విత్తనాలు ప్రభుత్వపరంగా 33 శాతం సబ్సిడీతో ఇస్తున్నారు. వాటి రేటు క్వింటాల్ రూ.9600 ఉంది, క్వాలిటీ బాగుండవచ్చు. కాని రేటు ఎక్కువగా ఉంది. అదే వేరుశెనగ బయట రూ.6000లకు దొరకుతుంది. అందులో నాణ్యత ఉండవచ్చు, ఉండకపోవచ్చు. అందువల్ల రేటు ఎక్కువ పెట్టి సబ్సిడీ ఇచ్చినా రైతులకు ఉపయోగపడడం లేదు. రైతులకు ఉపయోగపడేలా ఆలోచన చేయాలి. పంటల భీమా పథకానికి సంబంధించి సర్వే నెంబర్ల వారీగా అడుగుతున్నాము. దానిపై మనం తీర్మానం చేసి కేంద్రానికి కూడా పంపడం జరిగింది. అది ఇంతవరకు ఇంప్లిమెంట్ కాలేదు. ఇటీవల కాలంలో వర్షాలు ఒక బజారులో పడితే ఇంకొక బజారులో పడడం లేదు. ఒక పొలంలో వర్షం పడితే, ఇంకొక పొలంలో వర్షం పడని పరిస్థితి నెలకొంది. కాబట్టి సర్వే నెంబర్ల వారీగా పంటల బీమా పథకాన్ని వర్తింప చేయాలి. దానితో పాటు క్రాప్ ఇన్స్యూరెన్స్ బ్యాంకులలో మనం ప్రభుత్వ పరంగా రైతులు తీసుకునే క్రాప్ లోన్సులో ఇన్స్యూరెన్స్ కట్ చేస్తున్నారు. పంట నష్టపోయినప్పుడు మాత్రం మండలం యూనిట్ కాబట్టి మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారు. ఆ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే క్రాప్ ఇన్స్యూరెన్స్ రాని పరిస్థితి ఏర్పడింది. దానితోపాటు రైతులకు సంబంధించి రాష్ట్ర స్థాయి వ్యవసాయ ఖర్చులు, ధరల నిర్ణాయక కమీషన్‌ను ఏర్పాటు చేయాలని స్వామినాధన్ కమిటీ సిఫారసుల ఆధారంగా రాష్ట్ర స్థాయిలో చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను. జి. ఓ. నెం. 421 ప్రకారం త్రిసభ్య కమిటీకి కాల పరిమితి లేదు. అందువల్ల ఆర్‌డిఓ, డిఎస్‌పి కాని సంవత్సరాల తరబడి ఎంక్వైరీ చేయడం జరుగుతుంది. వారికి ఇష్టం ఉంటే ఎంక్వైరీ చేస్తున్నారు, లేకపోతే లేదు. జీ.ఓ. 421 కాలపరిమితి విధించాలి. రైతు ఆత్మహత్య చేసుకున్న నెల రోజుల లోపు దరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల లోపు పరిశీలించి మార్గం చూపించే దిశగా కాలపరిమితి విధించాలి. త్రిసభ్య కమిటీ ఫైనల్ అనేది ఉండకూడదు. ఒకవేళ ఈ కమిటీ తెలిసో తెలియకో పొరపాటున ఇది రైతు ఆత్మహత్య కాదంటే పై అధికారులకు చెప్పుకోవడానికి అవకాశం లేకుండా పోయే పరిస్థితి ఉంది. కమిటీ తప్పుడు రిపోర్టులు ఇవ్వకుండా క్రింది స్థాయిలో రైతులను ఆదుకునేలా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చైనా పర్యటించారు. మేము కూడా చైనాకు వెళ్లి వచ్చాము. అక్కడ రైతులకు సంబంధించి వ్యవసాయ విధానం చాలా బాగుంది. అక్కడ రైతులకు స్వంత భూములుండవు. ప్రభుత్వం, వారికి లీజుకు ఇస్తుంది. పంటలకు సంబంధించిన సబ్సిడీ పెట్టుబడి ప్రభుత్వమే భరించి, మరల ఆ పంటలను కొనుగోలు చేసే పద్ధతిలో మార్కెటింగ్ వ్యవస్థ చాలా బ్రహ్మాండంగా ఉంది. అలాంటి ఆలోచన మన తెలంగాణ రాష్ట్రంలో ఈ పరిస్థితులలో దానిని చేసి అన్వయించే విధంగా మన ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పోయిన సంవత్సరం వడగండ్లవాన వచ్చినప్పుడు, దానికి సంబంధించి రిపోర్టు పంపించాము. కాని దానికి సంబంధించి ఇంతవరకు నష్ట పరిహారం చెల్లించలేదు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వారిని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

విత్తనాల కంపెనీల పెత్తనాలు పెరిగి పోతున్నాయి. మాన్శ్యాంటో, బ్లూఫాంట్, కార్గిల్, సిజెంటా లాంటి కంపెనీల గుత్తాదిపత్యం పెరిగిపోయింది. వారు సరఫరా చేసే విత్తనాలనే కొనాలి, అవే రైతులు వాడుకోవాలి. వారి దగ్గర కొన్న విత్తనాలు మొలకెత్తినా, మొలకెత్తకపోయినా చాలా ఇబ్బంది అవుతుంది. దీని గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి

అనుసంధానం చేయాలి. రైతులను ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. అటువంటి కార్యక్రమాలను చేపట్టి ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ అని ముందుకు పోతున్న తరుణంలో మీకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందని, మీకు కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, రైతులకు భరోసా కల్పించాలి.

**2.00 మ.** దానితోపాటు చనిపోయిన రైతు కుటుంబాలకు, ఆరు లక్షల రుపాయల ఎక్స్‌గ్రేషియాని, 2, జూన్, 2015 నాటి నుండి అమలు చేయాలని సి.పి.ఐ పార్టీ తరపున మేము రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఎక్స్‌గ్రేషియాకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. 2, జూన్, 2015 నాటి నుండి ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను చనిపోయిన రైతు కుటుంబాలకు అందించే విధంగా ప్రభుత్వం వెంటనే జీఓను జారీ చేయాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: The discussion on the subject will be continued tomorrow also. There will be no Question-Hour tomorrow. The Questions listed for tomorrow will be listed for some other day. The House will take up Short Discussions straightaway.

Now, the House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 2.01 P.M to meet again on Wednesday, the 30th September, 2015.)

*****